# సువార్తలు

రెండవ పాఠము

## మత్తయి సువార్త

Manuscript

thirdmill

Biblical Education. For the World. For Free.

© 2021 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బిఎల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుండి వ్రాతపూర్వకమైన అనుమతి పొందకుండా పునఃసమీక్షలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహా పునఃర్ముద్రింపకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపించబడిన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ఒక లాభాపేక్షలేని ఇవాంజెలికల్ క్రైస్తవ పరిచర్యగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను అందించుటకు ప్రతిష్టింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

ప్రపంచవ్యాప్తముగా పరిచర్య కొరకు తగిన తర్ఫీదులేని కొన్ని వందల వేల మంది క్రైస్తవ నాయకులకు ఉచిత క్రైస్తవ విద్యను అందించుట మా లక్ష్యమైయున్నది. ఆంగ్లము, అరబిక్, మాండరిన్, రష్యన్, మరియు స్పానిష్ భాషలలో సాటిలేని మల్టీమీడియా సెమినారిని సిద్ధపరచి, విశ్వవ్యాప్తముగా పంచిపెట్టుట ద్వారా మేము ఈ లక్ష్యమును చేధించుచున్నాము. మా పరిచర్య భాగస్వాముల ద్వారా మా పాఠ్యాంశములు ఒక డజను కంటే ఎక్కువ భాషలలో ప్రస్తుతము అనువదించబడుచున్నాయి. ఈ పాఠ్యాంశములలో చిత్రములతో కూడిన వీడియోలు, ముద్రించబడిన ఉపదేశములు, మరియు ఇంటర్నెట్ వనరులు ఉన్నాయి. పాటశాలలు, సమూహములు, మరియు వ్యక్తులు ఆన్లైన్ లో మరియు అధ్యయనము చేయు సమాజములలో ఉపయోగించుటకు అనుగుణంగా ఇవి రూపొందించబడినవి.

అనేక సంవత్సరాలుగా, అవార్డులు సంపాదించిన అత్యుత్తమమైన విషయములు మరియు నాణ్యతగల మల్టీమీడియా పాఠములను ఉత్పత్తి చేయుటకు తగుమాత్రపు ఖర్చుతో కూడిన పద్ధతిని మేము అభివృద్ధి చేశాము. మా రచయితలు మరియు సంపాదకులు వేదాంతవిద్యలో తర్ఫీదు పొందిన విద్యావేత్తలు, మా అనువాదకులు వేదాంత ప్రావీణ్యతకలిగి తాము అనువదించు భాషలలో మాతృభాషా నైపుణ్యత కలిగియున్నవారు, మరియు మా పాఠములు లోకవ్యాప్తముగా అనేక సెమినారీలలో బోధించు వందలమంది గౌరవనీయులైన అధ్యాపకులు మరియు కాపరుల యొక్క మెళకువలను కలిగియున్నాయి. ఇంతేగాక, మా గ్రాఫిక్ డిజైనర్లు, ఉదాహరణలను ఇచ్చువారు, మరియు ప్రొడ్యుసర్లు అద్భుతమైన పరికరములను మరియు టెక్నిక్లను ఉపయోగించి ఉన్నతమైన ప్రమాణములతో పనిచేస్తారు.

మా డిస్ట్రిబ్యూషన్ లక్ష్యములను చేధించుటకు, సంఘములతో, సెమినారీలతో, బైబిల్ కళాశాలలతో, మిషనరీలతో, క్రైస్తవ బ్రాడ్కాస్టర్లతో, శాటిలైట్ టెలివిజన్ వారితో, మరియు ఇతర సంస్థలతో థర్డ్ మిలీనియం వ్యూహాత్మక భాగస్వామ్యములను కలిగియున్నది. ఈ భాగస్వామ్యములు ఇప్పటికే లెక్కలేనన్ని వీడియో పాఠములను స్థానిక నయాకులు, కాపరులు, మరియు సెమినరీ విద్యార్థులకు పంచుటకు

కారణమైయ్యాయి. మా వెబ్సైటులు కూడా డిస్ట్రిబ్యూషన్ కు మాధ్యమాలుగా ఉండి, మా పాఠములతో పాటుగా సహాయకరముగా ఉండుటకు అదనపు వనరులను కూడా అందించుచున్నవి. ఉదాహరణకు, మీ సొంత అధ్యయన సమాజమును ఆరంభించుటను గూర్చిన వనరులు.

థర్డ్ మిలీనియం IRS 501(c)(3) కార్పోరేషన్ గా గుర్తింపుపొందినది. మేము సంఘములు, సంస్థలు, వ్యాపారములు, మరియు ప్రజలు వ్యక్తిగతంగా ఇచ్చు టాక్స్-మినహాయింపైన కానుకల మీద ఆధారపడి పనిచేస్తాము. మా పరిచర్యలను గూర్చి అదనపు సమాచారము కొరకు మరియు మీరు మాతో కలసి పరిచర్య చేయు మార్గములను తెలుసుకొనుటకు, ఈ వెబ్సైటును దర్శించండి http://thirdmill.org.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# విషయ సూచిక

ఉపోద్ఘాతము ........ 1
నేపథ్యము ........ 1
గ్రంథకర్త ........ 2
సాంప్రదాయ అభిప్రాయము ........ 3
వ్యక్తిగత చరిత్ర ........ 5
వాస్తవిక శ్రోతలు ........ 7
పరలోకరాజ్యము ........ 8
యూదుల ఆచారాలు ........ 10
సందర్భము ........ 11
కాలము ........ 11
ప్రదేశము ........ 12
ఉద్దేశము ........ 13
ఆకృతి మరియు విషయ సూచిక ........ 14
ఉపోద్ఘాతము: మెస్సీయ రాజు ........ 15
వంశావళి ........ 15
జనన వృత్తాంతము ........ 17
రాజ్య సువార్త ........ 18
మెస్సీయ వచ్చాడు ........ 19
కొండమీద ప్రసంగము ........ 21
రాజ్య విస్తరణ ........ 23
యేసు అద్భుతకార్యాలు మరియు ప్రతిస్పందనలు ........ 23
రాజు యొక్క దూతలు ........ 25
సూచనలు మరియు ఉపమానములు ........ 26
సూచనలు మరియు ప్రతిస్పందనలు ........ 26
రాజ్య ఉపమానములు ........ 28
విశ్వాసము మరియు గొప్పతనము ........ 29
యేసుయందు విశ్వాసమును ప్రతిఘటించుట ........ 29
రాజ్య కుటుంబములో గొప్పతనము ........ 31
ప్రస్తుత వ్యతిరేకత మరియు భవిష్యత్తు విజయము ........ 32
తీవ్రమైన వ్యతిరేకత ........ 32
భవిష్యత్తు విజయము ........ 35
యేసు పరిచర్య ముగింపు ........ 37
వివాదము ........ 37
శిష్యరికము ........ 37



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

విజయము ........................................................................................ 38
**ముఖ్య అంశాలు ........................................................................................ 39**
**పాత నిబంధన వారసత్వము ........................................................................ 39**
ఉల్లేఖనాలు మరియు సూచనలు ........................................................................ 41
పరలోకరాజ్యము ........................................................................................ 42
మెస్సీయ రాజు ........................................................................................ 43
అవిశ్వాసులైన యూదు నాయకులు ........................................................................ 43
విధేయత మరియు సామ్యత ........................................................................ 45
**దేవుని ప్రజలు ........................................................................................ 46**
సంఘము ........................................................................................ 46
దేవుని కుటుంబము ........................................................................................ 48
పిలుపు ........................................................................................ 51
**ముగింపు ........................................................................................ 53**



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# సువార్తలు

రెండవ పాఠము

మత్తయి సువార్త

## ఉపోద్ఘాతము

1919లో బెల్జియం రాజైన ఆల్బర్ట్ యునైటెడ్ స్టేట్స్ అంతటా రైలుబండిలో ప్రయాణము చేశాడు. అతడు రైలు ఇంజనులను గూర్చి జ్ఞానము కలిగిన వ్యక్తి గనుక ఇంజనీరు దుస్తులు ధరించి పది-మైళ్లు రైలు నడిపాడు. తరువాత స్టాపులో, ప్రోత్సహించే ప్రేక్షకులు రాజైన ఆల్బర్ట్ కొరకు చూశారు కాని అతనిని కనుగొనలేదు. రాజు ఒక విధముగా కనబడాలని మరియు ఒక విధముగా కార్యమును జరిగించాలని వారు ఆశించారు. కాబట్టి, బన్ని వేసుకొని, టోపీ పెట్టుకుని ఉన్న పొడవాటి మనిషి వాస్తవానికి బెల్జియం రాజని వారు గుర్తించలేకపోయారు.

ఒక దృక్కోణములో, మత్తయి సువార్త ఈ విధమైన కథనే చెప్తుంది. ఇది ఒక రాజు కథ — యేసు, యూదుల రాజు. అయితే ఆయన కాలములో ఆయనను చాలామంది గుర్తించలేదు, ఎందుకంటే ఆయన ప్రజలు ఆశించిన విధముగా కనబడలేదు, మరియు ప్రజలు ఆశించిన విధముగా కార్యములు చేయనులేదు. ఆయన ఒక భిన్నమైన రాజు.

*సువార్తలు* అను మన పాఠ్యక్రమములో ఇది రెండవ పాఠము. ఈ పాఠమునకు మనము "మత్తయి సువార్త" అను పేరు పెట్టాము, ఎందుకంటే మొదటి సువార్తయైన మత్తయి పుస్తకముపై మనము మన దృష్టిని కేంద్రీకరిస్తాము.

మత్తయి సువార్తపై మన అధ్యయనము మూడు భాగములుగా విభాగించబడుతుంది. మొదట, మత్తయి సువార్త యొక్క నేపథ్యమును చూద్దాము. రెండవది, దాని నిర్మాణము మరియు విషయ సూచికను అన్వేషించుదము. మరియు మూడవది, మత్తయి సువార్తలోని కొన్ని ముఖ్యమైన అంశాలను చూద్దాము. మత్తయి సువార్త నేపథ్యముతో ఆరంభించుదము.

## నేపథ్యము

> "బైబిలును గూర్చి ఈ సందర్భోచిత అంశాలన్ని నేను ఎందుకు తెలుసుకోవాలి? మంచి ఆంగ్ల అనువాదములో బైబిలును చదివి దాని అర్థము ఏమిటో నేను గుర్తించలేనా?" అని చాలామంది ప్రశ్నిస్తుంటారు. సందర్భము లేకుండా వాక్యభాగముకు నీవు ఏ అర్థము ఇచ్చినా అది ఒక సాకేనని నా ఆలోచన. సమస్య ఏమిటంటే పురాతన గ్రంథాలు కొన్ని రకాల చారిత్రిక, సాహిత్య, అలంకారిక, పురావస్తు, మతపరమైన సందర్భాల్లో ఇవ్వబడినవి, మరియు ఆ సందర్భాలు మన సందర్భాలకు భిన్నమైనవిగా ఉన్నాయి. ఒక వ్యక్తి ఒకసారి ఇలా అన్నాడు, "గతము పరదేశము లాంటిది. వారు అక్కడ పనులను భిన్నముగా చేస్తారు." గతము ప్రస్తుతము కంటే భిన్నమైనది మరియు కాలవ్యత్యానుసారముకు

> వ్యతిరేకముగా ఉన్న గొప్ప అవరోధముగా ఉన్నది, మన ఆధునిక ఊహలన్నిటిని గతములోకి చదవడమంటే, బైబిలును సందర్భోచితముగా జాగ్రత్తగా చదవడమే.
>
> డా. బెన్ విథరింగ్టన్

> మనము బైబిలు పుస్తకాలను సరిగ్గా వివరించేటప్పుడు రచయిత ఎవరు మరియు చారిత్రిక సందర్భము ఏమిటి వంటి నేపథ్య విషయాలను అర్థము చేసుకోవడం చాలా ముఖ్యము, ఎందుకంటే రచయితలు పుస్తకాలను వ్రాయునప్పుడు, వారి శ్రోతలు భాగస్వామ్య సంస్కృతిలో పనిచేస్తున్నారని, వారి శ్రోతలు వారు చేయు ప్రకటనల యొక్క విస్తృతమైన సందర్భమును గూర్చి బాగుగా తెలిసిన వారిగా ఉందురని రచయితలు భావిస్తారు. కాబట్టి, చాలా సందర్భాల్లో, ఈ రచయిత ఎవరు మరియు ఇతని సంస్కృతి ఏమిటి అను విషయములను అర్థము చేసుకొనుట మన పనియైయున్నది, తద్వారా సంస్కృతి మరియు చరిత్ర యెడల మనకు మరింత అవగాహన వస్తుంది గనుక ఈ ఊహాగానాలను మరియు ఇవ్వబడిన వాస్తవాలను మనము పూరించవచ్చు.
>
> డా. జేమ్స్ హామిల్టన్

మత్తయి సువార్త నేపథ్యమును మూడు దశల్లో మనము చర్చించుదాము. మొదట, మత్తయి ఈ రచన యొక్క రచయిత అని మనము మాట్లాడుదాము. రెండవది, మత్తయి యొక్క వాస్తవిక శ్రోతలను గూర్చి మాట్లాడుదాము. మరియు మూడవది, మత్తయి వ్రాసిన సందర్భము లేదా పరిస్థితులను చూద్దాము. ఈ సువార్త యొక్క రచయితను గూర్చిన ప్రశ్నను మొదట చూద్దాము.

## గ్రంథకర్త

మనము ఒక పుస్తకము, లేదా పత్రిక, లేదా ఏ ఇతర రచననైనా అధ్యయనము చేయునప్పుడు దానిని ఎవరు వ్రాశారో తెలుసుకోవడం సహాయకరముగా ఉంటుంది. రచయిత మరియు ఆయన సందర్భమును మనమెంత తెలుసుకుంటే అంతగా ఆయన సిద్ధాంతాలను మరియు అర్థాన్ని గ్రహించుటకు చేసుకోడానికి సిద్ధంగా ఉంటాము. మనము బైబిలు చదివినప్పుడు కూడా ఇదే వాస్తవము. బైబిలు రచయితలను గూర్చి ఎంత తెలుసుకుంటే, వారు మనకు బోధించే పాఠములను అర్థము చేసుకోడానికి అంత సిద్ధంగా ఉంటాము. కాబట్టి, మనము మత్తయి సువార్త అధ్యయనము చేయుచుండగా, మనము అడిగే ఒక మొదటి ప్రశ్న ఏమనగా "ఈ పుస్తకమును ఎవరు వ్రాశారు?"

మత్తయి సువార్త యొక్క రచయితను గూర్చి రెండు దశల్లో మనము పరిశీలిస్తాము. మొదట, ఈ పుస్తకమును యేసు యొక్క పండ్రెండుగురు శిష్యులలో ఒకడును అపొస్తలుడైన మత్తయి వ్రాశాడను సాంప్రదాయ అభిప్రాయాన్ని ధృవీకరించుదము. మరియు రెండవది, మత్తయి యొక్క వ్యక్తిగత చరిత్రను అన్వేషించుదాము. ఈ పుస్తకము మత్తయిచే వ్రాయబడిందను సాంప్రదాయ అభిప్రాయముతో ఆరంభించుదాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## సాంప్రదాయ అభిప్రాయము

> ఈనాడు కొందరు పండితులు సందేహముతో ఉన్ననూ, మత్తయి, అపొస్తలుడైన మత్తయ్యే నిజముగా మత్తయి సువార్త రచయితయని మనమెంతో నిశ్చయత కలిగియుండవచ్చని నా ఆలోచన. ఒక విషయానికొస్తే, ఆదిమ సంఘ పితరులు సందేహితులు అని — వాస్తవానికి, ఇది తక్కువ కథనమే — ప్రేరేపిత లేఖనాల సంగ్రహములో భాగముగా, సూత్రబద్ధ ప్రామాణికమైన రచనలవలే, తప్పు రచనలను అంగీకరించడానికి వారు పూర్తిగా వ్యతిరేకించారని మనకు తెలుసు. రెండవది, మత్తయి గ్రంథకర్తృత్వముతో పోటీపడే సాంప్రదాయము మరొకటి లేదు. మత్తయి ఈ పుస్తకము వ్రాశాడను ఒక్క సాంప్రదాయము మాత్రమే మనకు ఉంది. మూడవది, ఆదిమ సంఘము చారిత్రిక కారణాలు కాకుండ ఇతర వాటికి ఎవరి పేరైనా అనుసంధానించినట్లైతే, ఈ పుస్తకముకు అనుసంధానించుటకు ఒక పేరు ఎంపిక చేసుకుంటే, లేదా అపొస్తలుల్లో ఒకరిని ఎన్నుకుంటే, వారు మత్తయిని ఎన్నుకొని ఒక పేలవమైన ఎంపిక చేసినట్లే. కారణం ఏమిటంటే మత్తయి ఒక సుంకపు గుత్తదారుడు. యూదులచే అసహ్యించుకొనబడిన పనిని ఆయన అనుసరించాడు. మరియు మత్తయి సువార్త యూదు శ్రోతలకు వ్రాయబడిన సువార్త, యేసు మెస్సీయ అని వారిని ఒప్పించుటకు ప్రయత్నించే సువార్త. కాబట్టి, యేసు మెస్సీయయని యూదులను ఒప్పించుటకు ప్రయత్నించే ఈ సువార్త మనకు ఉంది, మరియు ఈ సువార్త రచయితగా మత్తయిని వారు ఎన్నుకున్నారా? దీనికొక అర్థం పర్థం లేదు. మత్తయ్యే వ్రాశాడని నమ్ముటకు ఒక మంచి, బలమైన కారణముంటేనే మత్తయి సువార్తకు మత్తయి పేరును వారు అనుసంధానించడం ఏకైక కారణం.
>
> డా. స్టీవ్ కోవన్

మత్తయి మొదటి సువార్తను వ్రాశాడను సాంప్రదాయ అభిప్రాయము సంఘము యొక్క ప్రారంభ శతాబ్దాల నుండి వచ్చింది. శీర్షిక కలిగిన ఈ సువార్తను గూర్చిన ప్రతి పురాతన వ్రాతప్రతిలో, శీర్షిక మత్తయి మరియు కేవలము మత్తయికి మాత్రమే ఆరోపించబడింది. మత్తయి పేరు లేకుండా ఈ సువార్త సంఘాల్లో పంపబడింది అని అనడానికి ఎటువంటి ఆధారాలు లేవు.

మొదటి సువార్తను మత్తయికి ఆపాదించిన మొదటి వ్యక్తి హిరాపోలిస్ కు చెందిన పపియస్. పపియస్ మొదటి శతాబ్దము అంతము నుండి రెండవ శతాబ్దములో నివసించినవాడు. సంఘము యొక్క పూర్వకాలము నుండి మనకు అందుబాటులో ఉన్న అభిప్రాయాలను ఆయన సూచిస్తున్నాడు.

సుమారు క్రీ.శ. 325లో వ్రాసిన కైసరియకు చెందిన చరిత్రకారుడైన యుసేబియస్, మత్తయి సువార్త గ్రంథకర్త గూర్చి పపియస్ ఇచ్చిన సాక్ష్యమును తన రచనయైన ఎక్లీసియాస్టికల్ హిస్టరీ, పుస్తకము 3, 39, భాగము 16లో నమోదుచేశాడు. పపియస్ మాటలు వినండి:

> మత్తయి తర్కములను క్రమముగా అమర్చాడు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

రెండవ శతాబ్దపు ఆరంభములో, పపియస్ సువార్తను మత్తయికి ఆపాదించాడు అని మనము ఇక్కడ చూస్తాము. మత్తయి మొదటి సువార్త వ్రాశాడను తన సొంత అభిప్రాయమును బలపరచుటకు యుసేబియస్ పపియస్ మాటలను క్రోడీకరించాడని గమనించడం ముఖ్యమైన విషయం.

మరొక ఆదిమ సంఘ పితరుడు — సుమారు క్రీ.శ. 180లో వ్రాసిన — లియోన్స్ కు చెందిన ఐరేనియస్ కూడా మొదటి సువార్తను మత్తయికి ఆపాదించాడు. *ఎగెనెస్ట్ హెరెసీస్*, పుస్తకము3, 1, భాగము 1లో ఆయన ఏమి వ్రాశాడో వినండి:

> పేతురు మరియు పౌలు రోమాలో ప్రకటించుచు మరియు సంఘముకు పునాదులు వేయుచుండగా, మత్తయి హెబ్రీయులకు తమ మాతృభాషలో లిఖిత సువార్తను కూడా జారీచేశాడు.

తెర్తుల్లు కొంత కాలం తరువాత సుమారు క్రీ.శ. 155 నుండి 230 వరకు జీవించాడు. ఆయన తన రచనయైన *ఎగెనెస్ట్ మార్షియన్*, పుస్తకము 4, అధ్యాయము 2లో మత్తయ్యే గ్రంథకర్త అని ధృవీకరించాడు.

> కాబట్టి, అపొస్తలులందరిలో, యోహాను మరియు మత్తయి మొదటిగా విశ్వాసమును మనలో నాటారు ... లూకా మరియు మార్కు తదుపరి దానిని నవీకరించారు.

ఐరేనియస్ మరియు తెర్తుల్లుకు సంబంధించినంత వరకు, ఈ సువార్త మత్తయి వ్రాశాడు. మరియు వారి ఒప్పుకోలును ఆదిమ సంఘము పంచుకుంది. మొదటి సువార్త గ్రంథకర్త మత్తయి అని ఖచ్చితముగా ఆమోదించబడింది.

మత్తయి గ్రంథకర్తృత్వమును గూర్చిన ఆరంభ ఆరోపణలు, మత్తయి యొక్క సాపేక్ష అస్పష్టత ద్వారా బలపరచబడుతుంది అని గుర్తించడం ఎంతైనా ప్రాముఖ్యం. చాలావరకు, సంఘము లేదా ఎవరైనా, వారు ఎన్నుకున్న అపొస్తలుని యొక్క పేరు ఇచ్చుట ద్వారా సువార్తకు ప్రామాణ్యత ఇవ్వాలని కోరుకుంటే, మరియు వారు బహుశ ప్రముఖమైన అపొస్తలుల్లో ఒకరిని ఎన్నుకుంటారు. అయితే సువార్తల్లో మత్తయిని అరుదుగా ప్రస్తావిస్తారు. ఈ సువార్తకు ఆయన పేరు తప్పుగా ఆపాదించబడింది అని చెప్పడం ఎంతైనా అసంభావితమైనది.

> మొదట, మొదటి శతాబ్దములో ప్రత్యక్ష సాక్షి సాక్ష్యము యొక్క ప్రాముఖ్యతను మనము గుర్తించాలి. ప్రత్యక్ష సాక్షి సాక్ష్యము ఉత్తమముగా ఎంచబడింది, మరియు ప్రత్యక్ష సాక్షి సాక్ష్యమును ఎవ్వరు తేలికగా తీసుకోనేవారు కారు. ఇది దాదాపు, మీకు ఇష్టమైతే, జరిగిన విషయాలను గూర్చి చెప్పే పవిత్ర క్రమము. రెండవ శతాబ్దము ఆరంభములో, పపియస్ అను పేరుగల వ్యక్తి మత్తయి సువార్త అపొస్తలుడైన మత్తయిచే వ్రాయబడినట్లుగా వ్రాశాడని మనకు తెలుసు. మరియు పపియస్ తన జీవితకాల వ్యవధి కారణంగా అపొస్తలులను ఎరిగినవాడిగా ఉన్నాడు. మత్తయి సువార్తలో మత్తయి పేరు ప్రస్తావించబడనప్పటికీ కూడా మత్తయి సువార్తను అపొస్తలుడైన మత్తయ్యే వ్రాశాడను నమ్మకము కలిగియుండుటకు నేను చెప్పే చివరి కారణం ఏమిటంటే, అపొస్తలుడైన మత్తయి

దాని రచయుతయని మరియు దానిపై అధికారముగలవాడని ఆపాదించకుండా మత్తయి సువార్త పంపిణీ చేయబడలేదు అని పాత రికార్డులు తెలియజేస్తున్నాయి.

రెవ. మైఖేల్ గ్లోడో

వాస్తవానికి, బైబిలు గ్రంథకర్తలను గూర్చి అనేక ఇతర సాంప్రదాయ అభిప్రాయాలను వారు ప్రశ్నించినట్లుగా, అపొస్తలుడైన మత్తయి మొదటి సువార్తను వ్రాశాడను అభిప్రాయమును కొంతమంది ఆధునిక పండితులు సందేహిస్తున్నారు. ఇతర పురాతన సవాళ్లు ఏమియు లేవను కారణముతో పాటుగా మత్తయి ఈ సువార్త రచయితగా పురాతన ధృవీకరణ యొక్క బలము మొత్తము, ఆయనే ఈ పుస్తకము వ్రాశాడు అని నమ్ముటకు ఒక గట్టి కారణమును మనకిస్తుంది.

మత్తయి ఈ మొదటి సువార్త వ్రాశాడను సాంప్రదాయ అభిప్రాయము చూశాము గనుక ఇప్పుడు మత్తయి వ్యక్తిగత చరిత్రను చూద్దాము.

## వ్యక్తిగత చరిత్ర

మత్తయి వ్యక్తిగత చరిత్రను గూర్చి కొన్ని ముఖ్యమైన సత్యాలు ఉన్నాయని లేఖనాలు మనకు బోధిస్తున్నాయి. ఉదాహరణకు, అతడు యూదుడు మరియు సుంకపు గుత్తదారుడని అది చెప్తుంది. ఈ రెండు వివరణలను మనము పరిశీలించుదాము, మత్తయి ఒక యూదుడు అను విషయముతో ఆరంభించుదము.

మత్తయి యొక్క యూదు వారసత్వం అనేక విధాలుగా బయలుపరచబడింది. ఒక విషయానికొస్తే, అతడు పండ్రెండుగురు శిష్యులలో ఒకడు, వారందరూ యూదులు. మరొక విషయానికొస్తే, మత్తయికి యూదు పేర్లు ఉన్నాయి. మత్తయి అను పేరే యూదు పేరు, ఇది హెబ్రీ పాత నిబంధన నుండి వెలికితీయబడింది. మార్కు 2:14 మరియు లూకా 5:28లో మనము కనుగొను లేవి అను మరొక పేరు, ఇశ్రాయేలు గోత్రములలో ఒక గోత్రము పేరు. కాబట్టి, మత్తయి యూదుడని రెండు పేర్లూ సూచిస్తున్నాయి. మత్తయి యొక్క యూదు వారసత్వము ఆయన హెబ్రీలో వ్రాశాడను ప్రాచీన నివేదనలు ద్వారా కూడా చెప్పబడింది.

ఆయన సువార్తను అర్థము చేసుకోవాలంటే మత్తయి యొక్క యూదు వారసత్వము ప్రాముఖ్యమైన నేపథ్యముగా ఉన్నది, ఎందుకంటే ఆయన ప్రత్యేక యూదు అవధారణనను అనువదించుటలో అది మనకు సహాయపడుతుంది. ఈ పాఠంలో తరువాత ఈ సువార్త యొక్క యూదు లక్షణమును మరింత విపులంగా అధ్యయనము చేద్దాము. ఇప్పుడైతే, వివరణ కొరకు కేవలము ఒక ఉదాహరణ మాత్రం చూద్దాము.

మత్తయి 15:24లో, యేసు ఈ విధమైన ప్రకటన చేశాడని మత్తయి చెప్పాడు:

ఇశ్రాయేలు ఇంటివారై నశించిన గొఱ్ఱలయొద్దకే పంపబడితిని (మత్తయి 15:24).

ఏ ఇతర సువార్తకంటెను ఎక్కువగా, యేసు ప్రత్యేకముగా ఇశ్రాయేలు రాజ్యము కొరకు వచ్చాడని మత్తయి ఉద్ఘాటించాడు.

మత్తయి యూదు వారసత్వముతో పాటుగా, ఆయన జీవితములో చెప్పుకోదగ్గ మరొక విషయం ఏమిటంటే ఆయన సుంకపు గుత్తదారుడు.

మొదటి శతాబ్దములో, పాలస్తీనాలోని అనేకమంది యూదులు రోమా సామ్రాజ్య పక్షమున సుంకము కట్టించుకొనేవారు. ఈ సుంకపు గుత్తదారుల్లో కొందరు ఒక ప్రాంతము నుండి మరొక ప్రాంతమునకు తరలించు వస్తువులపై సుంకాలను వసూలు చేసేవారు. వారు సుంకములు వసూలు చేసే అధికారము కలిగియున్న పాలకులకు సుంకము చెల్లించు ప్రైవేటు పారిశ్రామికవేత్తలు. వారు ప్రజల నుండి వసూలు చేసే పన్నులను పెంచడము ద్వారా లాభాలను పొందేవారు. తత్ఫలితంగా, ఈ సుంకపు గుత్తదారులు దోపిడీదారులుగా మరియు దొంగలుగా పరిగణించబడ్డారు – ఈ హోదా చాలాసార్లు సమర్ధించబడేది.

ఈ కారణముచేత, యూదు సుంకపు గుత్తదారులు వారి దేశస్థుల దృష్టిలో రెట్టింపు నేరస్తులుగా పరిగణించబడ్డారు. మొదట, వారు అసహ్యించుకొనబడు రోము యొక్క ఆక్రమిత దళాల ఏజెంట్లుగా ఉన్నారు. మరియు రెండవదిగా, వారు వ్యక్తిగత లాభము కొరకు తమ సొంత ప్రజలను దోచుకున్నారు. వాస్తవానికి, వారు చెడ్డవారుగా మరియు అపనమ్మకస్తులుగా పరిగణించబడ్డారు గనుక ఆదిమ రబ్బినిక్ రచనలు ఒక యూదు కోర్టులో సాక్ష్యము చెప్పకుండా వారిని నిషేధించాయి. అంతేగాక, పన్ను వసూలు చేసేవారికి అబద్ధము చెప్పడం ఆమోదించబడింది మరియు సమర్ధవంతమైన తిరుగుబాటు చర్యగా కూడా ప్రశంసించబడింది.

మత్తయి 9:9-10లో మత్తయి యేసు నుండి వచ్చిన తన సొంత పిలుపును గూర్చి నమోదు చేసిన విధమును చూడండి:

> యేసు ... సుంకపు మెట్టునొద్ద కూర్చుండియున్న మత్తయి అను ఒక మనుష్యుని చూచి "నన్ను వెంబడించుమని" అతనితో చెప్పగా అతడు లేచి ఆయనను వెంబడించెను. యేసు మత్తయి ఇంటిలో భోజనమును చేయుచుండగా, సుంకరులు మరియు "పాపులు" అనేకులు వచ్చి ఆయనతో మరియు ఆయన శిష్యులతో భుజించారు (మత్తయి 9:9-10).

మత్తయి తన్ను గూర్చి తాను చెప్పిన వివరణలో చాలా సరళంగా ఉన్నాడు, మరియు యేసు కాలములో ఆయన మరియు ఇతర సుంకరులు "పాపుల"తో సంబంధము కలిగియున్నారని బహిరంగంగా ఒప్పుకున్నాడు. అలా చేయుట ద్వారా, మత్తయి తనను, యేసును మరియు వ్రాయబడిన తన సువార్తను యూదా నాయకత్వానికి భిన్నముగా చూపించాడు. ఈ విభజన మత్తయి సువార్తలో చాలాసార్లు వ్యక్తీకరించబడింది.

ఉదాహరణకు, మత్తయి 21:31-32లో యేసు యూదు నాయకత్వమును విమర్శించిన విధము వినండి:

> సుంకరులును వేశ్యలును మీకంటె ముందుగా దేవుని రాజ్యములో ప్రవేశించుదురని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. యోహాను నీతి మార్గమున మీయొద్దకు వచ్చెను, మీరతనిని నమ్మలేదు; అయితే సుంకరులును వేశ్యలును అతనిని

> నమ్మిరి. మీరు అది చూచియు అతనిని నమ్ము నట్లు పశ్చాత్తాపపడక పోతిరి (మత్తయి 21:31-32).

తన పాపభరితమైన వ్యక్తిగత చరిత్రను గూర్చి బహిరంగంగా మాట్లాడుటలో మత్తయి చూపిన సుముఖత తన సువార్తలోని మరొక అవధారణతో అనుబంధం కలిగియుండవచ్చు, ఈ పాఠంలో తరువాత మరింత దగ్గరగా దానిని మనము చూద్దాము. ఏ ఇతర సువార్త రచయిత కంటే ఎక్కువగా, యేసు తన అనుచరుల నుండి విధేయత కోరుకునే వినయ రాజుగా ఉన్నాడను సత్యమును మత్తయి నొక్కిచెప్పాడు. తన గతమును గుర్తించుచు, తన కృపావసరతను గూర్చి స్వతంత్రంగా ఒప్పుకున్నాడు, మరియు తనను పిలచిన మరియు మార్చిన రాజును వెంబడించుటకు సుముఖతను ప్రకటించాడు. హేరోదు యొక్క పాపభరితమైన సేవకుడి నుండి పరలోక రాజ్య సువార్తకు విధేయ సేవకునిగా యేసు అతనిని మార్చివేశాడు.

> మన జీవితాల్లో, విధేయత అనేది మనము ఆనందంగా ఉన్నట్లుగా చూపించాలి, ఇతరులకు మరియు మనకు కూడా మంచి జరుగుతున్నప్పుడు సంతృప్తి చెందాలి, అంతేగాక ఇతరులు వృద్ధి చెందుచున్నప్పుడు, కీర్తి పొందుచున్నప్పుడు లేదా వారి పనులు ఫలభరితముగా ఉన్నపుడు కూడా మనము అనందించాలి. ఇందునుబట్టి మనము దేవునికి కృతజ్ఞులము, మరియు మొదటి స్థానములో మనము దేవుని గౌరవించాలి మరియు కృతజ్ఞత చెల్లించాలి. అన్నిటికి మించి దేవుని కొరకు మనము జీవించాలి, కేవలము మన కొరకు కాదు. కాబట్టి, విధేయత అనగా – నా ఆశలు నెరవేరడం కాదు, కానీ మొదటి స్థానములో, దేవుని ఆశలు నేరవేరాలి, అది ఇతరుల ద్వారా కావచ్చు లేదా నా ద్వారా కావచ్చు.
>
> డా. జాన్ మెక్కిన్లే

మొదటి సువార్త మత్తయి వ్రాశాడను సాంప్రదాయక అభిప్రాయము సరైనది అని మనము ముగించాము, మరియు ఆయన వ్యక్తిగత చరిత్రను గూర్చి కొంత అవగాహన పొందాము, గనుక ఇప్పుడు మత్తయి వ్రాసిన వాస్తవిక శ్రోతల గుర్తింపును విశదీకరిద్దాము.

## వాస్తవిక శ్రోతలు

మత్తయి తన శ్రోతలను ప్రత్యేకంగా గుర్తించలేదు. కాని వారిని గూర్చి తెలుసుకోడానికి కొంత సహాయం అందించాడు. మనము చూడబోతున్నట్లుగా, మత్తయి ప్రథమంగా యూదు క్రైస్తవులకు వ్రాసినట్లు కనబడుతుంది.

మునుపటి పాఠంలో మనము ప్రస్తావించినట్లుగా, సువార్తలన్నియు ప్రత్యేకముగా క్రైస్తవ శ్రోతలకు వ్రాయబడ్డాయి. అయితే మత్తయి సువార్తలో అనేక ఉద్ఘాటనలు ప్రత్యేకముగా యూదు నేపథ్యము ఉన్న క్రైస్తవ శ్రోతలకు బాగా సరిపోతాయి. ఉదాహరణకు, ఏ ఇతర రచయిత కంటే మత్తయి పాత నిబంధన గ్రంథమును ఎక్కువగా ఉద్ధరణముగా చెప్పాడు. పాత నిబంధన ఆపేక్షలను యేసు నెరవేర్చిన మార్గాలను



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఆయన తరచు ఎత్తి చూపాడు. శతాబ్దాలుగా యూదులు ఎదురు చూచుచున్న మెస్సీయ రాజు యేసు అని ఆయన ప్రత్యేకముగా ఉద్ఘాటించాడు. యూదుల విషయాలపై ఆయన ఉద్ఘాటన అవిశ్వాసులైన యూదు నాయకులతో యేసు వైరుధ్యముతో ఉన్న సందర్భాలలో కనిపిస్తుంది, మరియు ఏ ఇతర సువార్త రచయిత కంటే ఎక్కువగా మత్తయి వీటిని వర్ణించాడు. మరియు పాత నిబంధన ధర్మశాస్త్రముతో యేసు యొక్క సంబంధమును మత్తయి సువార్త మరెక్కువగా దృష్టిస్తుంది, ప్రత్యేకముగా దాని ప్రభువుగా అది దృష్టిస్తుంది.

ఈ పాఠంలో తరువాత ఈ ఉద్ఘాటనలు కొన్నింటిని మరింత విపులంగా చూద్దాము. కాబట్టి, ఈ సమయములో, మత్తయి యూదు ప్రేక్షకులకు వ్రాశాడను సూచించు రెండు ఉదాహరణలను మనము చూద్దాము, మరియు మత్తయి "పరలోకరాజ్యము" అను పదమును ఉపయోగించు విధానముతో మొదలెడదాము.

## పరలోకరాజ్యము

మునుపటి పాఠంలో, నాలుగు సువార్తలు దేవుని రాజ్యమను అంశము ద్వారా ఐక్యపరచబడ్డాయి అని మనము చెప్పాము. అయితే "దేవుని *రాజ్యము*" అను పదసమూహము మత్తయి అరుదుగా ఉపయోగించాడు. బదులుగా "*పరలోక* రాజ్యము" అను పదసమూహము ఉపయోగించాడు. బైబిల్లో ఈ అంత్యప్రత్యయము ఉపయోగించే ఒకేఒక్క పుస్తకము మత్తయి సువార్త. మరియు మనము చూచినట్లుగా, రెండు పదసమూహాల అర్థమూ ఒకటే.

దేవుని యెడల గౌరవమును బట్టి, యూదులు దేవుని పేరు – లేదా దానికి దగ్గరగా ఉన్న పదము ఉపయోగించరు – కాబట్టి వారు దేవుని నామము అనుకోకుండా వ్యర్థముగా ఉచ్చరింపరు. వారు ఈ విధముగా చేయుటకు ఒక మార్గము "దేవుడు" అను పదమును "పరలోకము" అను పదముతో భర్తీచేయుట. మత్తయి "పరలోకరాజ్యము" అను పదసమూహము ఉపయోగించినప్పుడు ఆయన ఇదే చేశాడు. సినాప్టిక్ సువార్తల్లోని సమాంతర వాక్యభాగాలను మనము పోల్చినప్పుడు, ఇతర సువార్త రచయితలు "దేవుని రాజ్యము," అను పదము ఉపయోగించిన చోట మత్తయి "పరలోకరాజ్యము" అను పదము ఉపయోగించాడు.

> ఇతర సువార్తల్లో "దేవుని రాజ్యము" అని ఉపయోగించబడిన ప్రతిచోట కూడా మత్తయి తన సువార్త అంతటిలో "పరలోకరాజ్యము" అను పదసమూహము ఉపయోగించాడు. మత్తయి "దేవుని రాజ్యము" అను పదసమూహము ఉపయోగించిన రెండు సందర్భములు ఉన్నట్లు నేను భావించుచున్నాను, కానీ మత్తయి ఒక యూదు రచయిత, క్రీస్తులో యూదు విశ్వాసి కాబట్టి, యూదులకు, దేవుని నామము ఉచ్చరించుటకు కూడా ఎంతో పరిశుద్ధమైనదిగా ఉన్నది. కాబట్టి, "పరలోకము" అను పదము దేవుని ప్రస్తావించు మరొక మార్గము. మరొక సువార్తలో మనము ఇలా చదువుతాము "నేను పరలోకమునకు విరోధముగాను నీ యెదుట పాపము చేసితిని." అనగా "నేను దేవునికి విరోధముగా పాపము చేసితిని" అని అర్థం. మరియు ప్రమాదమేమిటంటే "పరలోకరాజ్యము" అను పదసమూహము మనము వినినప్పుడు, దానిని మనము పొరపాటుగా విని, "ఓ,



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఆకాశసంబంధమైన మరియు అనంతమైన… పరలోకరాజ్యము — దానిని మనము చూడలేము అనుకుంటాము." కాని వాస్తవానికి, యేసుక్రీస్తు ద్వారా దేవుడు ఈ లోకమునకు రాజు అయ్యాడు అనే ఆలోచనతో ఆయన దేవుని రాజ్యము గూర్చి మాట్లాడుతున్నాడు. కాబట్టి, తరువాత క్రైస్తవులు "పరలోకరాజ్యము"ను పొరపాటుగా వినే ప్రమాదం ఉంది. నిజానికి, దేవుడు రాజు మరియు నా ద్వారా రాజు అవుతాడు అని యేసు చెప్పున్నాడు.

డా. పీటర్ వాల్కర్

మార్కు 4:30-31లో మార్కు వ్రాసిన విత్తువాని ఉపమానము వినండి:

> [యేసు] చెప్పాడు: "దేవుని రాజ్యమును ఎట్లు పోల్చెదము? ఏ ఉపమానముతో దానిని ఉపమించెదము? అది ఆవగింజను పోలియున్నది. ఆవగింజ భూమిలో విత్తబడినప్పుడు భూమిమీదనున్న విత్తనములన్నిటికంటె చిన్నది" (మార్కు 4:30-31).

ఇక్కడ మార్కు సాధారణ రూపమైన పదసమూహము ఉపయోగించాడు: దేవుని రాజ్యము. కాని మత్తయి 13:31లోని మత్తయి ఉపమానము వినండి:

> [యేసు] మరియొక ఉపమానము వారితో చెప్పెను: "పరలోకరాజ్యము, ఒకడు తీసికొని తన పొలములో విత్తిన ఆవగింజను పోలియున్నది" (మత్తయి 13:31).

మత్తయి ఇదే ఉపమానము వివరించినప్పుడు, ఆయన "పరలోకరాజ్యము" అను పదము ఉపయోగించాడు మార్కు "దేవుని రాజ్యము" అను పదము ఉపయోగించాడు.

> మత్తయి పరలోకరాజ్యము అని పిలచే లేఖన భాగాలను, మార్కు మరియు లూకాలు అదే లేఖన భాగాలను ఇతర చోట్ల కలిగియుండి, దేవుని రాజ్యము అని పిలచే వాటితో సరిపోల్చినప్పుడు, వారు అదే సూచన కలిగియున్నారు, మరియు అదే విషయాన్ని సూచిస్తున్నారని చూచుట ఖచ్చితమైన మార్గాల్లో ఒకటి. మంచిది, మీరు మత్తయి సువార్తయంతటిని చదివినప్పుడు భూమిపై మానవత్వంతో పరలోకంలో దేవునికి భిన్నంగా ఉన్న ఒక ప్రధాన అంశము ఉండడం మీరు చూస్తారు. దేవుడు రాజ్యము చేసే విధమును, ఆయన పరలోకరాజ్యము అని పిలచాడు, మరియు మానవులు పరిపాలించే మరియు ఏలుబడి చేసే మరియు ఇతరులతో ప్రవర్తించే విధమును, ఈ లోక రాజ్యములు అని మనము పిలుస్తాము. మత్తయికి పరలోకరాజ్యమును గూర్చి మాట్లాడడం అంటే ఈ లోక విషయాలకు మరియు రాజ్యము చేస్తున్న పరిపాలిస్తున్న మరియు తిరిగి వస్తానని వాగ్దానము చేసిన మన పరలోకపు తండ్రికి మధ్య వ్యత్యాసమును స్పర్శించే అత్యంత శక్తివంతమైన మార్గం. కాబట్టి మత్తయి భాషలో పరలోకరాజ్యము



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> అంటే రాబోవుచున్న దేవుని పరిపాలనకు మరియు ఈలోక యేలుబడి మరియు పరిపాలన మరియు ప్రవర్తనకు మధ్య వ్యత్యాసమును మనము అనుభవించునట్లు మరియు రుచిచూచునట్లు చేయుట. ఈ రెండు వాస్తవికతల మధ్య భిన్నత్వం ఉంది, మరియు "పరలోకరాజ్యము"ను మత్తయి ఉపయోగించు విధము దేవుని పరలోకరాజ్యము వచ్చు సమయమును అనుభవించుట, రుచిచూచుట మరియు నిరీక్షణ కలిగియుండుటలో మనకు సహాయపడుతుంది.
>
> డా. జోనతాన్ పెన్నింగ్టన్

యేసు యూదుల సమూహాలతో మాట్లాడిన విధమును మత్తయి భద్రము చేశాడని, మరియు యేసు యొక్క అర్థము విస్తృత శ్రోతలకు మరింత స్పష్టపరచుటకు మార్కు మరియు క్రొత్త నిబంధనలోని ఇతర రచయితలు "దేవుని రాజ్యము" అను పదసమూహము ఉపయోగించారని చాలామంది పండితులు నమ్ముతారు. అయితే ఇది వాస్తవమైన కాకపోయినా, మత్తయి "పరలోకరాజ్యము" అను పదసమూహము ఉపయోగించుట ఆయన వాస్తవిక శ్రోతలు యూదులు అను అభిప్రాయముకు మరింత బలమును చేకూర్చుతుంది.

### యూదుల ఆచారాలు

మత్తయి సువార్త యూదు శ్రోతలను సూచించు మరొక విధము ఏమనగా, ఆయన శ్రోతలు యూదుల ఆచారాల యెడల గట్టి అవగాహన కలిగియున్నారని మత్తయి భావించిన విధము. ఒక ఉదాహరణగా, మత్తయి 15:1-2లో, మత్తయి ఈ సంఘటనను నమోదు చేశాడు:

> ఆ సమయమున యెరూషలేమునుండి శాస్త్రులును పరిసయ్యులును యేసునొద్దకు వచ్చి, "నీ శిష్యులు చేతులు కడుగుకొనకుండ భోజనము చేయుచున్నారే, వారెందు నిమిత్తము పెద్దల పారంపర్యాచారమును అతిక్రమించుచున్నారని అడిగిరి!" (మత్తయి 15:1-2)

మార్కు ఇదే కథను తన సువార్తలో 7:1-5లో చెప్పాడు. అయితే మార్కు చేతులు కడుగుకొను యూదుల ఆచారమును గూర్చి మూడు-వచనాల వివరణ ఇచ్చాడు, తద్వారా ఆయన యొక్క రోమా శ్రోతలు ఆచారమును అర్థము చేసుకుంటారు. తన శ్రోతలకు అటువంటి వివరణ ఇవ్వవలసిన అవసరము లేదని మత్తయి భావించాడు.

ఇప్పుడు, మత్తయి యూదు శ్రోతలకు వ్రాశాడని భావించిన తరువాత, ఆయన సువార్తలో పొసగని ఒక లక్షణము ఉంది. కొన్ని సందర్భాల్లో, యేసు అరమాయిక్ భాషలో మాట్లాడినట్లు మత్తయి ఉదాహరించి, ఆ అరమాయిక్ పదాలను ఆయన శ్రోతల భాషలోనికి అనువదించాడు.

ఉదాహరణకు, మత్తయి 27:46లోని మాటలు వినండి:

> యేసు "ఏలీ, ఏలీ, లామా సబక్తానీ" అని బిగ్గరగా కేకవేసెను — ఆ మాటకు "నా దేవా, నా దేవా నన్నెందుకు చెయ్యి విడిచితివని" అర్థము.

మత్తయి శ్రోతలు ప్రధమంగా యూదులైనప్పటికీ, మత్తయి ఈ విధముగా ఎందుకు వ్రాశాడు అనుటకు అనేక వివరణలు ఉన్నాయి. మొదట, ఆయన శ్రోతలు ప్రప్రధమంగా యూదులైనా, కేవలము యూదులు మాత్రమే కాదు. కాబట్టి, ఆయన శ్రోతల్లో ఉన్న యూదులు-కాని వారి కొరకు ఈ అనువాదములు చేర్చాడు. రెండవది, మత్తయి శ్రోతల్లో అరమాయిక్ భాష తెలియని పాలస్తీన వెలుపల నివసిస్తున్న ప్రజలు ఉన్నారు. మరియు మూడవది, మత్తయి కేవలము మరొక మూలము నుండి సమాచారమును సేకరించాడు. ఉదాహరణకు, మత్తయి 27:46లోని అనువాదము మార్కు 15:34లో కూడా కనబడుతుంది, మత్తయి దీనిని ఒక వనరుగా ఉపయోగించి ఉంటాడు.

సంఘటనలన్నిటిలో, మత్తయి ప్రధమంగా యూదు క్రైస్తవులు యేసునందు కలిగిన విశ్వాసము బలపరచేందుకు వారికి ముఖ్యమైన విషయాలను మాట్లాడుతూ వ్రాశాడని ఆధారాల విశేషత బలముగా చెప్తుంది.

మొదటి సువార్త యొక్క రచయిత మరియు శ్రోతలను విచారించాము గనుక, అది కూర్పు చేయబడిన సందర్భమును పరిశీలన చేయుటకు మనము సిద్ధముగా ఉన్నాము.

## సందర్భము

మనము పుస్తక "సందర్భము"ను గూర్చి మాట్లాడినప్పుడు, దాని చారిత్రిక సందర్భమును గూర్చి అనేక విషయాలు మన మనస్సులో ఉంటాయి – వ్రాసిన కాలము, వ్రాసిన స్థలము, వాస్తవిక శ్రోతల ప్రదేశము, మరియు వ్రాయబడిన ఉద్దేశము వంటి విషయాలు. పుస్తకము ఎప్పుడు, ఎక్కడ, ఎవరికి మరియు ఎందుకు వ్రాయబడిందని తెలుసుకోవడం దాని సందర్భమును గూర్చి మరింత సమాచారం మనకు ఇస్తుంది. దాని చారిత్రిక సందర్భము, దాని వ్యాకరణము మరియు పదజాలము, దాని మత మరియు సాంఘిక భావనలు మరియు దాని అలంకారిక పద్ధతులను అర్థం చేసుకోడానికి సహాయపడుతుంది. తిరిగి, ఈ సమాచారము పుస్తకమును అర్థం చేసుకొని అనువర్తించుకోడానికి సహాయపడుతుంది.

మంచిది, మత్తయి సువార్త వ్రాయుటలో మూడు అంశాలను మనము పరిశీలిస్తాము: మొదట, వ్రాసిన కాలము; రెండవది, రచయిత మరియు శ్రోతల యొక్క ప్రదేశము; మరియు మూడవది, మత్తయి వ్రాసిన ఉద్దేశము. మత్తయి సువార్త యొక్క కాలముతో ఆరంభించుదాము.

### కాలము

మొదట, అధికశాతం పండితులు విశ్వసించినట్లుగా, మత్తయి మార్కును ఒక వనరుగా ఉపయోగించాడు. మనము తరువాత పాఠముల్లో చూడబోతున్నట్లుగా, మార్కు సువార్త సుమారు క్రీ.శ. 64లో వ్రాయబడింది. ఇది సరైనదైతే, బహుశా మత్తయి వ్రాసిన ఆరంభ కాలము మధ్య అరవైల నుండి తరువాత అరవైలు కావచ్చు.

రెండవది, మత్తయి యేసు అపొస్తలుడు. అనగా ఆయన యేసుతో పాటు పరిచర్యలో పాల్గొన్నప్పటికే అనగా బహుశా క్రీ.శ. 30 నాటికే ఒక వయోజన వ్యక్తిగా ఉండియుండవచ్చు. కాబట్టి, మత్తయి అసాధారణమైన దీర్ఘకాల జీవితాన్ని గడిపితే తప్ప, అతడు వ్రాసిన చివరి తేదీ సుమారు మొదటి శతాబ్దము యొక్క ముగింపులో ఉండవచ్చు.

ఇది మత్తయి వ్రాసిన దానిలో మనకు విస్తృత శ్రేణిని ఇస్తుంది. కాని మత్తయి రచనలో ప్రత్యేకమైన వివరాలను గమనించుచు ఈ పరిధిలో ఉన్న కాలములను మనము తగ్గించవచ్చు. ప్రత్యేకముగా, మత్తయి చాలాసార్లు దేవాలయమును గూర్చి అదే విధముగా దానితో సంబంధము కలిగిన సద్దూకయ్యులను గూర్చి సూచించాడు. ఈ సూచనలు కొన్ని చారిత్రికమైనవి, కాని మరికొన్ని సూచనలు మత్తయి వ్రాసిన నాటికీ దేవాలయము మరియు సద్దూకయ్యులు ముఖ్యమైన కారకాలుగా ఉన్నవని సూచిస్తున్నాయి. క్రీ.శ. 70లో దేవాలయము నాశనం చేయబడింది గనుక, ఈ సూచనలు మత్తయి ముందుగానే వ్రాసియుంటే చాలా అర్థవంతముగా ఉంటాయి.

ఈ అధారాలన్నిటి వెలుగులో, మత్తయి ఆయన సువార్తను 60ల్లో, బహుశా సుమారు క్రీ.శ. 67 లేదా 68లో వ్రాశాడని చెప్పి ముగించడం ఉత్తమం. ఈ విషయంలో ఖచ్చితత్వం సాధ్యపడదు. అయితే అదృష్టవశాత్తూ, మత్తయి ఎప్పుడు వ్రాశాడో తెలుసుకొనుట సహాయకరమేగాని, ఆయన సువార్త వ్రాసిన ఖచ్చితమైన సమయము అరుదుగా ఆయన బోధలను అనువదించుటకు క్లిష్టమైనదిగా ఉన్నది.

ఈ సువార్త వ్రాయబడిన కాలము మనము చూచాము గనుక, రచయిత మరియు శ్రోతల యొక్క భౌగోళిక ప్రదేశమును గూర్చిన ప్రశ్న వైపు తిరుగుదాము.

## ప్రదేశము

ఈ సువార్త యొక్క ప్రదేశమును గూర్చి పండితులు వివాదించారు అని చెప్తూ మనము ఆరంభించాలి, తద్వారా మన నిర్ణయాలలో మనము పిడివాదులుగా ఉండము. అయినప్పటికీ, గుర్తించదగిన అనేక వివరణలు ఉన్నాయి.

మత్తయి మొదట యూదు క్రైస్తవులకు వ్రాశాడు గనుక, యూదు ప్రజలు ఎక్కువగా ఉన్న ప్రదేశములో ఉన్న ఒక సమూహానికి మత్తయి తన సువార్త వ్రాశాడని చెప్తూ ఆరంభించుదాము. పాలస్తీన యూదులకు సాంప్రదాయిక స్వస్థలము మరియు వారు అక్కడ కేంద్రీకృతమైయున్నారు గనుక ఇది ఒక స్పష్టమైన సంభావనీయతగా ఉంది.

అయితే సిరియాలోని కొన్ని భాగాలలో కూడా గణనీయమైన యూదులు ఉన్నారు. మరియు సిరియాలోని అంతియొకయ బిషప్ ఇగ్నేషియస్, మత్తయి సువార్తతో సుపరిచితమైన సంఘ పితరుల్లో మొదటివాడు. ఈ కారణము చేత, మత్తయి సిరియాలోని అంతియొకయ విశ్వాసులకు వ్రాశాడని అనేక పండితులు వాదించారు.

వాస్తవానికి, మత్తయి మధ్యధరా లోకమంతటా, సాధారణంగా యూదు క్రైస్తవులకు వ్రాస్తున్ననూ, ఆయన మనస్సులో ఎక్కువమంది శ్రోతలు ఉన్నారనిన సంభావ్యతను మనము త్రోసిపుచ్చలేము.

పాలస్తీన, సిరియా, లేదా రోమా సామ్రాజ్యంలో యూదులు ఎక్కువగా ఉన్న ఏ ప్రదేశమైన సువార్తకు తగిన ప్రదేశముగా మత్తయి యొక్క బలమైన యూదు లక్షణముగా ఉంటుంది.

> క్రీ.శ. మొదటి శతాబ్దములో యూదులు రోమా సామ్రాజ్యమంతటా, మరియు వాస్తవానికి, తదుపరి తూర్పుకు కూడా విస్తరించారు. ఇది చాలాకాలం క్రితము జరిగినది. బబులోను చెర కాలమునుండి పాలస్తీన వెలుపల యూదులు నివాసముంటున్నారు. మరియు వారు దూర తూర్పు ప్రాంతంలో నివాసముండుట కొనసాగించారు. అది మెసపొతమియ, ఆధునిక ఇరాక్ లో ఉంది. తరువాత వారు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> సిరియా, దమస్కు, తరువాత డయాస్పొర – అది చెదరియున్న యూదులకు పేరు – మంచిది, తదుపరి వారు చిన్న ఆసియా, ఆధునిక టర్కీకి విస్తరించారు, మరియు రోమా అంతటా – రోములో టైబర్ నది తీరాన యూదులు – అంతేకాక ఉత్తర ఆఫ్రికాలో కూడా నివాసముండిరి. కురేనీయుడైన సీమోను ఉత్తర ఆఫ్రికా నుండి... యెరూషలేముకు రావడం సువార్తల్లో మనము చదువుతాము. కాబట్టి, రోమా సామ్రాజ్యం తూర్పు భాగమంతటినీ మరియు దూర తూర్పు ప్రదేశములను ఊహించండి, అక్కడే యూదులు నివసించిరి.
>
> డా. పీటర్ వాల్కర్

మత్తయి సువార్త యొక్క కాలము మరియు ప్రదేశము రెండింటిని గూర్చి మాట్లాడుకున్నాము గనుక ఇప్పుడు మత్తయి తన సువార్తను వ్రాయుటకు గల ఉద్దేశమును చూద్దాము.

## ఉద్దేశము

విస్తృతంగా చెప్పాలంటే, యేసు ఎవరు మరియు ఆయన ఏమి చేశాడు అను విషయాలను గూర్చిన చరిత్ర చాలా ముఖ్యమైనది గనుక మత్తయి వ్రాశాడు. అయితే మరింత చిన్న, తక్షణ లక్ష్యాలను కూడా ఆయన కలిగియున్నాడు. ప్రత్యేకముగా, యేసే వారి మెస్సీయ రాజుగా ఆయనయందు వారి విశ్వాసమును పటిష్టపరచుటకు యూదు క్రైస్తవులకు మత్తయి వ్రాశాడు.

మత్తయి వ్రాసిన సమయములో, క్రైస్తవులుగా మారిన యూదులను యూదా అధికారులు, మునుపటి స్నేహితులు మరియు కుటుంబ సభ్యులు తిరస్కరించారు. ఆ కాలములో మధ్యధరా ప్రపంచంలో, యూదు క్రైస్తవులకు హింస అనేది జీవన విధానముగా ఉన్నట్లు అపొస్తలుల కార్యములు స్పష్టం చేస్తుంది.

అపొస్తలుల కార్యములు 8:1లో మనము చదువునట్లుగా:

> ఆ కాలమందు యెరూషలేములోని సంఘమునకు గొప్ప హింస కలిగినందున, అపొస్తలులు తప్ప అందరు యూదయ సమరయ దేశములయందు చెదరిపోయిరి (అపొస్తలుల కార్యములు 8:1).

హింసించబడినందున, యేసును తమ మెస్సీయగా వెంబడించిన యూదులు క్రైస్తవ్యమును విడచి తమ మునుపటి జీవితలకు తిరిగి రావాలనిన శోధన ఎదుర్కోవలసి వచ్చింది. ఈ శోధనకు ప్రతిస్పందనగా, పరలోకరాజ్యమును తీసుకొచ్చిన నిజమైన మెస్సీయ యేసేయని వారికి జ్ఞాపకం చేస్తూ మత్తయి వ్రాశాడు. ఆయన సువార్త ప్రోత్సాహకరమైన సువార్త, ఆదరణ సువార్త. అయితే ఇది సవాలు చేసే సువార్త కూడా ఎందుకంటే చాలామంది ఊహించినట్లుగా యేసు రాజ్యమును తీసుకురాలేదు, మరియు రాజ్యము యొక్క ఆశలు ఎంతో గొప్పవిగా ఉండేవి.

ఈ సందర్భములో, మెస్సీయ రాజ్యమును గూర్చి పాత నిబంధన ప్రవచనాలను యేసు నెరవేర్చడం ఆరంభించాడు అని మత్తయి తన శ్రోతలకు హామీ ఇచ్చాడు. అదే సమయములో, పరలోకరాజ్యము సమాప్తం కాలేదు. కాబట్టి, సమస్తమును సరిచేయుటకు రాజు తానే స్వయంగా

వచ్చువరకు – యేసు ఆయన రాజ్యపు శత్రువులను నాశనము చేయువరకు, మరియు ఆయన రాజ్యపు ఆశీర్వాదములను పూర్తిగా అనుభవించుటకు నమ్మకస్తులైన ఆయన ప్రజలను ఆహ్వానించునంత వరకు – నమ్మకముగా ఉండుమని యూదు విశ్వాసులను ప్రోత్సహించుటకు మత్తయి వ్రాశాడు.

ఇందుమూలముగానే మత్తయి చాలాసార్లు పరలోకరాజ్యమును గూర్చి ప్రస్తావిస్తూ వచ్చాడు. వాస్తవానికి, "రాజు," మరియు "రాజ్యము" అను పదములను ఆయన తన సువార్తలో 75 సార్లు ఉపయోగించాడు. ఇతర మూడు సువార్తల రచయితలు వాటిని 110 సార్లు కంటే తక్కువగా ఉపయోగించారు. మత్తయికి, ఆయన యూదు శ్రోతలను ప్రోత్సహించడం మరియు సవాలు చేయడమంటే వారి మెస్సీయ మరియు ఆయన రాజ్యమును గూర్చి చెప్పడమే.

> మత్తయి సువార్తలో పరలోకరాజ్యమును గూర్చిన ఉద్ఘాటనను మనము చూస్తాము. యేసు దావీదు రాజు యొక్క నిజమైన వారసుడు అని చూపించుటకు యేసు జనన వృత్తాంతముతో మత్తయి తన సువార్త ఆరంభించాడు. ఈ దావీదు రాజు నజరేయుడైన యేసు. ఆయన శ్రోతలు, ఆయన వాస్తవిక శ్రోతలు, ప్రధమంగా యూదులని, మనము నమ్ముతాము, మరియు ఈ పుస్తకము ప్రజలకు "ఇదిగో మీ నిజమైనరాజు" అని చెప్తుంది. "పరలోకరాజ్యము" అను ఈ పదము ప్రజలందరిపైన మరియు గోళములన్నిటిపైన క్రీస్తు పరిపాలనను సూచిస్తుందని ఈ సువార్తలో ఆయన చూపిస్తుండగా పరలోకరాజ్యం యొక్క దృఢమైన వ్యక్తీకరణను ఆయన నొక్కి చెప్పాడు. ఇది అధికారపూర్వకమైన ప్రశ్న. పరిసయ్యులు మరియు సద్దూకయ్యులు "ఏ అధికారమువలన నీవు ఈ కార్యములు చేయుచున్నావు?" అని ఎల్లప్పుడు యేసును అడిగారు. "పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది" అని యేసు పలికిన మాటలతో సువార్త ముగియబడింది. ప్రజలు ఆశించిన మరియు ఎదురుచూచుచున్న జాతీయవాద, దావీదు రాజ్యము కంటే ఈ రాజ్యము మరింత గొప్పది. సృష్టి యొక్క ప్రతి కోణమునకు క్రీస్తే రాజని మత్తయి చేసిన ప్రకటన ఇది.
>
> రెవ. జిమ్ మాప్లెస్

ఇప్పటివరకు మత్తయి సువార్త యొక్క నేపథ్యమును చూచాము గనుక, ఇప్పుడు సువార్త యొక్క ఆకృతి మరియు పాఠ్యాంశమును చూద్దాము.

## ఆకృతి మరియు విషయ సూచిక

మత్తయి సువార్త యొక్క ఆకృతిని గూర్చిన కొన్ని లక్షణాలను గూర్చి పండితుల మధ్య గణనీయమైన ఒప్పందం ఉంది. మరియు మత్తయి మనకు సహాయకరమైన ఒక విషయమును ఇచ్చాడను సత్యమునకు ఈ ఒప్పందం ఒక కారణంగా ఉంది. ఐదు వేర్వేరు బిందువుల వద్ద, సువార్తలో

ప్రధాన మార్పులను సూచించడానికి “ఆయన ఈ మాటలు ముగించిన తరువాత” వంటి పదసమూహాలను ఉపయోగించాడు. కొన్నిసార్లు ఈ విధమైన ప్రకటన ఒక విభాగము యొక్క చివరి వాక్యముగా కనిపిస్తుంది, మరియు ఇతర సమయాల్లో క్రొత్త విభాగము యొక్క ఆరంభ ప్రకటనగా ఉంటుంది. అయితే ఇది ఎల్లప్పుడు ఒక ప్రధాన మార్పును సూచిస్తుంది.

ఈ ఆకృతిక గుర్తులను అనుసరిస్తూ, మత్తయి సువార్త ఏడు భాగాలుగా విభాగించబడుతుందని పలువురు పండితులు అంగీకరిస్తారు. మత్తయి 7:28, 11:1, 13:53, 19:1, మరియు 26:1లో పరివర్తనీయ ప్రకటనల ద్వారా ఏర్పడిన ఐదు ప్రధాన విభాగాలు ఉన్నాయి. మరియు మత్తయి పరిచయ కథనం మరియు ముగింపు కథనం కూడా చేర్చాడు.

మత్తయి 1:1-2:23లో యేసును మెస్సీయ రాజుగా ప్రస్తుతించే పరిచయ కథనంతో సువార్త ఆరంభమౌతుంది.

మొదటి ప్రధాన విభాగం మత్తయి 3:1-7:29లో రాజ్య సువార్తను వివరిస్తుంది.

రెండవ ప్రధాన విభాగము మత్తయి 8:1-11:1లో రాజ్య విస్తరణపై దృష్టి పెడుతుంది.

మూడవ ప్రధాన విభాగము మత్తయి 11:2-13:53లో రాజ్యమును గూర్చిన సూచనలు మరియు ఉపమానాలను నమోదు చేస్తుంది.

మత్తయి కథనంలోని నాలుగవ ప్రధాన విభాగమైన విశ్వాసము మరియు గొప్పతనాన్ని మత్తయి 13:54లో ఆరంభించి 18:35 వరకు కొనసాగిస్తాడు.

ఐదవ మరియు చివరి ప్రధాన విభాగమైన మత్తయి 19:1-25:46, రాజ్యపు ప్రస్తుత వ్యతిరేకత మరియు రాజ్యపు చివరి విజయమును గూర్చి మాట్లాడుతుంది.

చివరిగా, మత్తయి 26:1-28:20లో రాజు మరణము మరియు పునరుత్థానమును వివరించు ముగింపు ఉంది.

మత్తయి సువార్త యొక్క ఈ ప్రతీ విభాగము పరలోకరాజ్యమును భూలోకముకు తెచ్చిన మెస్సీయ రాజుగా యేసు యొక్క కథను చెప్తుంది.

మత్తయి 1:1-2:23లో పరిచయముతో ప్రారంభించి, ప్రతి విభాగమును మరింత దగ్గరగా పరిశీలన చేద్దాము రండి.

## ఉపోద్ఘాతము: మెస్సీయ రాజు

మత్తయి సువార్త యొక్క పరిచయము మెస్సీయ రాజుగా యేసును మనకు పరిచయం చేస్తుంది, మరియు ఇది రెండు భాగములుగా రూపొందించబడింది: వంశావళి మరియు జనన వృత్తాంతము.

### వంశావళి

వంశావళి మత్తయి 1:1-17లో కనిపిస్తుంది. సాంకేతికంగా, మొట్టమొదటి వచనము వాస్తవానికి ఒక పరిచయం లేదా శీర్షికగా ఉంది, దీనిలో మత్తయి యేసు ఇశ్రాయేలు యొక్క మెస్సీయ రాజు అనే తన ప్రధాన బిందువును సంగ్రహిస్తున్నాడు.

మత్తయి 1:1 ఈ విధముగా చదువబడుతుంది:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> అబ్రాహాము కుమారుడగు దావీదు కుమారుడైన యేసు క్రీస్తు వంశావళి (మత్తయి 1:1).

ఆరంభములోనే, మత్తయి ఇశ్రాయేలు రాజైన దావీదు మరియు యూదుల తండ్రియైన అబ్రాహాము మీద ప్రత్యేక శ్రద్ధ వహించాడు.

ఈ పరిచయ ప్రకటన తరువాత, వచనము 2లో వంశావళి ఆరంభమౌతుంది. మత్తయి 1:17 ప్రకారం, వంశావళి మూడు భాగాలుగా, ప్రతి భాగములో పద్నాలుగు తరములు ఉన్నట్లుగా ఏర్పరచబడింది. మొదటిది దేవుడు అబ్రాహాముతో చేసిన నిబంధనతో ఆరంభమౌతుంది, అక్కడ ఆయన వారసులు ప్రపంచాన్ని పరిపాలిస్తారని అబ్రాహాము వాగ్దానం పొందుకున్నాడు.

రెండవ భాగము రాజైన దావీదుతో మరియు దేవుడు అబ్రాహాముతో చేసిన తన నిబంధనను దావీదు శాశ్వత అధికారమును స్థాపించుట ద్వారా నెరవేర్చు విషయముతో ఆరంభమౌతుంది. దేవుని ప్రజలు తమ పాపము వలన మరియు నిబంధన మీరుట వలన వాగ్దాన దేశము నుండి బహిష్కరించబడిరి అని చెప్తూ ఈ రెండవ భాగము ముగుస్తుంది.

వంశావళి యొక్క మూడవ భాగములో చెర నుండి యేసు జననము వరకు తెలియజేయబడింది. ఇశ్రాయేలు దేశము దేవుని ఆజ్ఞ ఉల్లంఘించి మరియు ఆయన నిబంధన శాపములో పడిపోయ్యింది. అయినను అబ్రాహము మరియు దావీదుతో చేసిన వాగ్దానాలను నెరవేర్చుచూ ఇశ్రాయేలును ఆశీర్వదించాలని దేవుడు కోరాడు. ఇశ్రాయేలు యొక్క ఆరంభ రాజులు విఫలమైపోయారు. కాని ఇప్పుడు ఇశ్రాయేలు యొక్క చివరి రాజు, ఇశ్రాయేలు యొక్క విధిని నెరవేర్చే రాజు, చివరకు వచ్చాడు.

యేసు వారసుల యొక్క జాబితా మత్తయి 1:16లో ముగుస్తుంది, అక్కడ మనము ఈ విధముగా చదువుతాము:

> యాకోబు మరియ భర్తయైన యోసేపును కనెను, ఆమెయందు క్రీస్తు అనబడిన యేసు పుట్టెను (మత్తయి 1:16).

ఈ విధముగా, తన తండ్రియైన యోసేపు ద్వారా దావీదు సింహాసనముకు యేసు చట్టపరమైన దావాదారుడుగా ఉన్నాడని మత్తయి నిరూపించాడు.

> ప్రవచనాల ప్రత్యక్షత ప్రకారం మెస్సీయ దావీదు వంశస్తుడై ఉండాలి ఎందుకంటె అది ముందుగానే ప్రవచించబడింది. మరియు యూదా గోత్రము ద్వారా రాజత్వము వస్తుందని ఆదికాండములో ప్రవచించబడిన ప్రవచనము యొద్దకు ఇది తిరిగి వెళ్తుంది. ఆ ప్రవచనము, నిజానికి, దావీదు, రాజైన దావీదు, ఇశ్రాయేలు గొప్ప రాజైన దావీదులో నెరవేర్చబడింది. దావీదును అనుసరించిన ప్రతి రాజును ఆయనకు అనుకూలంగా లేదా ప్రతికులంగా పోల్చారు. కాబట్టి, నిజానికి, దావీదుతోనే చేసిన నిబంధన మనకు ఉంది. దావీదు ప్రవక్తయైన నాతానుతో ఆలయ నిర్మాణము, దేవాలయ నిర్మాణము గూర్చి యోచించగా, నాతాను తిరిగి వచ్చి ఇలా చెప్పాడు, “నీవు ప్రభువు కొరకు ఆలయము నిర్మించుట లేదుగాని; ప్రభువే నీ కొరకు ఆలయము నిర్మించుచున్నాడు.” ఆలయము అనగా,



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> సామ్రాజ్యము అని ఆయన అర్థం. ఇది 2 సమూయేలు 7లో ఉంది మరియు ఆయన కొరకు దేవుడు గృహమును, శాశ్వత గృహమును నిర్మిస్తాడనేది ఆ ప్రవచనం, దావీదు సింహాసనమును ఆయన వారసుడు పాలిస్తాడనిన ఆ ప్రవచనం, తరువాత వచ్చిన మెస్సీయ ప్రవచనాలకు పునాదిగా అయ్యింది. గనుక, నాశనము తరువాత ప్రవక్తలు తిరిగి చూచినప్పుడు — ప్రత్యేకముగా దావీదు సామ్రాజ్యము, దావీదు రాజ్యము — దావీదు సామ్రాజ్యము మహిమను దేవుడు పునరుద్ధరించునను నిరీక్షణతో ఎదురుచూచినప్పుడు, దావీదు సంతానము ద్వారా దేవుడు రాజును లేవనెత్తాడు. కాబట్టి, మెస్సీయ రాజు దావీదు వంశము ద్వారా వస్తాడు.
>
> డా. మార్క్ స్ట్రాస్

యేసు వంశావళి తరువాత, ఆయన చిరుప్రాయమును గూర్చిన కథనము కనుగొంటాము.

## జనన వృత్తాంతము

యేసు జనన వృత్తాంతము మత్తయి 1:18-2:23 వరకు ఉంది. ఈ భాగము సంకుచితముగా ఉంది, లూకా సువార్తలో 116 వచనాలతో పోల్చిచూస్తే కేవలము 31 వచనాలు మాత్రమే ఉన్నాయి. ఈ భాగములో, మత్తయి ఉద్దేశము పరిమితముగా ఉంది. ఒక కేంద్రమైన సత్యముపై దృష్టి పెట్టుటకు మాత్రమే ఇవి చిన్న ప్రకరణలుగా రూపొందించబడ్డాయి. యేసు మెస్సీయ పుట్టాడు. ప్రతి ప్రకరణ చిన్న కథ చెప్తుంది, తదుపరి ఆ కథ పాత నిబంధన ఊహలను ఎలా నెరవేర్చుతుందో వివరిస్తుంది.

యేసు జనన వృత్తాంతములో మనము నేర్చుకొనే అతి ముఖ్యమైన ఒక ఆసక్తికరమైన విషయం ఏమిటంటే ఆయనకు శారీరక తండ్రి లేడు. బదులుగా, దేవుడు ఆయన తండ్రి — అక్షరార్థంగా. మరియ కన్యకగా ఉన్నప్పటికీ, పరిశుద్ధాత్మ ఆమెకు గర్భమును కలుగజేశాడు.

ఇప్పుడు, యోసేపు ద్వారా దావీదు సింహాసనముకు దావాదారునిగా ఉన్న యేసు ఆయనకు శారీరక సంతానం కాదు గనుక ఇది యేసు వంశావళిలో ఒక బలహీనత అని కొందరు విమర్శకులు సూచించారు. కాని 1 దినవృత్తాంతములు 1-9లో ఉన్నటువంటి బైబిలానుసారమైన వంశావళులు, పెంపుడు తల్లిదండ్రుల ద్వారా పూర్వికులను గుర్తించేవనేది గుర్తించదగ్గ సత్యము.

అంతేగాక, యేసు దేవుని కుమారుడు గనుక, ఆయన పరిపూర్ణ దైవత్వం గలవాడు. దీని అర్థం, ఆయన దేవుని నిబంధనను పరిపూర్ణంగా నెరవేర్చగలడు. కేవలం మానవ రాజులు ఎన్నడును దేవుని నిబంధనను పూర్తిగా నెరవేర్చలేదు. మరియు ఇందుమూలముగా, అబ్రాహాము మరియు దావీదుకు వాగ్దానము చేసిన నిబంధన ఆశీర్వాదములను పూర్తిగా పొందుకోలేకపోయారు. కాబట్టి, ఆయన నిబంధన నెరవేర్చడానికి తద్వారా ఆయన ఆశీర్వాద వాగ్దానాలు నెరవేర్చాలని దేవుడు తన పరిపూర్ణ కుమారుణ్ణి రాజుగా పంపాడు.

> మెస్సీయ ఒక మానవుడిగా దావీదు వంశములో నుండి వస్తాడని స్పష్టమౌతుంది. మరియు మరిన్ని ముఖ్యమైన సత్యాలు ఉన్నాయి. కాని మెస్సీయ దేవుడుగా ఉండాలి, దైవత్వము కలిగి ఉండాలను విషయము గ్రహించుట కీలకమైనది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> ఎందుకని? మంచిది, అంతిమంగా దేవుని ఎదుట మానవులముగా మనకున్న సమస్య ఏమనగా మనము ఆయనకు వ్యతిరేకముగా పాపము చేశాము. ఆయన జవాబివ్వాలి. ఆయన పరిష్కారం ఇవ్వాలి. మనము కొన్ని సార్లు మాట్లాడాలనుకొనే క్షమాపణలో ఉన్న సమస్య ఏమిటంటే, దేవుని యెదుట మన పాపము ఆయన ఉపేక్షించగలిగినది కాదు. "నేను మంచిగా గ్రేడు ఇస్తాను," లేదా " నీ పని నీవు చెయ్యి" అని చెప్పే విషయం కాదు ఇది. దేవుడు పరిశుద్ధుడు. దేవుడు నీతి న్యాయము గలవాడు. మన పాపములను విడిచిపెట్టెవాడు కాదు ఆయన. అది తన్ను తాను తిరస్కరించుకొనుట అవుతుంది. కాబట్టి, మనలను క్షమించుట అంటే, ఆయన చొరవతీసుకోవడం. చివరకు, ఆయన సొంత నీతి అవసరాలను తీర్చుకోడానికి పరిష్కారాన్ని ఆయన తప్పకుండ ఇవ్వాలి. దేవుడే స్వయంగా దీనిని చేయాలి. ఇప్పుడు, మీరు పాత నిబంధన గ్రంథము చదివినప్పుడు, ఇది పదే పదే వస్తుంది. యోనా 2:9లోని మాటలను ఊహించండి: "యెహోవా యొద్దనే రక్షణ దొరకును." ఇది తప్పనిసరిగా దేవుడే అందించాలి. పరిష్కారము తప్పనిసరిగా దేవుడే అందించాలి. తప్పనిసరిగా దేవుడే క్షమించాలి. కాబట్టి మెస్సీయ ద్వారానే రక్షణ కలుగబోతున్నట్లైతే, ఆయన మనకు ప్రాతినిధ్యం వహించాలి —మానవుడిగా ఉండాలి. ఆయన ప్రభువుగా కూడా ఉండాలి. రాబోయే ప్రభువు. రక్షించే ప్రభువు. ఆయన పరిశుద్ధతను మరియు నీతిని సంతృప్తిపరచే ప్రభువుగా ఉండాలి గనుకనే మెస్సీయ దైవత్వము గలవానిగా ఉండాలి.
>
> డా. స్టీఫెన్ వెల్లమ్

ఆయన సువార్త యొక్క పరిచయములో యేసును మెస్సీయ రాజుగా, అబ్రాహాము మరియు ఇశ్రాయేలీయులకు వాగ్దానం చేసిన ఆశీర్వాదములన్నిటిని పొందుకొనిన దావీదు రాకుమారునిగా మత్తయి పరిచయం చేశాడు. ఈ విధముగా, మత్తయి ఆయన పుస్తకములో మిగిలిన భాగములో అందించే అద్భుతమైన సువర్తమానముకు వేదికను ఏర్పాటు చేశాడు.

పరిచయము తరువాత సువార్త యొక్క ఐదు ప్రధానమైన సాహిత్య విభాగములు ఉన్నాయి. ఈ ఐదు విభాగాల్లో ఒకొక్కటి రెండు భాగాలను కలిగియుంది: ఒక కథన విభాగము, దీనిలో యేసు క్రియలను మత్తయి వివరించాడు, తదుపరి ఉపన్యాస విభాగము, దీనిలో యేసు మాటలను మత్తయి నమోదు చేశాడు.

## రాజ్య సువార్త

మత్తయి సువార్త యొక్క మొదటి ప్రధాన భాగము పరలోకరాజ్యమును గూర్చిన సువార్తను చెప్తుంది. ఈ భాగము మత్తయి 3:1-7:29 వరకు విస్తరించింది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## మెస్సీయ వచ్చాడు

కథన విభాగము మత్తయి 3:1లో ఆరంభమై 4:25లో ముగుస్తుంది. ఇక్కడ, మెస్సీయ రాజు వచ్చాడు, మరియు పరలోకరాజ్యము భువికి తెచ్చాడు అని మత్తయి ప్రకటించాడు.

కథనము యొక్క మొదటి భాగము మత్తయి 3:1-12, ఇక్కడ దేవుని మెస్సీయ త్వరగా వస్తాడని మరియు ఆయనకు నమ్మకస్తులైన ప్రజలకు పరిశుద్ధాత్మలో బాప్తిస్మమిస్తాడని బాప్తిస్మమిచ్చు యోహాను ప్రకటించాడు. 400 సంవత్సరాల వరకు, తిరుగుబాటు చేసిన ఆయన ప్రజలకు వ్యతిరేకముగా దేవుని తీర్పు వలన పరిశుద్ధాత్ముడు ఇశ్రాయేలులో సాపేక్షికంగా క్రియారహితంగా ఉన్నాడు. కాని ఇప్పుడు, పాత నిబంధన ప్రవచించిన విధంగానే, దేవుని ఆత్మ కుమ్మరించబడే క్రొత్త దినము ఉదయించబోతుంది.

మత్తయి 3:13-17లో యేసు బాప్తిస్మముతో కథనము కొనసాగుతుంది. ఈ సంఘటనలో, పరిశుద్ధాత్మ యేసుమీదికి దిగెను, మెస్సీయ పరిచర్య కొరకు ఆయనను అభిషేకించెను, మరియు కీర్తనలు 2:7లోని రాజత్వపు పేరును యేసుకు ఆపాదిస్తూ “ఈయన నా ప్రియ కుమారుడు” అని తండ్రి పరలోకము నుండి ప్రకటించాడు.

“నా ప్రియ కుమారుడు, ఈయనయందు నేనానందించుచున్నాను” అని యేసును గూర్చి వివరించుటవలన ఈ దైవిక స్వరము యెషయా 42:1-2లోని శ్రమపొందిన సేవకుని కూడా సూచిస్తుంది. యేసు రాజ్యసంబంధమైన మెస్సీయ, కానీ ఆయన వేరొక విధమైన రాజు. శ్రమ ద్వారా ఆయన తన పిలుపు నెరవేర్చుతాడు.

మత్తయి 1:1-11లో కనుగొనబడిన ఈ కథనములోని తరువాత కథలో, రాజసంబంధమైన శ్రమనొందు సేవకునిగా మెస్సీయ పాత్రను సాతానుడు సవాలు చేశాడు. “మానవునివలె ఆకలిగొనకుము,” అని చెప్పుచూ శ్రమ లేని మెస్సీయగా ఉండమని యేసును వాడు ముమ్మారు శోధించాడు. బాధ లేకుండా విశ్వసించుమని ప్రజలను ఆశ్చర్యపరచాడు. శ్రమ లేకుండా రాజ్యాలను యేలుమని చెప్పాడు. ఆయన శ్రమానుభవముగల మెస్సీయతత్వ లక్షణమును ఉపేక్షించే సులువైన మార్గము ఎన్నుకోకుండా ప్రతీసారి యేసు తిరస్కరించాడు.

తదుపరి మత్తయి 4:12-17లో, రాజ్య సువార్త ప్రకటించుచు మెస్సీయ పరిచర్యను యేసు ఆరంభించాడు.

మత్తయి 4:17లో, యేసు సందేశమును మత్తయి ఎలా సంగ్రహించాడో వినండి:

> అప్పటినుండి యేసు పరలోక రాజ్యము సమీపించియున్నది గనుక మారుమనస్సు పొందుడని చెప్పుచు ప్రకటింప మొదలు పెట్టెను” (మత్తయి 4:17).

మత్తయి ప్రకారం, యేసు ప్రకటించిన సువర్తమానము పరలోకరాజ్యము సమీపించియున్నది – అది కూడా ఆయన సొంత పరిచర్య ద్వారా, యేసు పరలోకరాజ్యమును భువికి తీసుకురాబోవుతుండెను. పాపముల నుండి మారుమనస్సు పొంది యేసును రాజుగా వెంబడించే అందరికీ ఈ రాజ్యము అందుబాటులో ఉంది.

> “పరలోకరాజ్యము” అను పదము మత్తయి సువార్తలో ఉపయోగించబడింది, “దేవుని రాజ్యము”కు పర్యాయపదముగా కేవలం మత్తయి సువార్తలోనే ఉపయోగించబడింది. వాటి మధ్య ఎటువంటి వ్యత్యాసము లేదు అని చెప్పే

పండితులతో నేను ఏకీభవిస్తాను. అది సమీపముగా ఉంది, లేదా కొన్ని అనువాదములలో ఉన్నట్లుగా "దగ్గరగా ఉంది," అని యేసు వివరించిన సత్యము, ఒక విధముగా దేవుని పాలన యొక్క చివరి దశ యేసు వ్యక్తిత్వము మరియు క్రియల్లో వచ్చింది అని సూచిస్తుంది. అయితే ముగింపు కొరకు వేచియుండు భావన కూడా ఉంది. సాంకేతిక పదము "సంపూర్తి," ఇది క్రీస్తు రెండవ రాకడలో జరుగుతుంది, తద్వారా క్రైస్తవులు – సాంకేతిక వ్యక్తీకరణను ఉపయోగించాలంటే – ఒక మాండలిక మనుగడలో ఉంటారు. దేవుని ముగింపు రాజ్యములో ఒక అడుగు ఉంటుంది, కాని దేవుని ముగింపు రాజ్యములో ఇంకా జరుగని దానిలో మరొక అడుగు ఉంటుంది. మరియు క్రైస్తవ శిష్యరిక సవాలులో గొప్పదనం ఏంటంటే జీవితము మరియు జీవిత నిర్ణయాలు, జీవితమును గూర్చి మన ఆలోచన, పరలోకరాజ్యము ఒక విధముగా ఇక్కడ ఉంది అనుటకు అర్థం ఏమిటి, అది సంపూర్ణముగా కనిపించుట లేదు అనుటకు అర్థం ఏమిటి అను విషయాలకు సంబంధించి చర్చ జరిగించుట.

డా. డేవిడ్ బౌర్

"దేవుని రాజ్యము సమీపించియున్నది," లేదా "సమీపంగా ఉంది," అని యేసు ఊరూరా తిరుగుతూ ప్రకటించినప్పుడు, ఆయన రెండు విషయాలు తెలియపరుస్తున్నాడు. మొదటిగా, ఆయనలో దేవుని రాజ్యము ఉనికిలో ఉంది, వారి మధ్యలో ఉంది అని ఆయన చెప్తున్నాడు. ఆయన అధికారిక బోధన ద్వారా, దయ్యాలను వెళ్ళగొట్టుచు మరియు వాటిపై అధికారము పొందుకొనుట ద్వారా, మరియు ఆయన స్వస్థత పరిచర్య ద్వారా కూడా ఆయన దీనిని చూపించాడు మరియు ప్రదర్శించాడు. కాబట్టి, యేసు మొదటిగా ఏమి చెప్తున్నాడంటే రాజ్యము మరియు రాజు యొక్క అధికారం నాలో ఉంది, ఇప్పుడే మీ మధ్యలో ఉంది. కాని ఆయన చెబుతున్న మరొక విషయమేమిటంటే రాజ్యము రాబోతుంది; రాజ్యము సంపూర్తిగా ఇక్కడ లేదు, కాని భవిష్యత్తులో ప్రతియొక్కరికి దేవుని పరిపాలన యొక్క సంపూర్ణత కనిపిస్తుంది. కాబట్టి యేసు "దేవుని రాజ్యము సమీపించియున్నది" అని చెప్పినప్పుడు ఆయన ఇదే మాట్లాడుతున్నాడు. కాబట్టి, దేవుని రాజ్యము సమీపించియున్నది గనుక మారుమనస్సు పొందుమని ప్రజలకు ఆయన పిలుపునిచ్చునప్పుడు, రాజుకు లోబడమని ఆయన వారిని పిలుస్తున్నాడు, వారు లోబడుట ద్వారా, వారి విధేయత ద్వారా, రాజును అక్షరార్థంగా వెంబడించుట ద్వారా దేవుని నిబంధన ప్రజల్లో విలీనం చేయబడతారు లేదా పునర్నిర్మించబడతారు. కాబట్టి, ఇది మారుమనస్సు ద్వారా సూచించబడిన రాజుకు విధేయత చూపించు ఒక విధము.

డా. గ్రెగ్ పెర్రీ

మత్తయి 4:18-22లో, యేసు ఆయన శిష్యులను పిలచాడు. ఒక మెస్సీయ రాజు ఆయన రాజ్యము కొరకు నాయకులను నియమిస్తున్నట్లు చిత్రము కనిపిస్తుంది.

దీనిని అనుసరిస్తూ, మత్తయి 4:23-25లో, సువార్త యొక్క తరువాత రెండు భాగాల పరిదృశ్యమును మత్తయి ఇచ్చాడు. సమూహముకు బోధిస్తూ మరియు స్వస్థపరుస్తూ యేసు గలిలయందంతటా ప్రయాణించాడని ఆయన ప్రకటించాడు. మత్తయి 5-7 అధ్యాయములు యేసు బోధను ఉదాహరించాయి, అయితే 8-9 అధ్యాయాలు ఆయన స్వస్థతను వివరించాయి.

రాజ్య సువార్తపై మత్తయి కథనాన్ని మనము చూచాము గనుక, ఇప్పుడు దీనితో పాటు మత్తయి 5:1-7:29లో కనిపించే ఒక ఉపన్యాసము వైపు మళ్ళుదాము.

## కొండమీద ప్రసంగము

ఈ ప్రసంగము సాధారణంగా కొండమీద ప్రసంగము అని పిలువబడుతుంది. ఈ బోధనలో, రాజ్య పౌరుల యొక్క నీతి జీవితాలను గూర్చి యేసు వివరించాడు. ఆయన ఏడుమార్లు రాజ్యమును గూర్చి స్పష్టంగా పేర్కొన్నాడు, మరియు ఈ ప్రసంగమంతా ఈ అంశముపైనే కేంద్రీకృతమై ఉంది.

సమయం గడచేకొద్దీ, నీతి యొక్క సవాళ్లు యూదా నాయకులు ఊహించిన వాటికంటే గొప్పవైనవి అని యేసు నొక్కిచెప్పాడు. రాజ్య పౌరుల యొక్క పరలోకపు తండ్రి వారు ఎన్నడు ఊహించని రీతిలో ఆశీర్వదించడానికి సిద్ధముగా మరియు సమీపముగా ఉన్నాడని కూడా ఆయన ఉద్ఘాటించాడు. ఈ జంట భావాల కలయికే ప్రసంగానికి ఒక విలక్షణమైన పాత్రను ఇస్తుంది.

కొండమీద ప్రసంగము నుండి కేవలము ఒక ఉదాహరణను గమనించండి: వ్యభిచారముపై యేసు బోధన. దేవుని ధర్మశాస్త్రము ఉపరితల పఠనం సూచించేదానికంటే ఎక్కువగా, మరియు యూదు బోధకులు సాధారణంగా బోధించేదానికంటే ఎక్కవగా కోరుతుందని యేసు బోధించాడు.

మత్తయి 5:27-28లో యేసు ఏమి చెప్పాడో వినండి:

> "వ్యభిచారము చేయవద్దని" చెప్పబడిన మాట మీరు విన్నారుగదా; నేను మీతో చెప్పునదేమనగా ఒక స్త్రీని మోహపుచూపుతో చూచు ప్రతివాడు అప్పుడే తన హృదయమందు ఆమెతో వ్యభిచారము చేసినవాడగును (మత్తయి 5:27-28).

"చెప్పబడిన మాట" అను మాటను యేసు ప్రస్తావించినప్పుడు, యూదు రబ్బీల కాలంలోని లేఖనాల సాధారణ అనువాదాలను గూర్చి ఆయన మాట్లాడుతున్నాడు. పాత నిబంధన ఆజ్ఞలు వ్యభిచారమును నిషేధించాయి అని కొందరు రబ్బీలు బోధించారు, కాని మానవుని హృదయములోని మరింత ప్రాథమిక సమస్యను వారు పరిష్కరించలేకపోయారు. అయితే యేసు పాత నిబంధన కాలములో కూడా వాస్తవమైన ఒక విషయమును సూచించాడు. బాహ్య ప్రవర్తన నియంత్రించుటలో మాత్రమే దేవుడు ఆసక్తి కలిగిలేడు; కాని విధేయత హృదయంలో ఆరంభమవ్వాలని ఆయన ఆశించాడు.

> పాత నిబంధనలో దేవుడు ఈ బాహ్య సూచనలను కోరిన కొన్నిచోట్ల, పాత నిబంధన లేక క్రొత్త నిబంధన అను దృక్కోణమును మనము కలిగియుండవచ్చని నా భావన: ప్రజలు సున్నతి పొందాలని కోరాడు, బలులు కోరాడు, వారు ప్రత్యేక దినాలు పాటించాలని ఆశించాడు. మరియు అది ఒక బాహ్య మతపరమైన వ్యక్తీకరణ. క్రొత్త



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> నిబంధనలో ఇది ఇప్పుడు హృదయము యొక్క మతము. దేవునికి మన హృదయాలు కావాలి; మన ఆప్యాయతలు కావాలి. ఒకరు పాత నిబంధన విషయాలను, ప్రత్యేకంగా ప్రవక్తల విషయాలను దగ్గరగా చూచినప్పుడు అది పని చేస్తుందని నేను భావించను. ఉదాహరణకు, ప్రవక్తయైన యోవేలు ఈ విధముగా చెబుతున్నాడు, "మీ వస్త్రములను కాక మీ హృదయములను చింపుకొనుడి," ఇది బాహ్య మతమునకు వ్యతిరేకముగా ఉన్న ప్రకటన, దేవుడు బాహ్యపరమైన రూపము కోరుటలేదు, కాని వారి హృదయాలను కోరుచున్నాడు, వారి అంతరంగమును ఆయన కోరుతున్నాడు. దీనిని మీరు, ఉదాహరణగా, కీర్తనలు 103లో కూడా చూడవచ్చు. "నా ప్రాణమా, యెహోవాను సన్నుతించుము. నా అంతరంగముననున్న సమస్తమా, ఆయన పరిశుద్ధ నామమును సన్నుతించుము." ఇక్కడ ఆయనను సన్నుతించుమని, వారిని యోగ్యులను చేయు సమస్తముతో ప్రభువును సన్నుతించుమని కీర్తనకారుడు ప్రజలకు పిలుపునిచ్చాడు. కాబట్టి, క్రొత్త నిబంధనలో ఆప్యాయతలు ఉన్నాయి మరియు పాత నిబంధనలో హృదయపూర్వక మతమనేది లేదు అను ఈ భావన, పాత నిబంధనలో దేవుని ప్రజలతో ఆయన నిబంధన ప్రమేయం యొక్క సంపూర్ణ వాస్తవికతకు న్యాయం చేయదు.
>
> డా. మార్క్ గిగ్నిల్లియట్

హృదయపూర్వక విధేయతపై యేసు యొక్క అవధారణము, 5:6లో "నీతికొరకు ఆకలిదప్పులు గలవారివలె" మరియు 5:8లో "హృదయశుద్ధిగలవారివలె" 5:5లో రాజ్య పౌరులను "సాత్వికులు"గా వివరించునట్లు చేసింది. ఇప్పుడు, వాస్తవానికి, పరలోకరాజ్యము పరిపూర్ణంగా వచ్చేవరకు ఆయన అనుచరులు ఈ విధమైన పౌరులుగా మారలేరని యేసుకు తెలుసు. కాని దానికి ముందు కూడా నీతిగా ఉండమని ఆయన వారిని హెచ్చరించాడు. మత్తయి 5:48లో ఆయన ఏమి చెప్పాడో వినండి:

> మీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక మీరును పరిపూర్ణులుగా ఉండెదరు (మత్తయి 5:48).

ఒక విధముగా చెప్పాలంటే, ఈ ఆజ్ఞ నెరవేర్చడం అసాధ్యం — దేవుని వలె ఎవరూ పరిపూర్ణంగా ఉండలేరు. కాని అది మనలను నిరాశపరచకూడదు. దీనికి విరుద్ధంగా, యేసు కూడా మనకు దయ, ప్రోత్సాహకరమైన వాగ్దానం చేశాడు. ఆయన ప్రసంగమంతటా, రాజ్యము మనకు చెందినది అని ఆయన తన అనుచరులకు హామీ ఇచ్చాడు.

ఉదాహరణకు, మత్తయి 5:3-10లో కనిపించే, ఆశీర్వచనముల్లో ఎనిమిది ఆశీర్వాదములు మనము కనుకొంటాము. పరలోకరాజ్యం దాని సంపూర్ణతతో వచ్చునప్పుడు భవిష్యత్తులో ఆ ఆశీర్వాదం పొందుకొనబడుతుంది అని మధ్యలో ఉన్నటువంటి ఆరవది వాగ్దానం చేస్తుంది. మొదటి మరియు ఆరవ ఆశీర్వాదము భిన్నమైనవి — ప్రజలు ఈ ఆశీర్వాదాలను పొందుకున్నారు అని యేసు చెప్పాడు.

మత్తయి 5:3, 10లో యేసు ప్రకటించిన ఈ ఆశీర్వాదాలను వినండి:

> ఆత్మ విషయమై దీనులైనవారు ధన్యులు; పరలోకరాజ్యము వారిది...
> నీతినిమిత్తము హింసింపబడువారు ధన్యులు; పరలోక రాజ్యము వారిది (మత్తయి 5:3, 10).

యేసును వెంబడించు నిజమైన సవాలు, దేవుని రాజ్య శక్తి రాజ్యము యొక్క నీతి పౌరులుగా మనలను మారుస్తుందను గొప్ప వాగ్దానముతో సమానంగా సరితూగుతుంది.

ఆయన సువార్త యొక్క మొదటి ప్రధాన భాగంలో, యేసు పరిచర్య సందేశము మరియు ఉద్దేశము యెడల మన దృష్టిని ఆకర్షిస్తూ రాజ్య సువార్తను మత్తయి ఉద్ఘాటించాడు. యేసు పరలోకరాజ్యమును దేవుని ప్రజల యొద్దకు తెచ్చిన మెస్సీయ రాజు. ఆ రాజ్యపు జీవిత-పరివర్తన శక్తిని గూర్చి ఆయన వారికి బోధించాడు. మరియు వారు నమ్మకముగా ఉంటె, రాజ్యము సంపూర్తిగా వచ్చినప్పుడు వారు దాని యొక్క ఆశీర్వాదములను పొందుకుంటారని ఆయన వారికి వాగ్దానం చేశాడు.

## రాజ్య విస్తరణ

మత్తయి సువార్తలోని రెండవ ప్రధాన భాగము రాజ్య విస్తరణను గూర్చి చర్చిస్తుంది. అది మత్తయి 8:1-11:1 వరకు ఉంటుంది.

### యేసు అద్భుతకార్యాలు మరియు ప్రతిస్పందనలు

రాజ్య విస్తరణను గూర్చి చర్చించే కథ మత్తయి 8:1-9:38 వరకు ఉంటుంది. యేసు అద్భుత కార్యములు మరియు ఆయన అద్భుతకార్యములకు స్పదించిన వివిధ ప్రజలను గూర్చిన కథలను ఇది కలిగియుంది.

ఈ కథన భాగము పదకొండు విభాగాలుగా విభజించబడింది, దీనిలో 8:1-4లో యేసు మరియు కుష్ఠురోగి, 8:5-13లో శతాధిపతి సేవకుడు, 8:14-17లో పేతురు అత్త, 8:18-27లో తుఫాను, 8:28-34లో రెండు దయ్యాలు, 9:1-8లో పక్షవాయువు వ్యక్తి, 9:9-17లో సుంకరులు మరియు పాపులు, 9:18-26లో కుమార్తె మరియు స్త్రీ, 9:27-31లో ఇద్దరు గ్రుడ్డివారు మరియు 9:32-34లో మరొక దయ్యముపట్టిన వ్యక్తిని కలిగియున్నాయి. తరువాత ఈ భాగము 9:35-38లో యేసు కనికరమును గూర్చి వివరించుటతో ముగుస్తుంది.

యేసు జీవితములోని ఈ సంఘటనలను గూర్చి కొన్ని గమనికలు మాత్రమే చేయుటకు సమయం అనుకూలిస్తుంది. 8:1-4లో కుష్టురోగిని, 8:5-13లో శతాధిపతి సేవకుడిని, 8:14-17లో పేతురు అత్తను, 9:1-8లో పక్షవాయువు గల వ్యక్తిని, 9:20-22లో రక్తస్రావముగల స్త్రీని, మరియు 9:27-31లో ఇద్దరు గ్రుడ్డివారిని స్వస్థపరచుట ద్వారా ఆయన అనారోగ్యముపై తన రాజ్య శక్తిని ప్రదర్శించాడు.

మత్తయి 9:18-26లో చనిపోయిన చిన్నదానిని కూడా ఆయన లేపాడు, మరణముపై కూడా ఆయనకు అధికారము మరియు శక్తి కలదని రుజువు చేశాడు. మత్తయి 8:23-27లో తుఫానును గద్దించుట ద్వారా ప్రకృతిపై యేసు ఆయన అధికారము ప్రదర్శించాడు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

దీనికంటెను, మత్తయి 8:28-34లో సమాధులలో నివాసముంటున్న ఇద్దరు మనుష్యుల నుండి మరియు 9:32-34లో మాట్లాడలేని వ్యక్తి నుండి దయ్యాలను వెళ్లగొట్టుచు సాతాను రాజ్యముపై ఆయన అధికారమును యేసు ప్రదర్శించాడు. ఒక శిష్యునిగా మత్తయి యొక్క పిలుపు 9:9-17లో పాపులతో మరియు సుంకరులతో యేసు సహవాసమును గూర్చి చర్చించే ఒక పెద్ద విభాగమును పరిచయం చేస్తుంది. సుంకపు గుత్తదారుడుగా తన జీవితమును విడిచిపెట్టి ఒక నూతన జీవితము ఆరంభించుమని యేసు మత్తయిని పిలిచాడు. ఈ మార్పు ఒక అద్భుతకార్యం కంటే చిన్నది కాదు. సుంకరులు మరియు పాపుల యొక్క మార్పు ఎంతో ఆశ్చర్యమైనది గనుక సుంకరులతో మరియు పాపులతో యేసు చేసే విందుకు మత్తయి ఎంత త్వరగా చేరిపోయాడంటే వారి ఆనందము కొరకైన కారణం కూడా వివరించాడు.

యేసు అధికారమును గూర్చి ఉద్ఘాటించుటతో పాటుగా, యేసు అధికారము యెడల సమూహము యొక్క స్పందనను కూడా మత్తయి దృష్టించాడు. సులభంగా చెప్పాలంటే, వారు ఆశ్చర్యపోయారు. మత్తయి 8:27, 34 మరియు 9:8, 26, 31, మరియు 33 వంటి లేఖనాల్లో దీనిని మనము చూస్తాము. వారి ఆశ్చర్యము సాధారణంగా యేసును వ్యతిరేకించేట్లు చేసింది.

కొందరు కేవలం అపనమ్మిక వల్ల యేసును వ్యతిరేకించారు. ఇతరులు – ప్రత్యేకంగా యూదా నాయకులు – బహిరంగంగా ఆయనను విమర్శించారు. మత్తయి 8:34లో వలె కొందరు యేసుకు భయపడ్డారు. మత్తయి 9:3లో వలె, ఇంకొందరు భయపడి విభ్రాంతికి గురైయ్యారు. అప్పుడప్పుడు, 9:14లో వలె – అది తప్పైనప్పటికీ కూడా యేసు యెడల వ్యతిరేకత ప్రణాళికాబద్ధంగా ఉన్నట్లు కనిపిస్తుంది. మత్తయి 9:34లో వలె, కొందరు యేసును ఎందుకు వ్యతిరేకించారంటే సత్యమని తెలిసినదానిని కూడా వారు కావాలని తృణీకరించారు. విచారకరంగా, యేసు పరిచర్య కొనసాగుతుండగా యేసుపట్ల వ్యతిరేకత మరింతగా పెరిగింది.

> క్రొత్త నిబంధన వైపు చూచినప్పుడు బహుశా ఒక గొప్ప కలవరము ఏమనగా, ప్రజలు తమ సొంత నేత్రాలతో అద్భుతకార్యాలను చూచినప్పుడు ప్రజలు క్రీస్తును తిరస్కరించుట. ఆయన చేసిన క్రియలను చూడగా ప్రజలు ఆశ్చర్యపడిరని లేఖనము పదే పదే సెలవిస్తుంది. ఆ ప్రశ్నను మనము పరిగణించినప్పుడు, వారు అలా ఎలా చేయగలరు, మనము మత్తయి 22:29 చూడాల్సిన అవసరం ఉందని నేననుకొనుచున్నాను. లేఖనములనుగాని దేవుని శక్తినిగాని ఎరుగక మీరు పొరబడుచున్నారు అని యేసు పరిసయ్యులతో చెప్పాడు. ఆ సందర్భములో, ఆయన ప్రత్యేకముగా సద్దూకయ్యులను గూర్చి మాట్లాడుచున్నాడు, కాని పరిసయ్యులు మరియు ధర్మశాస్త్రోపదేశకులను గూర్చి కూడా ఆయన అదే చెప్పవచ్చునని నా ఆలోచన. వారు పొరబడుచునే ప్రజలకు బోధించారు; రాబోవు మెస్సీయను గూర్చిన ఊహలు తప్పుడు బోధన ద్వారా రూపొందించబడ్డాయి. మనకొరకొక గొప్ప పాఠం ఉందని నా ఆలోచన — దేవుని వాక్యమును తప్పుగా అర్థము చేసుకొని ప్రజలకు బోధించేవారు, ప్రజలపట్ల తప్పుడు అంచనాలను నెలకొల్పుతారు. మొదటి శతాబ్దములో ఇశ్రాయేలులో ఖచ్చితంగా అదే జరిగిందని నేను భావిస్తున్నాను. మెస్సీయ వస్తాడని వారు ఆశించారు, మరియు ఇదొక జాతీయవాద జయోత్సవము, అని మనము చెప్పవచ్చు. మరియు యేసు

> వచ్చాడు. వారు ఎన్నడు చూడని మరియు ఇకమీదట చూడలేని కార్యములు ఆయన చేసినప్పటికీ, వారాయనను తిరస్కరించారు, ఎందుకంటే క్రీస్తు మీద నాయకుల యొక్క దాడులు ఎల్లప్పుడు ఆయన అద్భుత కార్యాలను అనుమానించడానికి ప్రయత్నించాయి. ఈ విషయాలు చేయడానికి ఆయనను సాతాను సమూహములో చేర్చాలని వారు ఆశించారు. మరియు ఇది చివరకు, చెప్పడానికి విచారకరంగా, దశాబ్దాల తరబడి, తరాల తరబడి తప్పుడు బోధ, అధికారములో, మతాధికారములో ఉన్న వారి యొక్క దాడులు, తుదకు చాలామంది ప్రజలు అద్భుత కార్యాలను చూచినప్పటికీ కూడా తమ హృదయాలను క్రీస్తు నుంచి మలచుకోనేట్లు చేశాయి.
>
> రెవ. జిమ్ మాప్లెస్

9:35-38లో యేసు అద్భుత కార్యములను గూర్చిన ఈ కథనమును యేసుకు సమూహము యెడల ఉన్నటువంటి కనికరమును వివరిస్తూ మత్తయి ముగించాడు. మత్తయి 9:36-38లో ఈ కథనము వినండి.

> ఆయన సమూహములను చూచి, వారు కాపరిలేని గొఱ్ఱల వలె విసికి చెదరియున్నందున వారిమీద కనికరపడి “కోత విస్తారమేగాని పనివారు కొద్దిగా ఉన్నారు. గనుక తన కోతకు పనివారిని పంపుమని కోత యజమానుని వేడు కొనుడని” తన శిష్యులతో చెప్పెను (మత్తయి 9:36-38).

ఆయన ప్రజలు ఆయనను రాజుగా అంగీకరించకపోవుటకు ఒక కారణమును యేసు అర్థం చేసుకున్నాడు అదేమనగా వారి నాయకులు వారిని గాయపరచారు మరియు సరిగా బోధించలేదు. కాని ఆయన అద్భుతకార్యములు వారి హృదయాలను మృదువుగాను, ఆయనను వెంబడించునట్లుగాను చేస్తున్నాయని కూడా ఆయనకు తెలుసు. కాబట్టి దేవుడు సువార్తికులను మరియు నీతిగల నాయకులను లేవనెత్తునట్లు ప్రార్థించమని ఆయన తన శిష్యులకు ఆజ్ఞాపించాడు — భూమ్మీద దేవుని పరలోకరాజ్యంలోకి నశించువారిని తెచ్చువారిగాను, మరియు ఆపై దాని యొక్క నీతి పౌరులుగా ఉండాలని ఆయన వారికి బోధించేవాడు.

## రాజు యొక్క దూతలు

రాజ్య విస్తరణపై మత్తయి కథనమును విశదపరచిన పిమ్మట, మత్తయి 10:1-11:1లో సంబంధిత ప్రసంగము వైపు దృష్టిపెడదాము. ఈ ప్రసంగము శిష్యులను రాజు యొక్క దూతలుగా లేదా ప్రతినిధులుగా ఉద్ఘాటిస్తుంది.

ఈ భాగములో, మునుపటి కథనములో ఆయన ఎదుర్కొన్న సవాలుకు యేసు సమాధానం చెప్పాడు. దేవుడు సువార్తికులను మరియు నాయకులను లేవనెత్తునట్లు ప్రార్థించుమని ఆయన అనుచరులకు ఆజ్ఞాపించిన మీదట, పరిచర్య కొరకై పండ్రెండుగురు శిష్యులకు అధికారమిచ్చుచూ,

మరియు ఆయన చేసినట్లుగానే రాజ్య ఉనికిని మాటల్లోనూ మరియు క్రియల్లోనూ ప్రకటించమని ఆజ్ఞాపిస్తూ యేసు తన వ్యక్తిగత పరిచర్యను వ్యాప్తి చేసుకున్నాడు.

మత్తయి 10:7-8లో మనము చదివినట్లుగా, యేసు ఈ మాటలతో వారిని ఆజ్ఞాపించెను:

> మీరు వెళ్లుచూ, "పరలోకరాజ్యము సమీపించి యున్నదని" ప్రకటించుడి. "రోగులను స్వస్థపరచుడి, చనిపోయినవారిని లేపుడి, కుష్ఠరోగులను శుద్ధులనుగా చేయుడి, దయ్యములను వెళ్లగొట్టుడి" (మత్తయి 10:7-8).

వారిని పంపుటకు మునుపు యేసు ఆయన శిష్యులకు అనేక హెచ్చరికలు చేశాడు. యేసు మాదిరిని అనుసరించినప్పుడు జీవితము సుఖవంతంగా ఉండదు. లోకము వారిని కరుణించదు. వారు శ్రమననుభవిస్తారు. వారు ఎగతాళి చేయబడతారు, బంధించబడతారు, మరియు చంపబడతారు.

అయితే పరలోకపు తండ్రి వారి పరిచర్యను ఆశీర్వదిస్తాడు మరియు చివరకు రాజ్య జీవితము వారి సొంతమగుతుందని యేసు వాగ్దానం చేశాడు. మత్తయి 10:39లో యేసు ఆయన శిష్యులకు ఎలా ధైర్యము చెప్పాడో వినండి:

> తన ప్రాణము దక్కించుకొనువాడు దాని పోగొట్టుకొనును గాని నా నిమిత్తము తన ప్రాణము పోగొట్టుకొనువాడు దాని దక్కించుకొనును (మత్తయి 10:39).

యేసు బోధ మరియు స్వస్థత పరిచర్య కొరకు ఆయన శిష్యులు తమ పూర్వ జీవితాలను విడిచిపెట్టారు. రాజైన యేసు సహవాసంలో నిజమైన రాజ జీవితము కనుగొంటారని యేసు వారికి హామీ ఇచ్చాడు.

సువార్త యొక్క ఈ రెండవ ప్రధాన భాగములో, ప్రత్యేకముగా యేసు అధికారముగల కార్యములు మరియు ఆయన శిష్యులకు యేసు ఇచ్చిన ఆజ్ఞలకు సంబంధించి రాజ్య విస్తరణ గూర్చి మత్తయి వివరించుట మనము చూచాము. మరియు ఆధునిక సంఘములో మన సొంత పరిచర్యకి ఇదొక మంచి మాదిరిగా ఉంది. యేసు శక్తిపై ఆధారపడుతూ, నమ్మకమైన శిష్యులుగా ఆయనను సేవిస్తున్నప్పుడు, యేసు మన ద్వారా కూడా ఆయన రాజ్యమును నిర్మిస్తాడు, మరియు పరలోక ఆశీర్వాదాలతో మనకు ప్రతిఫలమిస్తాడు.

## సూచనలు మరియు ఉపమానములు

మత్తయి సువార్త యొక్క మూడవ ప్రధానమైన భాగము, సూచనలు మరియు ఉపమానముల ద్వారా రాజు మరియు ఆయన రాజ్యమును కనుపరచుట కొనసాగిస్తుంది, మరియు మత్తయి 11:2-13:53లో ఇది కనిపిస్తుంది.

### సూచనలు మరియు ప్రతిస్పందనలు

యేసు చేసిన సూచక క్రియలు మరియు వాటికి వచ్చిన ప్రతిస్పందనలపై మత్తయి కథనము దృష్టిపెడుతుంది మరియు ఇది మత్తయి 11:2-12:50 వరకు విస్తరించి ఉంది. రాజు మరియు రాజ్యము ఉనికిలో ఉన్నాయని ఈ సూచనలు చూపించాయి, మరియు రాజ్యము ఏ విధముగా కనిపిస్తుందో అను



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

విషయముపై తప్పు భావనలను సరిచేశాయి. ప్రతిఫలంగా, ఇప్పటికే నాటబడిన విమర్శ ఎదిగి మరియు వ్యాప్తి చెందడం ప్రారంభమైంది.

ఈ ఉపాఖ్యానాల క్రమము ఐదు విభాగాలుగా విభజించబడింది: 11:2-19లో, పాత నిబంధనలో ప్రవచనాలను నెరవేర్చిన మెస్సీయ ఆయనేనని ఆయన చేసిన సూచక క్రియలు రుజువుపరచినట్లుగా యేసు బాప్తిస్మమిచ్చు యోహానుకు రూఢిపరచాడు, మరియు మారుమనస్సుతో ఆయన సూచనలకు స్పందించుమని ప్రజలకు యేసు పిలుపునిచ్చాడు. 11:20-30లో ఆయన అద్భుత కార్యములు జరిగించిన పట్టణములను గూర్చి యేసు మాట్లాడాడు, మరియు మారుమనస్సుపొందని వారిని హెచ్చరించాడు మరియు ఆయన యొద్దకు వచ్చువారికి విశ్రాంతి నిచ్చాడు. మత్తయి 11:30లో ఆయన చెప్పినట్లుగా:

> ఏలయనగా నా కాడి సుళువుగాను నా భారము తేలికగాను ఉన్నవి (మత్తయి 11:30).

12:1-21లో, యేసు సూచక క్రియల యెడల పరిసయ్యుల యొక్క ప్రతిస్పందనలను స్పష్టముగా ఉద్ఘాటించే అనేక ఉపఖ్యానములను మత్తయి ఆరంభించాడు. మొదట, విశ్రాంతి దినము పట్ల దేవుని ఉద్దేశమును గూర్చి మరియు విశ్రాంతి దినమునందు ఒక మనిషిని స్వస్థపరచుట ద్వారా ఆయన అధికారము చూపించుటను గూర్చి యేసు పరిసయ్యులతో ఏ విధంగా వివాదము చేశాడో ఆయన నమోదు చేశాడు. విశ్రాంతి దినము స్వస్థపరచుటకు మరియు ప్రాణములను రక్షించుట కొరకు ఉద్దేశించబడినదని యేసు బోధించాడు.

12:22-37లో, యేసు బయెల్జెబూలు శక్తి ఉపయోగిస్తున్నాడని పరిసయ్యులు ఆయన్ను నిందించారు, కాని ఆయన అద్భుతాల ద్వారా జనసమూహము మాత్రం ఆశ్చర్యపడ్డారు. ఆయన్ను మెస్సీయగా అంగీకరించుటకు బదులుగా, ఆయనకు దయ్యము పట్టిందని ధర్మశాస్త్రోపదేశకులు నమ్మారు.

12:38-50లో, పరిసయ్యులు కపటముతో మరొక సూచకక్రియ కోరారు, కాని వారు యోనా సూచకక్రియ మాత్రమే పొందుకుంటారని యేసు వారిని హెచ్చరించాడు. ఈ సూచకక్రియ ఏమిటి? మూడు రోజుల తరువాత పెద్ద చేప కడుపులో నుండి యోనా యొక్క నిష్క్రమణ నీనెవె పట్టణములోని అన్యుల మారుమనస్సుకు దారితీసింది, అదే విధంగా మూడు రోజులు భూమిలో ఉంచబడిన తరువాత యేసు యొక్క పునరుత్థానము అనేకమంది అన్యుల మారుమనస్సుకు దారితీస్తుంది.

మారుమనస్సు పొందిన ఏ జాతివారినైనా దేవుడు ఎలా అంగీకరిస్తాడో చూపించుటకు, ఆయన తల్లి మరియు సోదరులు కూడా ఆయన కుటుంబీకులు కాదని చెప్పే స్థాయికి యేసు వెళ్లాడు. బదులుగా, మత్తయి 12:49-50లో ఆయన ఈ విధంగా చెప్పాడు:

> ఇదిగో నా తల్లియు నా సహోదరులును. పరలోకమందున్న నా తండ్రి చిత్తము చొప్పున చేయువాడే నా సహోదరుడును, నా సహోదరియు, నాతల్లియు ననెను (మత్తయి 12:49-50).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

యేసు చేసిన సూచకక్రియలను గూర్చి మత్తయి యొక్క కథనమును మనము చూశాము గనుక మత్తయి 13:1-53లో యేసు యొక్క రాజ్య ఉపమానములను గూర్చి సంభాషణ చూద్దాము.

## రాజ్య ఉపమానములు

యేసు యొక్క ప్రసిద్ధమైన ఉపమానాలను ఐదు భాగాలుగా మత్తయి కథనము నివేదిస్తుంది.

13:1-23లో విత్తువాని ఉపమానము, 13:24-30లో గురుగుల ఉపమానము, 13:31-43లో ఆవగింజ మరియు పిండి, 13:44-46లో దాచబడిన ధనము మరియు ముత్యము, మరియు 13:47-53లో వల ఉపమానము. దేవుని రాజ్యాన్ని గూర్చి వివరించు అపార్థాలను సరిచేయడానికి ఈ ఉపమానాలు రూపొందించబడ్డాయి.

కొన్ని ఉపమానాల్లో — 13:31-32లో ఆవగింజ ఉపమానము, వచనము 33లో పిండి, వచనము 44లో ధనము, వచనములు 45-46లో ముత్యము — పరలోకరాజ్యము విలువైనది మరియు ఏ విధము చేతనైనను వెదకదగినది అని యేసు బోధించాడు. మొదటిగా అది స్వల్పమైనదిగా అగుపడవచ్చు, కాని ఒక దినమందు అది సంపూర్ణ మహిమతో కనిపిస్తుంది.

రాజైన యేసు మరియు ఆయన రాజ్యమును హత్తుకొనుటలో ఇశ్రాయేలు యొక్క వైఫల్యమును ఉద్ఘాటించుటకు ఇతర ఉపమానాలను కూడా యేసు చెప్పాడు. మత్తయి 13:1-23లో విత్తువాని ఉపమానము మరియు దాని వివరణలో, విశ్వసించుటకు అనేక అవరోధాలు ఉన్నాయని మరియు చాలామంది ప్రజలు రాజ్యాన్ని తిరస్కరిస్తారని యేసు స్పష్టపరచాడు.

వచనములు 24-30 మరియు 36-43లో గురుగుల ఉపమానములో, మరియు వచనములు 47-51లో వల ఉపమానములో, ఈ ఆలోచన దృఢపరచబడింది. చాలామంది రాజ్యాన్ని హత్తుకోడానికి తిరస్కరిస్తారని మరియు తుదకు నాశనం చేయబడతారని యేసు బోధించాడు. ఈ ఉపమానాలు యేసును వ్యతిరేకిస్తున్న వారికి స్పష్టమైన హెచ్చరికలు; అవిశ్వాసులు మారుమనస్సు పొందునట్లు, మరియు ఒకే సత్య రాజుకు నమ్మకమైన అనుచరులుగా అగుటకు ఇవి అవకాశం కలిగించాయి.

> **క్రీస్తు వచ్చాడు. ఆయన ప్రవచనాలు నెరవేర్చాడు; ఆయన తన రాజ్యాన్ని తెచ్చాడు. అయినను, అది దాని ముగింపు కొరకు వేచియుంది. క్రైస్తవులముగా, మనము ఆ రాజ్యములో ప్రవేశిస్తాము, కాని మనము ఎల్లప్పుడు మన ప్రాధాన్యతలను పునరుద్ధరించుకోవాలి, మనము వెంబడించవలసిన రీతిలో వెంబడించకపోతే పశ్చాత్తాపం పొందాలి, ఆయన చిత్తానికి అనుగుణంగా మన జీవితాలు ఉన్నాయనే నిశ్చయత కలిగియుండాలి, ఆయన విలువల ప్రకారంగా ఆయనతో ఏకీభవించాలి, అదే దేవుని రాజ్యము. కాబట్టి, తరచు పశ్చాత్తాపం పొంది ఒప్పుకోవలసిన అవసరత ఉంది, ప్రవక్తగా, యాజకునిగా, రాజుగా ఆయన యొద్దకు వస్తూ, ఈ లోకంలో మన కొరకైన ఆయన ప్రణాళికలను నెరవేర్చుచు ఆయన్ని అనుసరించుచు సేవించాల్సిన అవసరం ఉంది.**
>
> డా. స్టీఫెన్ వెల్లం

> దేవుని రాజ్యాన్ని వెంబడించుమని మరియు రాజ్యము కొరకు వేచియుండుమని క్రైస్తవులను మనం ప్రోత్సహించాలి. మొదట, వ్యక్తిగత పరిమాణంలో, పరలోకరాజ్య అధికారము జీవితములో మన శక్తిగా ఉంది. దేవునికి లోబడి దైవికమైన జీవితం గడపడానికి అది మనలను ప్రోత్సహిస్తుంది, తద్వారా మన జీవితాల్లో వ్యక్తపరచబడిన దేవుని అధికారం మన ఆత్మీయ జీవిత లక్ష్యమవుతుంది. రెండవది, పరలోకరాజ్యమును విమోచన చరిత్ర దృష్ట్యా మనము నేర్చుకోవాలి. అదెలా ఆరంభమౌతుందో, బయల్పరచబడుతుందో, మరియు ఆయన విమోచన ప్రణాళికను ఎలా సంపూర్తి చేస్తుందో మనము నేర్చుకొనునప్పుడు, పరలోకరాజ్య బోధనలు పాత మరియు క్రొత్త నిబంధనను ఐక్యపరచడం మనము చూస్తాము. విమోచించే మన దేవుని ఘనమైన నమూనా చిత్రమును చూచుటకు మరియు ఆయన సమగ్ర ఉద్దేశమును సులభంగా అర్థం చేసుకోడానికి అది మనకు సహాయపడుతుంది. మూడవది, పరలోకరాజ్యము సరైన బైబిలానుసారమైన ప్రపంచ-వీక్షణ కలుగజేస్తుంది, మరియు సమస్తము దేవునివని అర్థం చేసుకొనుటకు మనకు సహాయపడుతుంది. ఆయన రాజ్యము సంపూర్ణము చేయబడుతుంది, మరియు దేవుడే సంపూర్ణ రాజు గనుక ఆయన తీర్పుతీర్చి దుష్టశక్తులన్నిటిని భూమిపై తుడిచివేస్తాడు. కాబట్టి, మనం మనకొరకు ఇక జీవించము. మన పొరుగువారు, సమాజము మరియు ఈ లోక శ్రేయస్సు కొరకు శ్రద్ధ వహిస్తాము. మనకు సమీపముగా లేదా దూరంగా ఉన్న విషయాలపై మనము శ్రద్ధ చూపించాలి. మనము సమాజములోకి వెళ్లి, మన బాధ్యతగా అన్నింటిలో మార్పు తీసుకురావాలి.
>
> డా. స్టీఫెన్ చాన్, అనువాదము.

## విశ్వాసము మరియు గొప్పతనము

మత్తయి కథనంలోని నాలుగవ ప్రధాన విభాగము, విశ్వాసము మరియు గొప్పతనము, ఇది మత్తయి 13:54లో ఆరంభమై 18:35 వరకు కొనసాగుతుంది. ఆయన రాజ్యములో గొప్పతనమును పొందుకున్న యేసుకు నమ్మకమైన శిష్యునిగా ఉండడమంటే ఏమిటో ఈ విభాగం చూపిస్తుంది.

### యేసుయందు విశ్వాసమును ప్రతిఘటించుట

ఈ విభాగము యొక్క కథాభాగం 13:54-17:27 వరకు ఉంది మరియు కేవలము ఒక్క స్త్రీ తప్ప అందరు తమ సంపూర్ణ విశ్వాసము యేసునందు ఉంచిన విభిన్న మార్గాలను నివేదిస్తున్న పదమూడు భాగాలు దీనిలో ఉన్నాయి.

మొదటి రెండు భాగాలు రెండుమార్లు యేసునందు విశ్వాసము పరిపూర్ణముగా తిరస్కరించబడిన విధానముపై దృష్టి పెడుతుంది. మొదట, 13:54-58లో, నజరేతులో తన ఊరికి యేసు వచ్చినప్పుడు, ఆశ్చర్యకార్యములు జరిగించు ఆయన సామర్థ్యమును గూర్చి ఆయన పొరుగువారు వాదించలేదు. కాని

వారు ఇంకను నేరము మోపి ఆయన్ను తిరస్కరించారు. 13:58లో, నజరేతు ప్రజలు అవిశ్వాసమునుబట్టి అనేక అద్భుతాలను పొందుకోలేదని మనము చదువుతాము.

తరువాత, 14:1-12 హేరోదు మరియు బాప్తిస్మమిచ్చు యోహానులను గూర్చి మాట్లాడుతుంది. హేరోదు యోహానుకు జరిగించిన దానిని బట్టి దేవుని తీర్పుకు పాత్రుడు. దీనికంటే ఎక్కువగా, యేసు అద్భుతకార్యాల నివేదికలను హేరోదు వాదించలేదని వచనము 1 వివరిస్తుంది. బదులుగా, ఆయన సలహాదారులు హేరోదును బాధించడానికి బాప్తిస్మమిచ్చు యోహాను లేచియున్నాడని యేసును గూర్చి భావించారు.

తదుపరి మూడు భాగాలు యేసు శిష్యరికము మరియు విశ్వాసములో వారెలా ఎదగాలో అను విషయాలపై దృష్టిపెడతాయి. మత్తయి 14:13-21 యేసు ఐదు వేలమందిని తృప్తిపరచిన కథ. ఆయనను వెంబడిస్తున్న సమూహముకు భోజనము పెట్టమని యేసు అయన శిష్యులకు చెప్పాడు, కాని వచనము 15లో కొంచెము ఆహారము మాత్రమే ఉందని శిష్యులు సందేహించి ఫిర్యాదు చేశారు. కాబట్టి, ఐదు వేలమంది తినిన తరువాత పుష్కలంగా మిగులునంతగా వారి ఆహారమును గుణించి యేసు ఆయన శక్తిని రుజువు చేశాడు.

14:22-36లో, యేసు నీటిపై నడచాడు. మొదట, పేతురు దోనెదిగుట ద్వారా యేసుయందు నమ్మకము కనుపరచాడు, కాని ప్రమాదము చూచినప్పుడు పేతురు సందేహించాడు గనుక సముద్రములో మునిగిపోవుట ప్రారంభించాడు. ఆయన్ను రక్షించిన పిమ్మట, వచనము 31లో "అల్పవిశ్వాసి ఎందుకు సందేహపడితివి?" అని యేసు ప్రశ్నించాడు.

అధ్యాయము 15:1-20 యేసు మరియు పరిసయ్యులకు మధ్య వివాదమును నివేదిస్తుంది. యేసు చెప్పిన సాధారణ మాటకు వివరణ ఇవ్వమని పేతురు యేసును అడిగాడు. కాబట్టి, వచనము 16లో, "మీరును ఇంతవరకు అవివేకులైయున్నారా?" అని యేసు అసమ్మతితో సమాధానమిచ్చాడు.

15:21-28లో, ఈ ఉదంతాల్లో ఒకరు గట్టిగా యేసునందు విశ్వాసముంచిన ఘటన ఒకసారి మాత్రమే కనిపిస్తుంది — దయ్యము పట్టిన కుమార్తెతో ఒక కనాను స్త్రీ. ఇతరుల వలె కాక, ఆమెకు సహాయము చేయుమని యేసును వేడుకొంది. మరియు వచనము 28లో "అమ్మా, నీ విశ్వాసము గొప్పది!" అని ఆమోదయోగ్యముగా యేసు స్పందించాడు.

తదుపరి యేసు శిష్యుల యొక్క అల్పవిశ్వాసము వైపు తిరిగాడు మత్తయి. 15:29-39లో, నాలుగు వేలమందికి ఆహారము పెట్టుటను గూర్చి ఆయన వ్రాశాడు. వచనము 33లో, మునుపు యేసు ఐదు వేలమందికి ఆహారము పెట్టుటను చూచిన పిమ్మట కూడా సరిపడినంత ఆహారం ఎక్కడ దొరుకుతుందని శిష్యులు అడిగారు.

16:1-12లో, యేసు పరిసయ్యులు మరియు సద్దూకయ్యులుతో వాదించాడు. ఒక సమయములో, "పరిసయ్యుల పులిసిన పిండిని గూర్చి" ఆయన శిష్యులను హెచ్చరించాడు, మరియు వారు తమతో పాటుగా రొట్టెలు తీసుకొనిరానందున ఆయన కోపపడెనని వారు తలంచారు. అయితే యేసు తాను వేలమందికి రొట్టెలు పంచిన సందర్భాలను వారికి జ్ఞాపకము చేశాడు, మరియు వచనము 8లో ఆయన తన శిష్యులను "అల్ప విశ్వాసులారా" అని పిలచాడు.

దీని తరువాత, సన్నిహిత సంబంధిత ఉదంతాలను మనము చూస్తాము. ఒక ప్రక్క, 16:13-20లో, పేతురు యొక్క ప్రసిద్ధమైన విశ్వాసపు ఒప్పుకోలు ఉంది. 16:16లో, "నీవు సజీవుడగు దేవుని

కుమారుడవైన క్రీస్తువని" యేసును గూర్చి పేతురు ఒప్పుకున్నాడు. ఆయన యొక్క విశ్వాసమును బట్టి యేసు పేతురును ఘనపరచి ఆశీర్వదించాడు.

కాని మరో ప్రక్క, 16:21-27లో, యేసు పేతురును బలంగా గద్దించాడు. శ్రమపడి మరణించడానికి ఆయన యెరూషలేముకు వెళ్తున్నానని యేసు ఆయన శిష్యులకు చెప్పడం ఆరంభించాడు. పేతురు అభ్యంతరం తెలిపినప్పుడు, వచనము 23లో యేసు కఠినంగా సమాధానమిచ్చాడు: "సాతానా, నా వెనుకకు పొమ్ము." పేతురు దేవునివలె గాక మనుష్యుల వలె ఆలోచించెనని యేసు వివరించాడు.

ఈ గద్దింపు తరువాత, 17:1-13లో యేసు యొక్క రూపాంతరమును మనము చూస్తాము. శిష్యులు యేసును తన మహిమలో చూచినప్పుడు, స్థానములో పర్ణశాల నిర్మించాలని వారు ఆశించారు. అయితే వచనము 12లో, కేవలము ఆయన మరణించి పునరుత్థానుడైన తరువాతనే ఆయన యొక్క నిజమైన మహిమ కనబడుతుందని యేసు వారికి జ్ఞాపకం చేశాడు.

17:14-23లో, దయ్యము పట్టిన యువకుని గూర్చి మనము చదువుతాము. యేసు శిష్యులు ప్రయత్నించారు కాని దయ్యాలను వెళ్లగొట్టుటలో విఫలమయ్యారు. యేసు తానే స్వయంగా దానిని చేసిన తరువాత వచనము 20లో ఇలా చెప్పాడు, "మీకు అల్ప విశ్వాసము ఉంది."

చివరిగా, 17:24-27లో, సుంకరులు యేసు శిష్యుల యొద్దకు వచ్చి యేసు దేవాలయపు పన్ను చెల్లించాడా అని అడిగారు. యేసు చెల్లించాడని, బహుశా భయముతో, పేతురు వెంటనే సమాధానమిచ్చాడు. అటుతరువాత పేతురు ధనము కొరకు యేసు యొద్దకు వచ్చాడు, మరియు యేసు ఆశ్చర్యకార్యము ద్వారా దానిని ఇచ్చి కంగారుపడవలసిన అవసరత లేదని పేతురుకు వివరించాడు.

యేసును తిరస్కరించిన వారిని గూర్చి మరియు విశ్వాసియైన స్త్రీని గూర్చి మత్తయి తెలియజేశాడు, కాని శిష్యులు ఆయనయందు విశ్వాసముంచుటలో ఎదగాలను విషయముపై ఆయన ప్రధానముగా దృష్టి పెట్టాడు.

మరొకసారి, 18:1-35లో యేసు ఉపదేశముతో మత్తయి ఆయన కథనమును కొనసాగించాడు. దేవుని కుటుంబములో నిజమైన గొప్పతనమును గూర్చి, దేవుని రాజ్యము యొక్క సహోదరి సహోదరుల మధ్య విధేయత పరిచర్య ద్వారా వచ్చు గొప్పతనమును గూర్చి ఈ ఉపదేశము ఉద్ఘాటిస్తుంది.

## రాజ్య కుటుంబములో గొప్పతనము

మునుపటి అధ్యాయములోని చివరి భాగంలో, యేసు తన అనుచరులను గూర్చి రాజైన దేవుని కుమారులని మాట్లాడాడు. ఈ గుర్తింపు తన సువార్తలోని ఈ భాగమును ఒక ముఖ్యమైన ప్రశ్నతో ఆరంభించునట్లు మత్తయిను నడిపించింది. మత్తయి 18:1లో మనము చదివినట్లుగా:

> పరలోక రాజ్యములో ఎవడు గొప్పవాడు? (మత్తయి 18:1).

ఉదాహరణలతో మరియు ఉపమానాలతో హెచ్చరికలను కలుపుతూ నాలుగు భాగాలుగా యేసు ఈ ప్రశ్నకు సమాధానం చెప్పాడు. మొదట, 18:2-4లో, చిన్నపిల్లల వలె విధేయులుగా జీవించాలని యేసు తన శిష్యులను ప్రోత్సహించాడు.

ఆయన శత్రువుల నుండి పెరుగుతున్న వ్యతిరేకత వెలుగులో, దేవుని బిడ్డలుగా పరలోకరాజ్యములో శిష్యులు ఎలా జీవించాలో యేసు బోధించాడు. రాజ్యము యొక్క భవిష్య సంపూర్ణత



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఇంకను రాలేదని ఆయనకు తెలుసు. శత్రువులు మరియు పాపముకు వ్యతిరేకంగా ఉన్న పోరాటాలు దేవుని పిల్లల జీవితంలో భాగంగా ఉంటాయని ఆయనకు తెలుసు.

మరియు వచనములు 5-14లో, తమ పరలోకపు తండ్రి నశించిన గొర్రెలపై ఎలా శ్రద్ధ చూపించాడో ఆ విధంగానే బలహీనులపై శ్రద్ధ చూపించాలని ఆయన వారికి బోధించాడు. మత్తయి 18:10, 14లో యేసు చెప్పిన మాటలను వినండి:

> ఈ చిన్నవారిలో ఒకనినైనను తృణీకరింపకుండ చూచుకొనుడి… ఈ చిన్నవారిలో ఒకడైనను నశించుట పరలోకమందున్న మీ తండ్రి చిత్తముకాదు (మత్తయి. 18:10, 14).

యేసు ఈ ఆలోచనను మత్తయి 18:15-20లో నిర్మించాడు, పాపము వారి బంధాలకు భంగం కలిగించినను ఆయన అనుచరులు దేవుని కుటుంబ సభ్యులవలె ఒకరిపైనొకరు శ్రద్ధ చూపించుకోవాలని ఆయన కోరాడు. మరియు వచనములు 21-35లో, పరలోకపు తండ్రి వారిని క్షమించిన రీతిగానే వారు కూడా పాపము చేసిన “సహోదరుని” క్షమించాలని ఆయన గట్టిగా కోరాడు.

ఎందుకంటే భూమిపై ఆయన రాజ్యమును అభివృద్ధి చేయడానికి దేవుడు అనేకమైన అద్భుతకార్యాలు కొనసాగిస్తున్నాడు గనుక మన దినములలో కూడా దేవుని మహిమ ఎదుగుతూనే ఉంది. అయితే యేసు దినములలో వలెనే, దేవుని యెడల ప్రతిఘటన అలాగే పెరుగుతుందని దీని అర్థం. కష్టాలు మరియు శోధనల పోరాటాల్లో మనకు సహాయము చేయుటకై అనేక విలువైన బహుమానములను దేవుడు మనకు ఇచ్చినందుకు, వందనాలు. ఈ బహుమానాల్లో సహనము మరియు సమాధానం, మరియు మనతో ఆయన ప్రసన్నత కూడా ఉన్నాయి. మరియు అత్యంత ప్రత్యేకమైన బహుమతుల్లో ఒకటి మన తండ్రిగా దేవునితో మనకున్న సంబంధము. దేవుడు మన యెడల శ్రద్ధ చూపుతాడు మరియు మనలను రక్షిస్తాడు, ఆయన మన బలహీనతను అర్థం చేసుకొని సానుభూతి చూపుతాడు. మనకు పరిచారము చేసి మనలను ప్రేమించే మానవ కుటుంబమును ఆయన మనకు అనుగ్రహిస్తాడు – సంఘము, దేవుని కుటుంబములో మన సహోదరులు మరియు సహోదరీలు ఉన్నారు.

## ప్రస్తుత వ్యతిరేకత మరియు భవిష్యత్తు విజయము

మత్తయి సువార్తలోని ఐదవ ప్రధాన భాగము యొక్క అంశము ఏమనగా పరలోకరాజ్యము మరియు దాని భవిష్యత్తు విజయము యెడల ప్రస్తుత వ్యతిరేకత. ఈ కథనము 19:1-22:46 వరకు ఉంది మరియు ఈ సమయములో యేసు ఆయన జీవితంలో ఏ విధముగా గొప్ప వ్యతిరేకతను ఎదుర్కొన్నాడో చూపిస్తుంది.

### తీవ్రమైన వ్యతిరేకత

యేసు ఉద్యమమును ఆధారము చేసుకొని ఈ అధ్యాయాలు మూడు ప్రధాన భాగాలుగా విభజించబడతాయి. 19:1-20:16లో, యూదయలో యేసు వ్యతిరేకత ఎదుర్కొన్నాడు. అక్కడ ఆయన

పరిసయ్యులతో చర్చించాడు మరియు పరిత్యాగపు ప్రశ్నను గూర్చి చర్చించాడు. ధనము మరియు అధికారమును అపార్థం చేసుకొనుట ద్వారా వచ్చిన వ్యతిరేకతను కూడా ఆయన చర్చించాడు.

సువార్త ఆరంభములో, యేసు మరియు యూదా నాయకులకు మధ్య ఉద్రిక్తతల ఆరంభ దశను మత్తయి తెలియజేశాడు. ఈ భాగములో, పరిపూర్ణ వ్యతిరేకత అభివృద్ధి చెందినది అని ఆయన చెప్పాడు. ఉదాహరణకు, మత్తయి 19:3-9; 21:16, 23; మరియు 22:15-40లో వలె, యేసును పట్టుకొనాలను ఉద్దేశముతో పరిసయ్యులు కొన్నిసార్లు ప్రశ్నించారు.

ఒక ఉదాహరణగా, మత్తయి 22:15లో మత్తయి నివేదించిన దానిని వినండి:

> అప్పుడు పరిసయ్యులు వెళ్లి, మాటలలో ఆయనను చిక్కుపరచవలెనని ఆలోచన చేశారు (మత్తయి 22:15).

అదే సమయములో, యేసు కొన్నిసార్లు యూదు నాయకులను సవాలు చేశాడు. దీనిని మనము మత్తయి 21:28-22:15లో, ఇద్దరు కుమారులు, కాపులవారు, మరియు వివాహ విందు ఉపమానాల్లో చూడవచ్చు.

అయితే సంఘర్షణ ఎల్లప్పుడు మాటల ద్వారా మాత్రమే కాదు. మత్తయి 21:12-16లో, యేసు క్రయవిక్రయములు చేయువారి బల్లలను గువ్వలమ్మువారి పీఠములను పడద్రోసినట్లుగా కొన్నిసార్లు అది మరింత నేరుగా మరియు బలవంతంగా ఉండేది. 23:13-35లో ఆయన పలికిన నాశనపు వచనాలు ప్రత్యేకముగా ఎత్తి పొడుస్తున్నాయి.

మత్తయి 23:15లో యేసు వారిని ఎలా గద్దించాడో వినండి:

> "అయ్యో, వేషధారులైన శాస్త్రులారా, పరిసయ్యులారా, ఒకని మీ మతములో కలుపుకొనుటకు మీరు సముద్రమును భూమిని చుట్టివచ్చెదరు; అతడు కలిసినప్పుడు అతని మీకంటె రెండంతలు నరకపాత్రునిగా చేయుదురు" (మత్తయి 23:15).

వాస్తవానికి, ఈ అధ్యాయములో యేసు మరియు యూదు నాయకులు మాత్రమే పాత్రలు కాదు. 21:1-11లో విజయోత్సవ ప్రవేశ సందర్భము వంటి సందర్భాల్లో జనసమూహములు యేసును గౌరవించిన విధానాన్ని బట్టి యూదా నాయకుల విరోధం అధికమయ్యింది.

ఈ భాగమంతటిలోను ఈ దృక్పథమును దృష్టిలో ఉంచుకొనుమని యేసు తన శిష్యులను ప్రోత్సహించాడు. మత్తయి 19:27-30లో, ఒక దినమందు వారు ఆయనతో కూడా మహిమలో కూర్చుందురని ఆయన వాగ్దానం చేశాడు. అయితే 20:17-19లో, ఆ మహిమకరమైన దినములు ఆయన సొంత శ్రమా మరణము తరువాతనే వస్తుందని వారిని హెచ్చరించాడు.

అంతేకాక, శ్రమా జీవితము తరువాతనే ఆయన శిష్యులు మహిమలో చేరుతారని యేసు చెప్పాడు. ఈ మూడవ బిందువును యేసు వివిధ సమయాల్లో చెప్పాడు. మత్తయి 19:30లో, యేసు ఇలా చెప్పాడు:

> మొదటివారు అనేకులు కడపటివారగుదురు, కడపటివారు మొదటివారగుదురు (మత్తయి 19:30).

తదుపరి మత్తయి 20:16లో ఆయన ఇలా చెప్పాడు:

ఈ ప్రకారమే కడపటివారు మొదటి వారగుదురు, మొదటివారు కడపటివారగుదురు (మత్తయి 20:16).

మరియు దీనిని మత్తయి 20:26-28లో ఆయన ఈ విధంగా చెప్తూ పునరావృతం చేశాడు:

> మీలో ఎవడు గొప్పవాడై యుండగోరునో వాడు మీ పరిచారకుడై యుండవలెను; మీలో ఎవడు ముఖ్యుడై యుండగోరునో వాడు మీ దాసుడై యుండవలెను. ఆలాగే మనుష్యకుమారుడు పరిచారము చేయించు కొనుటకు రాలేదు గాని పరిచారము చేయుటకును అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము నిచ్చుటకును వచ్చెనని చెప్పెను (మత్తయి 20:26-28).

యేసు యొక్క రాజ్యము విచిత్రంగా కనిపిస్తుంది. ఆయన అనుచరులు శ్రమ పొందుతారు, మరియు ఇశ్రాయేలు రాజు తానే స్వయంగా ఇశ్రాయేలీయుల ద్వారా చంపబడతాడు. స్పష్టంగా విజయానికి ముందు ఓటమి వస్తుంది.

20:17-34లో యేసు యెరూషలేము వెళ్లునప్పుడు కలిగిన తీవ్రమైన వ్యతిరేకత గూర్చి తరువాత భాగము సూచిస్తుంది. శ్రమపొంది మరణించుటకు ఆయన యెరూషలేము వెళ్తున్నానని యేసు స్పష్టంగా చెప్పాడు. రాజ్యము తన ఇద్దరు కుమారులకు అధికారము కల్పించుమని అడిగిన ఇద్దరు శిష్యుల తల్లి వద్ద నుండియే ఆయన వ్యతిరేకతను ఎదుర్కొన్నాడు. తదుపరి, విజయోత్సవ ప్రవేశములో ఆయన పాత నిబంధన ప్రవచనమును నెరవేర్చుచుండగా యేసు జనసమూహము ద్వారా యెరూషలేములోకి ఆహ్వానించబడినాడు.

21:12-22:46లో, తరువాత భాగములో, యేసు యెరూషలేము లోపల మరియు బయట మరియు దేవాలయములో తిరుగిచున్నప్పుడు వ్యతిరేకతను ఎదుర్కొన్నాడు. ఆయన క్రయవిక్రయదారులను వెళ్లగొట్టి, రానున్న దేవుని తీర్పును గూర్చి హెచ్చరించే ఉపమానాలను చెప్పాడు. అంతేకాక, యేసు మరియు మత నాయకులు కైసరుకు చెల్లించవలసిన పన్నులు, మృతుల పునరుత్థానం, గొప్ప ఆజ్ఞ మరియు మెస్సీయ ఎవరి కుమారుడు అను ప్రశ్నను గూర్చి వేదాంతపరముగా వివాదించాడు.

కాని యేసు ఆయన వ్యతిరేకస్తులతో చాలా మంచిగా వ్యవారించాడు గనుకనే మత్తయి 22:46లో మనము ఈ మాటలు చదువుతాము.

> ఎవడును మారుమాట చెప్పలేకపోయెను. మరియు ఆ దినమునుండి ఎవడును ఆయనను ఒక ప్రశ్నయు అడుగ తెగింపలేదు (మత్తయి 22:46).

పరలోకరాజ్యము యెడల తీవ్ర వ్యతిరేకతపై మత్తయి కథనమును పరిశీలన చేసిన పిమ్మట, దానితో పాటుగా ఉన్న ఉపదేశమును ఇప్పుడు మనము చూద్దాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## భవిష్యత్తు విజయము

ఈ భాగము మత్తయి 23:1-25:46 వరకు విస్తరించింది. ఈ ఉపదేశములో, యేసు పరలోకరాజ్యము యొక్క భవిష్యత్తు విజయమును వివరించాడు.

ఈ విభాగము మత్తయి 23:1-38లో యేసు వ్యతిరేకస్తులకు వ్యతిరేకముగా ప్రకటించిన ఏడు శాప వచనాలతో ఆరంభమౌతుంది. ఈ ఉపదేశము ప్రత్యేకముగా పరిసయ్యులను, వారి అబద్ధ బోధలను, దేవుని ప్రజలపై వారి దూషణను, మరియు వారి వేషధారణను దృష్టించుతుంది.

ఈ ఉపదేశము చివర్లో, మత్తయి 23:37-38లో ఈ విధముగా యెరూషలేమును గూర్చి ఆయన భావనను సంగ్రహపరచాడు.

> యెరూషలేమా, యెరూషలేమా, ప్రవక్తలను చంపుచును నీ యొద్దకు పంపబడినవారిని రాళ్లతో కొట్టుచును ఉండు దానా, కోడి తన పిల్లలను రెక్కలక్రింది కేలాగు చేర్చుకొనునో ఆలాగే నేనును నీ పిల్లలను ఎన్నోమారులు చేర్చు కొనవలెనని యుంటిని గాని మీరు ఒల్లకపోతిరి. ఇదిగో మీ యిల్లు మీకు విడువబడియున్నది (మత్తయి 23:37-38).

యేసు ఉపదేశము యొక్క తరువాత భాగము చాలాసార్లు ఒలీవ ఉపదేశము అని పిలువబడుతుంది మరియు ఇది మత్తయి 24:1-25:46లో కనబడుతుంది. ఇది తరచు ఒలీవ ఉపదేశము అని పిలువబడుతుంది, ఎందుకంటే యేసు తన శిష్యులతో ఈ మాటలను ఒలీవల కొండమీద చెప్పాడు.

ఒలీవ ఉపదేశము మూడు ప్రాథమిక భాగాలుగా విభాగించబడుతుంది: 24:4-28లో, పరలోకరాజ్యము భూలోకముకు వచ్చినది కాని సంపూర్ణముగా ప్రత్యక్షపరచబడలేదను ఈ వింత యుగపు ఆవిర్భవ వేదనను యేసు వివరించాడు.

24:29-31లో, రాజ్య సంపూర్ణత, మనుష్యకుమారుడు మేఘారూఢుడై వచ్చుట, మరియు పరలోకరాజ్యము గొప్ప శక్తి మరియు మహిమతో వచ్చుటను గూర్చి అయన మాట్లాడాడు.

తదుపరి 24:32-25:46లో, రానున్న మహిమ దినము కొరకై వేచియుండమని యేసు ఆయన ప్రజలను హెచ్చరించాడు, ఎందుకంటే ఆ దినము ఎప్పుడు వచ్చునో ఎవరూ ఎరుగరు.

> మంచిది, యేసు తిరిగి వచ్చు విషయమును గూర్చి, మనము చెప్పవలసిన దానికంటే అధికంగా ఏ సమయమును కూడా నొక్కి చెప్పడానికి ప్రయత్నించకూడదని ఆయన ఉద్దేశపూర్వకంగా చెప్పాడు. ఏ దినమున ఏ గడియన ఆయన వచ్చునో ఎవరికి తెలియదని ఆయన చెప్పాడు. ఆయన మానవ స్వభావంలో ఆయన వచ్చు దినము ఆయనకు కూడా తెలియదు. కాబట్టి, మనము దానిని అలోచంచవచ్చు మరియు ఊహించవచ్చు అనుకోవడం యేసును తిరస్కరించడమే. అయితే మనము ఊహించకూడదని అది చెప్పడం లేదుగాని, ముందుకు చూడాలి, ఆయన రాకడ సమీపముగా ఉన్న విషయమును తెలియజేయు సూచనల కొరకు చూడాలి. క్రొత్త నిబంధన గ్రంథములో క్రీస్తు రెండవ రాకడను గూర్చి చెప్పుటకు ముఖ్య ఉద్దేశమేదనగా ప్రధమంగా మనలను



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> స్థిరబుద్ధులను చేయుట, ప్రోత్సహించుట, నిరీక్షణ కలుగజేయుట, పరిశుద్ధ జీవితములో నడిపించుట, మరియు క్రీస్తు రాకడను అపేక్షించునట్లు చేయుట. మరియు ఖచ్చితమైన సమయం మనకు తెలియనప్పటికీ, ఆయన ఏ సమయములోనైనా వస్తాడని మనము సిద్ధముగా ఉండాలి, తద్వారా మనము ఆయనను అనందంగా మరియు ఆతురతగా ఎదుర్కొనవచ్చు.

డా. కే. ఎరిక్ థోయెన్స్

> ఆయన తిరిగివస్తాడని మనకు పూర్తి నమ్మకం ఉంది. ఆయన మరలా వస్తున్నాడని మనకు పూర్తి నమ్మకం ఉండాలి, మరియు ఆయన ఆరంభించిన వాటిని ముగిస్తాడు. మనము నమ్మకముగా ఉండాలి. అపొస్తలుల కార్యములు 1లో వలె యేసు వెళ్లుచున్న సందర్భమును చూచి, వారు ఆకాశమువైపు తేరి చూచుచున్నప్పుడు, "మీరెందుకు నిలిచి ఆకాశమువైపు చూచుచున్నారు? భూదిగంతముల వరకు సువార్తను తీసుకువెళ్లే పనిలో మీరు ఉండాలి" అని దూత చెప్పినట్లుగా మాత్రమే మనము దీనిని చూడకూడదు. ఆయన తిరిగివస్తాడు, కాని గొప్ప ఆజ్ఞను పాటించుటలో మనము నిమగ్నులమై ఉండాలి. రాజు వచ్చాడను ప్రకటనను రాజ్యాలకు ప్రకటించుచు మన రాజు పరిచర్యలో మనము నిమగ్నులమై ఉండాలి. ఆయన మరల వస్తున్నాడు. మారుమనస్సు పొంది సువార్తను నమ్ముడి. ఆ రాజ్యములో ప్రవేశించి యేసుక్రీస్తునందు విశ్వాసముంచిన వారిని శిష్యులనుగా చేసి దేవుని మహిమార్థమై ఆయనకు అనుగుణంగా జీవించునట్లు వారిని ప్రోత్సహించాలి. ఆయన రాకడ కొరకు వేచి చూస్తూ, "ప్రభువైన యేసూ, రమ్ము" అని ప్రతి యుగములో సంఘముతో పాటు చెప్పుచూ జీవితములోని ప్రతి కోణములో దేవుని మహిమ కొరకు జీవించాలి.

డా. స్టీఫెన్ వెల్లం

ఆయన సువార్త యొక్క ఐదవ ప్రధాన భాగములో, యూదు నాయకులు యేసును తిరస్కరించారు మరియు ఆయనను చంపడానికి ప్రణాళిక కలిగియున్నారని మత్తయి నివేదించాడు. అయితే ప్రపంచములోని ప్రణాళికలన్నియు రానున్న రాజ్య విజయమును ఆపలేవని యేసు స్పష్టపరచాడు. ఆయన సరైనవాడని చరిత్ర రుజువు చేస్తుంది. యూదు నాయకులు ఆయనను చంపారు. కాని ఆయన రాజ్యము యుగాల తరబడి అభివృద్ధి చెందుతూనే ఉంది. మరియు మరొక దినమున, చివరి భాగము కూడా సరియైనదని చరిత్ర రుజువు చేస్తుంది. యేసు శక్తి మరియు గొప్ప మహిమతో ఆయన రాజ్యమును సంపూర్ణముగా తీసుకురావడానికి, మరియు నమ్మకమైన వారిని రాజ్యపు ఆశీర్వాదములతో ఆశీర్వదించడానికి మరల వస్తాడు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## యేసు పరిచర్య ముగింపు

మత్తయి సువార్త ముగింపు కథనము మత్తయి 26:1-28:20 వరకు విస్తరించింది. ఇక్కడ, ఆయన అప్పగించబడుట, సిలువ, మరియు పునరుత్థానములో మెస్సీయ రాజుగా యేసు యొక్క పరిచర్య ముగింపును మత్తయి వివరించాడు.

మత్తయి సువార్త ముగింపును మనము విశదపరచుచుండగా, మత్తయి రాజ్య దృష్టిని కలిగియున్న మూడు అంశాలను మనము దృష్టించుదము: వివాదము, శిష్యరికము, మరియు విజయమను అంశములు. మొదటిగా వివాదము అను అంశమును చూద్దాము.

### వివాదము

వాస్తవానికి యేసు తీసుకువచ్చిన రాజ్యం యూదులు ఆశించిన విధానానికి చాలా భిన్నంగా ఉంది మరియు ఇది వారిని యేసుతో మరియు ఆయన రాజ్యముతో ప్రత్యక్ష వివాదములోనికి నడిపించింది. మనము చూచినట్లుగా, ఈ వివాదము మత్తయి సువార్త అంతటా తీవ్రంగా ఉంది, కాని కథనము ముగింపులో ముగింపుకు వస్తుంది. ఉదాహరణకు, దీనిని మనము 26:3-4లో యేసును పట్టుకొనే ప్రణాళికలో; 26:14-16, వచనము 47, వచనములు 57-68లో ఆయనను పట్టుకొనుట మరియు తీర్పులో; మరియు 27:20-25లో సిలువవేయుమని వారు వేసే కేకలలో చూస్తాము. మరియు యేసు సిలువకు యూదులే బాధ్యులుగా ఉన్నప్పుడు ఇది స్పష్టంగా కనిపిస్తుంది. మత్తయి 27:25లో మత్తయి నివేదనను వినండి:

> "అందుకు ప్రజలందరు వాని రక్తము మా మీదను మా పిల్లలమీదను ఉండుగాకనిరి" (మత్తయి 27:25).

యేసు సిలువపై శ్రమనొందుచున్నప్పుడు, యూదులు ఆయనను అవహేళన చేశారు, యూదుల రాజుగా ఆయన ప్రకటనను అపహాస్యం చేశారు. మత్తయి 27:41-42లో మనము చదివినట్లుగా:

> ఆలాగే శాస్త్రులును పెద్దలును ప్రధానయాజకులును కూడ ఆయనను అపహసించుచు "వీడు ఇతరులను రక్షించెను," "తన్ను తానే రక్షించుకొనలేడు; ఇశ్రాయేలు రాజుగదా!!" (మత్తయి 27:41-42).

హాస్యాస్పదంగా, యేసు దైవ దూషకుడు మరియు సింహాసనాన్ని ఆశించే మోసగాడు అని యూదులు వ్యతిరేకించారు, అయితే వాస్తవానికి వారిని రక్షించు శక్తిగల రాజును తిరస్కరిస్తున్నారు.

వివాదము అను అంశముతో పాటుగా, మత్తయి ముగింపులో శిష్యరికము అను అంశము కూడా రాజ్యపు ఉద్ఘాటనను ఎత్తి చూపుతుంది.

### శిష్యరికము

ప్రత్యేకముగా, శ్రమానుభవముగల మెస్సీయను వెంబడించుట ఎంత కష్టమో మత్తయి ఉద్ఘాటించాడు. యేసు పరిచర్యలోని ఈ సంక్లిష్ట క్షణంలో యేసు శిష్యుల వైఫల్యాలను నివేదించుట ద్వారా ఆయన దీనిని నొక్కి చెప్పాడు. మత్తయి 26:14-16లో మరియు 47-50 వచనాల్లో యూదా ఆయనకు

ద్రోహం చేశాడు, మరియు మత్తయి 27:3-10లో ఈ వైఫల్యమును బట్టి అతడు ఆత్మహత్య చేసుకున్నాడు. 26:36-46లో గెత్సేమనేలో, పేతురు, యాకోబు, మరియు యోహాను ఆయనతో కూడా కనిపెట్టుటలో విఫలమయ్యారు. 26:69-75లో యేసు ఎవరో తెలియదని పేతురు పదే పదే బొంకాడు. చివరిగా, 26:56లో యేసు శిష్యులందరు ఆయనను విడచిపెట్టారు.

వాస్తవమేమిటంటే యేసును వెంబడించడం చాలా కష్టం. శ్రమనొందుచున్న మరియు శ్రమపొందాలని మనలను పిలచిన మెస్సీయ రాజును మనము నమ్ముతాము. మనము ఆయనకు నమ్మకస్తులముగా ఉంటె, సంభావ్యత ఏమనగా మనము కష్టాలను మరియు శ్రమలను కూడా అనుభవిస్తాము, మరియు పడిపోవుటకు శోధించబడతాము. పరలోకరాజ్యము దాని సంపూర్ణతతో ఇంకా రాలేదు. కాబట్టి, క్రైస్తవ జీవితంలో అనేక అంశాలు ఇప్పటికీ ఉండవలసిన రీతిలో ఉండుట లేదు.

వివాదాలు మరియు శిష్యరికము అను అంశాలను పరిశీలించాము గనుక, ఇప్పుడు రాజ్యపు విజయము అను అంశమును పరిశీలించుటకు సిద్ధముగా ఉన్నాము.

## విజయము

మెస్సీయ రాజు ఆయన ప్రజల శత్రువులందరిని, మరణమును సైతం జయించాడనుటకు రుజువుగా ఉన్న యేసు పునరుత్థానములో విజయము అను అంశము కనిపిస్తుంది. ఆరోహణముకు ముందు యేసు చివరి మాటల్లో కూడా విజయము అను అంశమును మనము చూస్తాము. మత్తయి సువార్తలో నివేదించబడిన యేసు చివరి మాటలు మత్తయి 28:18-20లో కనిపిస్తాయి, మరియు అవి సాధారణంగా గొప్ప ఆజ్ఞగా పిలువబడతాయి. ఆయన లేనప్పుడు పరిచర్య జరిగించుటకు వారిని అభిషేకించుచు ప్రభువు ఆయన శిష్యులకు ఇచ్చిన చివరి హెచ్చరికలు అవి. ఈ హెచ్చరికలు క్రీస్తు సర్వరాజ్య అధికారమును ప్రకటించుటతో ఆరంభమౌతాయి. మత్తయి 28:18లో యేసు ప్రకటన వినండి.

> పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధి కారము ఇయ్యబడియున్నది (మత్తయి 28:18).

> సమస్త అధికారమును, సమస్త శక్తిని న్యాయపరంగా కలిగియున్నవాడు యేసు ఒక్కడే. మరియు, ఆయన శక్తి విధ్వంసకమైనది కాదు ఎందుకంటే అది శక్తి మరియు ప్రేమయైయున్నది. ప్రేమ చేత ప్రేరేపించబడిన శక్తి. ప్రేమ చేత నడిపించబడిన శక్తి. చూడండి, కేవలం ప్రేమ ఉంటే, నీకు మంచి భావము ఉన్నట్లే, కాని నీవు నిస్సహాయుడవు, ఎందుకంటే దేనినైన మార్చగల శక్తి నీకు లేదు. ప్రేమ లేకుండా శక్తి ఉంటే, నీవు నాశనము చేస్తావు, చంపుతావు, ద్వేషిస్తావు. ప్రేమను మరియు శక్తిని దగ్గరకు తెచ్చేది దైవ జ్ఞానము. "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను గనుక ఆయన కుమారుడిని అనుగ్రహించెను." సర్వ శక్తిని చట్టబద్ధముగా కలిగియున్నవాడు కేవలము ఆయనే ఎందుకంటే ఈ భూగ్రహముపై నడచి, ఎన్నడు పాపము చేయని, అబద్ధమాడని, మోసము చేయని వ్యక్తి ఆయన ఒక్కడే. చంపబడి, మరణించి, సమాధి చేయబడి, తిరిగి లేచినవాడు కూడా ఆయన ఒక్కడే. కాబట్టి, ఆయన పునరుత్థానుడైన ప్రభువు. ఇది మానవ చరిత్రలో నూతన



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> యుగ ఆరంభము. ఆయన రాజ్యాలకు నిరీక్షణ తెస్తున్నాడు. కాబట్టి దేవుని రాజ్యము అత్యధిక శక్తివంతమైన మార్గములో పనిచేస్తుంది, మరియు "గొప్ప పునాది" అని నేను పిలచే దాని మీదనే ప్రపంచ సువార్త పని మరియు దేశ ప్రజలను శిష్యులనుగా చేయు పని ఆధారపడియుంది. ఒక గొప్ప పునాది లేకుండా గొప్ప ఆజ్ఞ ఉండదు. తదుపరి ఆయన దానిని "ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నాను" అను గొప్ప ఆజ్ఞతో ముగించాడు. కాబట్టి ప్రభువైన యేసు, రాజైన యేసు, సర్వాధికారము కలిగిన పాలకుడు గనుక మనము వెళ్తాము, శిష్యులను చేస్తాము, బోధిస్తాము, శక్తితో ఆయన పాలనను మనము ప్రకటిస్తాము.
>
> డా. పీటర్ కుజ్మిక్

సర్వాధికారము కేవలము జయించిన రాజుకు చెందుతుంది. యూదులు ఆయనను తిరస్కరించారు; రోమీయులు ఆయనను సిలువ వేశారు; మరియు వారందరూ ఆయనను అవహేళన చేశారు. సమాధి ఆయనను ఉంచుకోలేకపోయింది, మరియు పునరుత్థానము మెస్సీయ రాజు యొక్క గొప్ప విజయమయ్యింది. ఆయన ద్వారా, పరలోకరాజ్యము భూమిమీదికి వచ్చింది. మరియు అది మత్తయి సువార్త యొక్క సువర్తమానము.

ఇప్పుడు మనము మత్తయి సువార్త యొక్క నేపథ్యమును అన్వేషించాము, మరియు అదే విధముగా దాని ఆకృతి మరియు విషయ సూచికను కూడా అన్వేషించాము గనుక మత్తయి ఉద్ఘాటించిన కొన్ని ముఖ్య అంశాలను గమనించడానికి సిద్ధముగా ఉన్నాము.

## ముఖ్య అంశాలు

పాఠములోని ఈ భాగములో, మత్తయి తన సువార్తయంతటిలో ఉద్ఘాటించిన ప్రాముఖ్యమైన రెండు అంశాలను దృష్టించుదాము: యేసు రాజ్యము మరియు సువార్త యొక్క పాత నిబంధన వారసత్వము, మరియు యేసు ఎవరికొరకైతే రాజ్యమును తెచ్చాడో ఆ దేవుని ప్రజలు.

యేసు రాజ్యము మరియు సువార్త యొక్క పాత నిబంధన వారసత్వముపై మత్తయి ఉద్ఘాటనతో ఆరంభించుదము.

### పాత నిబంధన వారసత్వము

> మత్తయి సువార్త వాస్తవానికి పాత నిబంధన యేసు రాకడను నిరీక్షించుట ఎంత ప్రాముఖ్యమో తెలియజేయు మనోహరమైన కథనముగా ఉంది. యేసు తెరపైకి వస్తున్నాడు, మరియు ఆయన ఇశ్రాయేలు అవతారము. ఆయన ఐగుప్తుకు

> వెళ్తున్నాడు. ఆయన అరణ్యములోకి బలవంతముగా పంపించబడి, శోధించబడ్డాడు. ఆయన కొండమీదికి వెళ్లి ధర్మశాస్త్రమునివ్వడం ఆరంభించాడు. రెండవ మోషే, లేదా ఇశ్రాయేలు అవతారం వంటి ఈ చిత్రాలన్నీ, పాత నిబంధన గ్రంథములో వాటి మూల ఆధారము కలిగియున్నాయి. ఎందుకంటే ఇశ్రాయేలు పిలువబడినప్పుడు, దేవునిచే ఇశ్రాయేలు ఎన్నుకొనబడినప్పుడు, దాని ఎన్నికపొందిన విధానం, కేవలము ఆనందించవలసిన విషయం మాత్రమే కాదు. అది నెరవేర్చవలసిన బాధ్యత, రాజ్యములకు ఆశీర్వాదముగా ఉండుట. అయినను, ఇశ్రాయేలు యొక్క సుదీర్ఘ మరియు నాటకీయ పాప చరిత్రవలన, దేని కొరకైతే తనకు తానుగా లేదా రాజ్యాల కొరకు అది పిలువబడిందో దానిని నెరవేర్చలేకపోయింది. కాబట్టి, ఇక్కడ యేసు దేవుని కుమారునిగా, ఇశ్రాయేలు అవతారముగా, తెరపై కనిపిస్తున్నాడు, మరియు ఇశ్రాయేలు తనకుతానుగా లేదా రాజ్యాల కొరకు ఏమి కాలేకపోయిందో ఆయన దాని చేశాడు. మరియు యేసును గూర్చి ఈ వచనము లేదా ఆ వచనములో చదివేదానికంటే పాత నిబంధన ఆయనను ఏ విధముగా నిరీక్షించినదో నాణ్యమైన మరియు లోతైన వివరణను ఇది మనకిస్తుందని నా ఆలోచన. ఇది ఇశ్రాయేలు సంపూర్ణ చరిత్ర. ఇది ఇశ్రాయేలు నియామకం. ఇది యేసు రాకడను నిరీక్షించుటలో ఇశ్రాయేలు అంతా చవిచూసిన వైఫల్యం, మరియు మత్తయి దీనిని ప్రత్యేకముగా మొదటి ఐదు లేదా ఆరు అధ్యాయములలో ఎత్తి చూపాడు.
>
> డా. మార్క్ గిగ్నిల్లియట్

అన్నిటికంటే పైగా, బైబిలు కథ ఏమిటంటే దేవుడు తన ప్రజలతో అపారమైన ప్రేమతో బంధము ఏర్పరచుకొనుట. ఆశీర్వాదములతో వారితో కూడా ఉంటానను ఆయన వాగ్దానము నిలబెట్టుకొనుటను గూర్చిన కథ ఇది. అందుచేతనే మత్తయి తన తరమువారైన దేవుని ప్రజలతో ప్రాచీన వాగ్దానములను ఇంకను నమ్మవచ్చునని మరియు తమ కాలములోనే యేసులో దేవుడు పనిచేస్తున్నాడని ఇంకను నమ్మవచ్చునని చెప్పాడు. మరియు అందువలననే మెస్సీయ రాజైన, యేసు క్రీస్తు మాటలను మరియు పరిచర్యను సమర్థించడానికి మత్తయి క్రమంగా పాత నిబంధనపై ఆధారపడ్డాడు.

యేసు రాజ్యము మరియు సువార్త యొక్క పాత నిబంధన వారసత్వమును మత్తయి కనుపరచు ఐదు మార్గాలను మనము క్లుప్తంగా అవలోకనము చేద్దాము. మత్తయి యొక్క పాత నిబంధన ఉల్లేఖనాలు మరియు సూచనలు, పరలోకరాజ్యము పై ఆయన అవధారణ, మెస్సీయ రాజుగా యేసును గూర్చి ఆయన వివరణ, అవిశ్వాసులైన యూదు నాయకులతో యేసు వివాదము, మరియు యేసు విధేయత మరియు సాత్వికము. మత్తయి ఇచ్చిన పాత నిబంధన ఉల్లేఖనాలు మరియు సూచనలతో ఆరంభించుదము.

## ఉల్లేఖనాలు మరియు సూచనలు

ఏ ఇతర సువార్త రచయిత కంటే కూడా మత్తయి పాత నిబంధనను ఎక్కువగా ఉల్లేఖించాడు. పాత నిబంధనను మత్తయి ఎన్నిసార్లు ఉల్లేఖించాడో అను విషయముపై పండితులు వాదించారు, కాని ఖచ్చితంగా కనీసం ఆయన 40 మార్లు చేశాడు, మరియు ఇతర చోట్ల చాలసార్లు దానిని సూచించాడు.

మత్తయి సాధారణంగా ఉపయోగించిన పదసమూహము ఏమిటంటే, "చెప్పినమాట నెరవేరునట్లు." పాత నిబంధనకు మరియు యేసు జీవితములోని సంఘటనలకు మధ్య స్పష్టమైన సంబంధాలను చూపించుటకు మత్తయి ఈ పదసమూహము ఉపయోగించాడు.

ఉదాహరణకు, మత్తయి 8:17లో మత్తయి ఏమి వ్రాశాడో వినండి:

> ఆయన మాటవలన దయ్యములను వెళ్ళ గొట్టి రోగులనెల్లను స్వస్థపరచెను. అందువలన ఆయనే మన బలహీనతలను వహించుకొని మన రోగములను భరించెనని ప్రవక్తయైన యెషయాద్వార చెప్పబడినది నెరవేరెను (మత్తయి 8:17).

ఈ పాత నిబంధన ఉల్లేఖనముకు ముందు, యేసు చేసిన అనేక స్వస్థతలను గూర్చి మత్తయి నివేదించాడు. కాని యేసును కేవలము స్వస్థపరచేవాడుగా తన పాఠకులు చూడాలని ఆయన ఆశించలేదు. బదులుగా, పాత నిబంధన వాగ్దానముల ప్రకారం యేసు ప్రజలను స్వస్థపరచినట్లుగా వారు తెలుసుకోవాలని ఆయన ఆశించాడు.

> మత్తయి యొక్క దృష్టికోణంలో ముఖ్యమైనది ఏమిటంటే, మరియు మన దృష్టికోణంలో కూడా ముఖ్యమైనదిగా ఉండల్సినది ఏమిటంటే, ప్రజలు వేచిచూస్తున్న దేవుని రాజ్యము యేసులో వచ్చినది. కాబట్టి, చారిత్రిక పటములో ఖచ్చితముగా ఊహించబడిన కల్పనను నెరవేర్చే మెస్సీయ కొరకు వారు చూచుటలేదు గాని స్వాతంత్ర్యం, విమోచన, పునరుద్ధరణ, రక్షణ కొరకు వారు ఎదురు చూస్తున్నారు. దేవుని రాజ్యము వచ్చినప్పుడు, మెస్సీయయను ఒక ప్రత్యేకమైన వ్యక్తి ద్వార అది ప్రకటించబడుతుంది, ఆ ప్రకటన జరిగినప్పుడు, దేవుని పాలన ఆరంభమౌతుంది, పాత నిబంధన వాగ్దానం చేసిన పునరుద్ధరణ, రక్షణ మరియు ఆశీర్వాదాలు ఫలించడం ఆరంభమౌతాయి అని పాత నిబంధన వారికి బోధించింది. కాబట్టి, అపొస్తలులందరూ, మరియు ప్రత్యేకముగా మత్తయి, పటమును ఒడిలో పట్టుకొని ఈ వాగ్దానములన్నియు ఎవరు నెరవేర్చారని చూడలేదు గాని, ఎవరి రచనలో, బోధనలో, వ్యక్తిత్వములో, మరియు ప్రతి విషయములో, దేవుని రాజ్యము ప్రత్యక్షపరచబడిందో ఆ వ్యక్తిని వారు చూచారు. వాస్తవానికి, యేసులో దేవుని రాజ్యము ఉంది, ఆయన ద్వారా ప్రకటించబడుట మాత్రమే కాదుగానీ, ఆయన ఆ రాజ్యము తెచ్చాడు. కాబట్టి, ఆ శక్తి అనుభవము, బోధన మరియు యేసు కార్యములు ద్వారా, అపొస్తలులు — మత్తయి — పాత నిబంధన యేసును ఏ విధముగా నిరీక్షించినదో చూచుటకు పాత నిబంధనను పరీక్షించారు. వారు యేసును అనుభవించుచున్న దృక్పథం నుండి పాత నిబంధన గ్రంథము చదివినప్పుడు, పాత నిబంధన ఆయనకు మరియు ఆయనకు మాత్రమే



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ప్రత్యేక సాక్ష్యంగా ఉన్నట్లు వారు కనుగొన్నారు. కాబట్టి, పాత నిబంధన గ్రంథము మనము చదువుచున్నప్పుడు, మన కంటిపై స్వర్ణకారుని భూతద్దంతో దానిని చదవముగాని, దేవుని రాజ్యావతార సాక్షిగా సువార్తల్లో ప్రధాన పాత్రగానున్న క్రీస్తును ఎదుర్కొవాలను ఆశతో చూస్తాము.

రెవ. మైఖేల్ గ్లోడో

యేసు యొక్క పాత నిబంధన వారసత్వమును గూర్చి మత్తయి ఉద్ఘాటించిన రెండవ పద్ధతి పరలోకరాజ్యముపై ఆయన ఉద్ఘాటనలో కనిపిస్తుంది.

## పరలోకరాజ్యము

పాత నిబంధన గ్రంథములో, దేవుడు తన ప్రజలను ఆశీర్వదిస్తానని వాగ్దానం చేశాడు; మరియు ఆయన ఆశీర్వాదము రాజైన దావీదు కుమారుని ద్వారా వస్తుంది. యేసులో దేవుని రాజ్యపు ఆశీర్వాదాలు ప్రాచీన వాగ్దానముల నెరవేర్పుగా ఉన్నాయని మత్తయి ప్రకటించాడు.

మరియు మత్తయి సువార్తలో, ఈ సత్యమును గూర్చి యేసు స్వయంగా ప్రజలకు జ్ఞాపకం చేస్తున్నాడు. దేవుడు తన పాత నిబంధన రాజ్య వాగ్దానములకు నమ్మకముగా ఉన్నాడని ఆయన తరచు బోధించాడు. అది బాధను కలిగిస్తున్నప్పటికీ, మరియు పాత నిబంధన ప్రవచించిన ప్రవచనాలన్నిటినీ ఆయన నెరవేర్చనప్పటికీ కూడా ఈ విధముగా యేసు ఆయన రాజ్యమును సువర్తమానముగా ప్రస్తుతించాడు. యేసు *ఆరంభించిన* దానిని *ముగించుటకు* తిరిగివస్తాడని — దేవుడు వాగ్దానము చేసిన దానిని నెరవేర్చడానికి ఆయన తిరిగి వస్తాడని విశ్వసించుటకు పాత నిబంధనలోని దేవుని వాక్యమును ఆయన ప్రజలు నమ్మితే సరిపోతుంది అని యేసు నొక్కి చెప్పాడు.

వాస్తవానికి, పరలోకరాజ్యపు పాత నిబంధన చిత్రణయందు ఈ నిశ్చయత పాత నిబంధనను నమ్మి విధేయత చూపించాలని యేసు పిలచిన ఆయన అనుచరులకు ఆధారముగా ఉంది. దేవుని రాజ్య పౌరులుగా ఒకరినొకరు ప్రేమించమని మరియు పరిచర్య చేసుకొనుమనిన ఆయన హెచ్చరికలకు ఇది ఆధారముగా ఉంది.

భూమ్యాకాశములను సృజించిన దేవుడు సమస్తముపై నియంత్రణ కలిగి ఆయన వాగ్దానములకు నమ్మకముగా ఉన్నాడను జ్ఞానము ప్రతి యుగములో ఆయన ప్రజలను — మనతో సహా —క్రీస్తులో ఆయన వాగ్దానాలు మంచివియని నమ్మునట్లు ప్రోత్సహించాలి. ఒకానొక దినమందు దేవుడు ప్రతిదానిని సరైనదిగా మరియు నూతనముగా చేస్తాడను విశ్వాసము కలిగించుటకు అవి మనలను ప్రేరేపించాలి. దేవుడు ఆయన రాజ్యమును సంపూర్ణముగా తెస్తాడని మనము సహనముతో కనిపెట్టుచుండగా అవి మనలను బలపరచాలి మరియు మనలో ఓర్పును పుట్టించాలి.

యేసు రాజ్యము మరియు సువార్త యొక్క పాత నిబంధన వారసత్వమును మత్తయి ఉద్ఘాటించు మూడవ మార్గమేదనగా నిరీక్షించబడిన మెస్సీయ యేసే అని నొక్కి చెప్పుట.

## మెస్సీయ రాజు

ఈ పాఠంలో యేసు వంశావళిని చర్చించుకొన్నప్పుడు ఈ ఆలోచనను మనము చూచాము. ఏ ఇతర సువార్త రచయిత కంటే కూడా మత్తయి యేసును “దావీదు కుమారుడు”గా పిలచాడనిన సత్యములో కూడా దీనిని మనము చూడవచ్చు. యూదుల రాజు, ఇశ్రాయేలు రాజు, నీ రాజు మరియు రాజు అను శీర్షికలతో పాటుగా అనేక ఇతర రాజరిక శీర్షికలను మత్తయి యేసుకు ఆపాదించాడు. అంతేకాక, యేసుకు రాజరిక శీర్షికలను మత్తయి ఆపాదించిన కొన్ని వచనాలు ఇతర ఏ సువార్తలో కూడా కనిపించవు.

ఉదాహరణకు, మత్తయి 2:2లో, మత్తయి జ్ఞానుల అడిగిన ఈ ప్రశ్నను నివేదించాడు:

> యూదుల రాజుగా పుట్టినవాడెక్కడనున్నాడు? (మత్తయి 2:2)

ఏ ఇతర సువార్త కూడా ఈ వచనమును నివేదించదు, లేదా మెస్సీయ రాజత్వముపై ఇంత గొప్ప అవధారణ కలిగియుండదు.

మనము చెప్పే యేసు రాజ్యము మరియు సువార్త యొక్క పాత నిబంధన వారసత్వమును గూర్చిన నాల్గవ అవధారణ ఏమనగా అవిశ్వాసులైన యూదు నాయకులతో యేసు యొక్క సంఘర్షణ.

## అవిశ్వాసులైన యూదు నాయకులు

ఇశ్రాయేలులోని అనేకమంది నాయకులతో యేసు చేసిన సంఘర్షణ యేసు మెస్సీయ కాదని రుజువుపరచింది అని ఆలోచించుటకు మత్తయి యొక్క మునుపు పాఠకులు శోధించబడియుండొచ్చు. వారికి ఈ ఆలోచన రాలేదని నిశ్చయత ఉండుటకు, యూదు నాయకుల యొక్క అవిశ్వాసములో కూడా దేవుడు ఆయన వాగ్దానములను యేసుయందు నెరవేర్చుచున్నాడు అని మత్తయి స్పష్టపరచాడు.

కాలక్రమేణా, యేసు పరిసయ్యుల మరియు ధర్మశాస్త్రోపదేశకుల బోధలను తిరస్కరించాడు. మత్తయి 9:14-17లో ఉపవాసముపై, 12:1-13లో విశ్రాంతి దినముపై, మరియు 15:1-20లో శుద్ధీకరణముపై వారి ఆలోచనలను ఆయన సవరించాడు. కొండమీద ప్రసంగములో ఎక్కువ శాతం — ప్రత్యేకముగా 5:17-48 — దేవుని ధర్మశాస్త్రమును గూర్చి యూదులు కలిగియుండిన దృక్కోణమును యేసు ధర్మశాస్త్రమును నెరవేర్చిన విధానమును వ్యత్యాసముగా చూపుతుంది.

> మంచిది, కొండమీద ప్రసంగములో “చెప్పబడిన మాట మీరు విన్నారుగదా, నేను మీతో చెప్పునదేమనగా...” అని యేసు పలికినప్పుడు, పాత నిబంధన గ్రంథములో చెప్పబడిన దానికి యేసు విరుద్ధంగా మాట్లాడుతున్నాడని కొందరు ఆశ్చర్యపోయారు. అయితే నేను చదివే అత్యంత స్పష్టమైన మార్గం ఏమిటంటే పాత నిబంధన ధర్మశాస్త్రమును – దేవుని మాటలను – తరతరాల్లో శాస్త్రులు మరియు ఉపదేశకులు అనువదించు విధానములు కొన్నింటిని యేసు తిరస్కరిస్తున్నాడు. యేసు చేస్తున్నదేమిటంటే దేవుని ధర్మశాస్త్రమును సరిగా అనువదించువానిగాను మరియు దేవుని ధర్మశాస్త్రములో వ్రాయబడినదానిని తీసుకొని తన ప్రేక్షకులకు వాటిని అనువర్తించువానిగాను ఆయనను కనుపరచుకుంటున్నాడు.

డా. సైమన్ వైబర్ట్

కొండమీద ప్రసంగములో "చెప్పబడిన మాట మీరు విన్నారుగదా, నేను మీతో చెప్పునదేమనగా..." అను పదసమూహమును యేసు ఉపయోగించినప్పుడు పాత నిబంధన ధర్మశాస్త్రము ఇప్పుడు రద్దు చేయబడిందని చెప్పడం లేదు. నిజానికి, "ధర్మశాస్త్రమును నెరవేర్చుటకు వచ్చాను" అని స్పష్టముగా దానికి వ్యతిరేకముగా చెప్తున్నాడు. అయితే యేసు చేస్తున్నదేమిటంటే తమ బోధనా అధికారమును గూర్చి మాట్లాడుటకు ధర్మశాస్త్రోపదేశకులు ఉపయోగించే ఒక ప్రసిద్ధ రబ్బీల పద్ధతిని ఆయన ఉపయోగించుచున్నాడు. "సంప్రదాయములో వివిధ ప్రజలు వివిధ రకాలుగా చెప్పడం మీరు విన్నారు గదా, నేను మీతో చెప్పునదేమనగా..." మరియు అది ప్రస్తుత అధికారముతో పాటు అదనపు అధికారముతో వస్తుంది. కాబట్టి, ఈ విధమైన ప్రముఖ బోధనా పద్ధతితో యేసు ఆయన బోధనా అధికారమును నిర్మించుకున్నాడు. పాత నిబంధన ధర్మశాస్త్రమును చిన్నచూపుచూచుటకు గాక, చాలా ముఖ్యముగా వేదాంతపరముగా మరియు క్రీస్తు శాస్త్ర పరంగా ఒక ముఖ్యమైన విషయమును ఇలా చెప్పవచ్చు, "నాకు మరియు ధర్మశాస్త్రమును గూర్చి నేను చేయు బోధనకు అనుగుణంగా పాత నిబంధన ధర్మశాస్త్రమును అనువదించడం ప్రాముఖ్యం."

డా. గ్రెగ్ పెర్రీ

లేదు, యేసు పాత నిబంధనకు విరుద్ధంగా లేడు. మత్తయి సువార్తలో మనము చూచే ఒక అంశమేమిటంటే యేసు నూతన మోషే, మరియు ఆయన మోషే కంటే గొప్పవాడు. కాబట్టి, మోషే ద్వారా ఇవ్వబడిన పాత నిబంధన ప్రత్యక్షత మనకు ఉంది, అది అధికారముగల దేవుని వాక్యము, అయితే యేసు ధర్మశాస్త్రపు సార్వభౌమ అనువాదికుడుగా ఉన్నాడు. కొండమీద ప్రసంగములో మనము చూచే అధిక భాగము మోషే యొక్క అర్థం ఏమిటో ఖచ్చితమైన అర్థాన్ని సూచిస్తుంది. కాబట్టి, "నరహత్య చేయవద్దు" అను ఆజ్ఞను యేసు రద్దు చేయలేదు. నరహత్య మొదటిగా హృదయంలో కోపముతో ఆరంభమౌతుందని ఆయన మనకు వివరించాడు. ఆ భాగము ఎలా మొదలౌతుందో ఆలోచించండి. "ధర్మశాస్త్రమును నెరవేర్చుటకే గాని కొట్టి వేయుటకు నేను రాలేదు" అని యేసు చెప్పాడు, అనగా ధర్మశాస్త్రమును సరిగా అనువదించడం అని దీని అర్థం. అక్కడ యేసు వాదిస్తున్నదేమిటంటే, ధర్మశాస్త్రము యొక్క నిజమైన ఉద్దేశమును ఆయన నెరవేర్చుచున్నాడు. యేసుక్రీస్తు రాకడ, మరణము, పునరుత్థానము మరియు ఆయన పరిచర్య వెలుగులో ధర్మశాస్త్రము అనువదించబడాలి. అయితే మనము ఆయనను ఆ విధముగా అర్థం చేసుకున్నప్పుడు, యేసు పాత నిబంధన ధర్మశాస్త్రమును కొట్టివేయలేదుగాని నెరవేర్చాడు.

డా. థామస్ శ్రెయినర్

యేసు నిజముగా పాత నిబంధన మెస్సీయ నిరీక్షణను నెరవేర్చాడు. అయితే చాలామంది యూదులు ఆయన్ను తిరస్కరించారు ఎందుకంటే వారి ఆలోచనలు పాత నిబంధన ప్రకారంగా లేవు. మరియు వారి అపార్థాలు యేసును వెంబడించు ప్రతియొక్కరికి హెచ్చరికగా ఉన్నాయి. దేవుని పని ఏ విధముగా ఉంటుందోనను మన ఆలోచనలు మన దర్శనమును కప్పేస్తాయని అవి మనలను హెచ్చరిస్తాయి. దేవుడు చేయగల వాటిపై కృత్రిమ పరిమితులను ఉంచకుండా, మన నిరీక్షణలను మరియు ఊహలను ఆయన వివరించుటకు వీలు కల్పించాలని అవి మనకు హెచ్చరిస్తాయి.

యేసు యొక్క పాత నిబంధన వారసత్వమును మత్తయి ఉద్ఘాటించు ఐదవ మార్గము యేసు యొక్క విధేయత మరియు సాత్వికముపై ఆయన వివరణలో స్పష్టమౌతుంది.

## విధేయత మరియు సౌమ్యత

దేవుడు ఆయన ప్రజలను విమోచించడానికి ఒక యోధుని పాత నిబంధన ప్రకారంగానే పంపుతాడని యేసు దినములలో యూదులు సరిగానే అర్థం చేసుకున్నారు. దేవుని గొప్ప విమోచన ఆయన ప్రజల కొరకైన ఆయన కనికరముపై ఆధారపడియున్నదని మత్తయి ఉద్ఘాటించాడు. మరియు ఆయన దీనిని పాత నిబంధనను ఆధారము చేసికొని చేశాడు.

ఉదాహరణకు, మత్తయి 11:29లో, యేసు భారము మోయుచున్న వారిని ఈ పదాలతో ఆహ్వానించాడు:

> నేను సాత్వికుడను దీనమనస్సు గలవాడను గనుక మీమీద నా కాడి ఎత్తికొని నాయొద్ద నేర్చుకొనుడి; అప్పుడు మీ ప్రాణములకు విశ్రాంతి దొరకును (మత్తయి 11:29).

ఇక్కడ, మెస్సీయ ఆయన ప్రజలకు విశ్రాంతి కలుగజేయునని రుజువు చేయుటకు యేసు యిర్మీయ 6:16ను ఉల్లేఖించాడు.

అదే విధంగా, మత్తయి 12:15-21లో, యేసు కనికర స్వస్థత పరిచర్యను మత్తయి నివేదించాడు, మరియు యేసు చేయు కార్యములను వివరించుటకు యెషయా 42:1-4ను ఉల్లేఖించాడు.

మత్తయి 12:19-20లో యేసు వివరణను వినండి:

> ఈయన జగడమాడడు, కేకలువేయడు వీధులలో ఈయన శబ్దమెవనికిని వినబడదు. విజయమొందుటకు న్యాయవిధిని ప్రబలము చేయువరకు ఈయన నలిగిన రెల్లును విరువడు మకమకలాడుచున్న అవిసెనారను ఆర్పడు (మత్తయి 12:19-20).

రోముకు వ్యతిరేకముగా యుద్ధము చేయునట్లు అనేకమంది యూదులను నడిపించుటకు యేసు కఠినమైన సైనిక రాజు కాదు. బదులుగా, ఆయన సాత్వికుడు మరియు కనికరముగలవాడు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

పాత నిబంధన ప్రకారముగా, యేసును విజయవంతమైన రాజుగా మరియు దేవుని ప్రజల యొక్క అధికారముగల బోధకునిగా మత్తయి చిత్రించాడు. అదే సమయములో, యేసు సాత్వికుడు, కనికరముగల రాజు అని మత్తయి నొక్కి చెప్పాడు. మన జీవితాల్లో మరియు పరిచర్యలో యేసును వెంబడించుమను పిలుపు యేసు మాదిరిగానే కనికరముతో సత్యము మాట్లాడుటకు మనలను సవాలు చేస్తుంది.

యేసు రాజ్యము మరియు సువార్త యొక్క పాత నిబంధన వారసత్వమును అనేక మార్గాల్లో మత్తయి ఉద్ఘాటించాడు. అదే సమయములో, సాధారణ అంచనాలను అధిగమించే విధముగా ప్రాచీన నిరీక్షణలన్నిటిని యేసు నెరవేర్చాడు. అయితే సువార్తమానము — సువార్త — ఏమనగా ఆయన వాటిని నెరవేర్చాడు. యేసు పరలోకరాజ్యమును భూలోకముకు తెచ్చునప్పుడు రాజ్యము, ధర్మశాస్త్రము, మరియు ప్రత్యేకముగా స్వయంగా రాజు కూడా అన్నియు నెరవేర్చబడ్డాయి.

యేసు రాజ్యము మరియు సువార్త యొక్క పాత నిబంధన వారసత్వమును పరిశీలించాము గనుక, ఇప్పుడు దేవుని ప్రజలు అను అంశమును చూచుటకు సిద్ధముగా ఉన్నాము.

## దేవుని ప్రజలు

మిగతా బైబిలు అంతటివలెనే, మత్తయి సువార్తలో, దేవుని ప్రజలు అనగా దేవునికి చెందినవారు, ఆయన సొత్తుగా ఉంచబడినవారు, మరియు ఆయన రాజుగా పాలించు ప్రత్యేక రాజ్యమైయున్నారు. మరియు వారు కేవలము దేవునితో ప్రత్యక్ష సంబంధము మాత్రమే కలిగిలేరు; వారికి చెందిన ప్రతివారితో సన్నిహిత సంబంధము కలిగియున్నారు.

దేవుని ప్రజలు అను అంశమును మనము మూడు భాగాలలో విశదీకరించుదాము. మొదట, దేవుని ప్రజలను మత్తయి సంఘముగా గుర్తించాడు అను విషయాన్ని చూద్దాము. రెండవది, ఆయన వారిని "దేవుని కుటుంబము"గా చూచు విధమును పరిశీలించుదము. మరియు మూడవది, దేవుని ప్రజలు యేసు నుండి పొందుకున్న పిలుపును చూద్దాము. సంఘము దేవుని ప్రజలు అను ఆలోచనతో ఆరంభించుదాము.

### సంఘము

పాత నిబంధన గ్రంథములో, ఇశ్రాయేలీయులు దేవుని ప్రజలైయుండిరి. అయితే క్రొత్త నిబంధన గ్రంథములో, దేవుని ప్రజలు అతి సాధారణంగా "సంఘము"గా పిలువబడ్డారు. "సంఘము" అను మాటకు మనము ఉపయోగించు ఆధునిక పదము మత్తయిలో గ్రీకు పదమైన ఎక్లీషియను అనువదిస్తుంది. సెప్టుజెంట్ లో, అనగా పాత నిబంధన యొక్క గ్రీకు అనువాదములో, *ఎక్లీషియ* అనునది *కహాల్* అను హెబ్రీ పదము యొక్క అనువాదము, మరియు హెబ్రీ పాత నిబంధన సాధారణంగా సమాజమును లేదా ఇశ్రాయేలు సమాజమును సూచించుటకు దీనిని ఉపయోగిస్తుంది. శబ్దావళిలో ఈ మార్పుకు కారణము — ఇశ్రాయేలు "సమాజము" నుండి క్రైస్తవ "సంఘము" — యేసు మరియు మత్తయి ఇద్దరూ కూడా క్రైస్తవ సంఘమును ఇశ్రాయేలు సమాజము యొక్క కొనసాగింపుగా చూచారు.

పాత నిబంధనలో హెబ్రీ పదమైన *కహాల్,* లేదా "సమాజము" యొక్క ఉపయోగమును గమనించుదము. లేవీయకాండము 16:33; సంఖ్యాకాండము 16:47; న్యాయాధిపతులు 20:2;

మరియు కీర్తనలు 22:22లో ఇశ్రాయేలు ప్రజలు “సమాజము”గా గుర్తించబడ్డారు. వాస్తవానికి, పాత నిబంధన గ్రంథములో దేవుని ప్రజల సమాజము చాలా ముఖ్యమైనది గనుక అంత్యదినాల్లో దేవుని ప్రజలు పునరుద్ధరించబడతారని ప్రవచిస్తున్నప్పుడు ప్రవక్తయైన యోవేలు ఇశ్రాయేలును గుర్తించడానికి ఉపయోగించిన పేర్లలో ఇదొకటి. యోవేలు 2:16లో, ఆయన ఇలా ప్రకటించాడు:

> జనులను సమకూర్చుడి, సమాజకూటము ప్రతిష్ఠించుడి (యోవేలు 2:16).

ఈ వచనము యొక్క హెబ్రీ అనువాదములో, “సమాజము” అని అనువదించబడిన పదము *కహాల్*. అయితే సెప్టుజెంట్ యొక్క గ్రీకు అనువాదములో, దీనికి ఉపయోగించిన *ఎక్లీసియ* — క్రొత్త నిబంధన గ్రంథములో సాధరణంగా “సంఘము” అని అనువదించబడిన పదము.

మత్తయి 16:18లో యేసు యొక్క ఈ మాటలను ఆయన నివేదించినప్పుడు మత్తయి ఇదే భాషను ఉపయోగించాడు.

> నా సంఘమును కట్టుదును (మత్తయి 16:18).

ఆయన సంఘమును, అనగా ఆయన *కహాల్* లేదా అంత్యదినములలో ఆయన మెస్సీయ సమాజమును కట్టుదునని చెప్పినప్పుడు యేసు యోవేలు ప్రవచనమును ప్రతిధ్వనిస్తున్నాడు

> మత్తయి సువార్తలో యేసు ఆయన సంఘము కట్టుదునని చెప్పాడు. గ్రీకు క్రొత్త నిబంధనలో సంఘముకు ఉపయోగించబడిన *ఎక్లీసియ* అను పదము, పాత నిబంధనలో దేవుని సమాజము, *కహల్* అను ఆలోచనను తెలియజేయుటకు ఉపయోగించబడింది, కాబట్టి క్రొత్త నిబంధన సంఘము పాత నిబంధన సమాజము, అనగా దేవుని ప్రజల సమాజము యొక్క కొనసాగింపుగా ఉంది.
>
> — రెవ. మైఖేల్ గ్లోడో

మత్తయి 16లోని సంఘటనలు మెస్సీయ రాజుగా ఉన్నానను యేసు వాదనకు పెరుగుతున్న ప్రతిఘటన సమయములో జరిగాయి అని ఇప్పటికే మనము చూచాము. ఇశ్రాయేలు సమాజమును గూర్చి ఆయన శిష్యులను యేసు ప్రోత్సహించుటకు ఈ తిరస్కరణ ఒక కారణంగా ఉంది – ఆయన మెస్సీయ సమాజము లేదా సంఘమును కట్టాలను ఆయన ప్రణాళిక యెడల వారు నిశ్చయత కలిగియుండాలని ఆయన ఆశించాడు.

సంఘము ఆయనకు చెందినదని యేసు మాటలు కూడా స్పష్టపరచాయి. అది పేతురుకు చెందినది కాదు. అది ఇశ్రాయేలుకు చెందినది కాదు. అది దాని సభ్యులు కలిగియున్న ప్రజాస్వామ్య సంస్థ కాదు. అది మెస్సీయ సంఘము – దేవదూత మాటలు యోసేపుకు తెలియజేసినప్పుడు సువార్త ఉపోద్ఘాతములో మత్తయి ఈ విషయాన్ని స్పష్టపరచాడు.

1:21లో మత్తయి నివేదన వినండి:

> తన ప్రజలను వారి పాపములనుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు అను పేరు పెట్టుదువనెను (మత్తయి 1:21).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఈ వచనములో, యేసు జన్మించక ముందు, సమస్త దేవుని ప్రజలకు అధికారియైన మెస్సీయ మరియ గర్భములో ఉన్నాడని దూత యోసేపుకు నిశ్చయత ఇచ్చింది. ఆయన వారి రాజు మరియు వారు ఆయన ప్రజలు.

> కాబట్టి మనము కేవలము యేసు అనుచరులము మాత్రమే కాదుగాని మరణ పునరుత్థానము మరియు ఆయన నూతన దేవాలయముగా మనకు ఆయన ఆత్మ నిచ్చుట ద్వారా యేసు తెచ్చిన నూతన సృష్టి అవతారము గనుక ప్రజలు కనికరము, క్షమాపణ, కోల్పోయినదానిని పొందుకునే, ఒంటరితనములో తోడు పొందుకునే సంఘములో దేవుని రాజ్య ఉనికిగా మనము ఉన్నాము. కాబట్టి, సంఘము నూతన ఆకాశము మరియు భూమి యొక్క ఛాయ, సృష్టియందంతట ఒక దినమందు అది కనిపిస్తుంది.
>
> — రెవ. మైఖేల్ గ్లోడో

దేవుని ప్రజలు ఒత్తిడిలో ఉన్నప్పుడు, జీవిత పరిస్థితులు వారిని కృంగదీస్తున్నప్పుడు, అంధకారం వారిని చుట్టుముట్టినప్పుడు, "నా సంఘమును కట్టుదును, నా మెస్సీయ సమాజమును నేను కట్టుదును" అని యేసు చెప్పాడు. అయన మన రాజని, ఆయన మనస్సులో మనకు ఉత్తమమైన ఆసక్తులను కలిగియున్నాడని, మరియు చివరిలో ఆయన మనలను విడిపించి ఆశీర్వదించునని మనకు హామీ ఇస్తున్నాడు. అది *ఈ* జీవితములో జరుగకపోవచ్చు. కాని *ఖచ్చితంగా* జరుగుతుంది. *దానిని గూర్చి* మనం నిశ్చయత కలిగియుండవచ్చు.

దేవుని ప్రజలను దేవుని సంఘముగా వివరించుటకు అదనముగా, మత్తయి వారిని దేవుని కుటుంబముగా గుర్తించాడు.

## దేవుని కుటుంబము

దేవుని ప్రజలను మరియు ఆయనకు మరియు ఒకరికొకరకు మధ్య ఉన్న సంబంధమును సూచించుటకు మత్తయి సువార్త "తండ్రి," "కుమారుడు," మరియు "సహోదరులు" వంటి కుటుంబ సంబంధిత భాషను దాదాపు 150 మార్లు ఉపయోగిస్తుంది. కుటుంబ సంబంధిత పదాలను తరచు ఉపయోగించు మరొక సువార్త రచయత ఎవరనగా యోహాను. అయితే యోహాను దీనిని ఉపయోగించినప్పుడు, అతడు యేసు మరియు పరలోకపు తండ్రికి మధ్య సంబంధము గూర్చి ప్రత్యేకముగా మాట్లాడుచున్నాడు.

విరుద్ధంగా, మత్తయి దీనిని ఉపయోగించినప్పుడు ఆయన దేవునికి మరియు ఆయన ప్రజలకు మధ్య సంబంధమును గూర్చి మాట్లాడుచున్నాడు — ఆయన దేవుని కుటుంబమును గూర్చి మాట్లాడుచున్నాడు. మరియు ప్రధమంగా, దేవుడు ఆయన పిల్లల పట్ల చూపించు శ్రద్ధ మరియు భద్రతను ఉద్ఘాటించుటకు మత్తయి ఈ శబ్దావళి ఉపయోగించాడు.

ఉదాహరణకు, మత్తయి 6:4లో, ఆయన ప్రజల పట్ల దేవుని శ్రద్ధను గూర్చి యేసు ఈ విధముగా మాట్లాడాడు:

> అట్లయితే రహస్యమందు చూచు నీ తండ్రి నీకు ప్రతి ఫలమిచ్చును (మత్తయి 6:4).

ఇదే విధమైన భాషను మరల వచనము 6లో మరియు వచనము 18లో ఉపయోగించాడు. ఆయన చెప్పేదేమిటంటే దేవుడు తన ప్రజల పట్ల శ్రద్ధ కలిగియున్నాడు మరియు వారిని ప్రోత్సహించి మద్దతిచే ఉద్దేశము కలిగియున్నాడు.

ఏ విధముగా ప్రార్థన చేయాలో యేసు తన శిష్యులకు బోధించినప్పుడు, మత్తయి 6:8లో వారికి ఈ విధముగా చెప్పుచూ ఆయన తన హెచ్చరికలను ముందుంచాడు:

> మీరు మీ తండ్రిని అడుగక మునుపే మీకు అక్కరగా నున్నవేవో ఆయనకు తెలియును (మత్తయి 6:8).

దేవుడు మనలను ఆశీర్వదిస్తాడని, ఆయన మన ప్రార్థనలను వింటాడని మనము నిశ్చయత కలిగియుండాలి, ఎందుకంటే అయన మన ప్రేమగల తండ్రి అని మనకు తెలియును.

> నేను బోధించేది అధ్యాత్మిక నిర్మాణం, మరియు పరలోక ప్రార్థనను గూర్చి నేను చెప్పే ఒక విషయం ఏమిటంటే ఏ సమయంలోనైన ఒకే సమయంలో ప్రార్థిస్తున్న లక్షలమంది ప్రజలు ఉండవచ్చని గుర్తించుచు ప్రార్థన ఆరంభిస్తాము. దేవునిని మనము "దేవుడు" అని పిలచుటకు ఒక కారణం ఏమిటంటే దేవుడు ప్రతియొక్కరి ప్రార్థనను ఆలకించి ఆ సమయములో ఆయన దృష్టిని కోరుకునేది ఒకటే అన్నట్లుగా ఆయన వాటితో వ్యవహరిస్తాడు. అయితే ఆ పరిశుద్ధ సహవాసములోకి అది మనల్ని నడిపిస్తుంది, ఆ పరలోకరాజ్యపు ఒక భాగంలోకి మనల్ని తీసుకువస్తుంది. తదుపరి వెంటనే, "తండ్రి" అను పదము వస్తుంది. కాబట్టి ఆ ప్రార్థనలో నేను ఎవరు లేదా ఎక్కడ ఉన్నాను అనేది నిమిత్తం కాదు, అబ్బాగా దేవుని వైపు నేను తిరుగుచున్నాను, తండ్రిగా దేవుని వైపు నేను తిరుగుచున్నాను. పోలాండ్ లో ఉన్న వ్యక్తి దేవునిని "తండ్రి" అని పిలిస్తే, యునైటెడ్ స్టేట్స్ లో నేను దేవునిని "తండ్రి" అని పిలిస్తే, మేము సహోదరి సహోదరులము అని దీని అర్థం. మనము ఒకే తండ్రిని కలిగియుంటే, మనము ఒకే కుటుంబ సభ్యులము. కాబట్టి, మత్తయి పరలోకరాజ్యము అను అంశమును పదే పదే ఉపయోగిస్తూ శక్తివంతమైన రీతిలో దీనిని ఈ విధముగా చెప్పాడు. అయితే నేను ప్రార్థించునప్పుడు, నేను చేస్తున్నదే ఇతరులు కూడా చేస్తున్నారు, నేను చేస్తున్నదే ఇతరులు కూడా చేస్తున్నప్పుడు మేము ఒకే కుటుంబమునకు చెందినవారము అని గ్రహించునట్లు చేయునది ప్రార్థనా జీవితమే.
>
> డా. స్టీవ్ హార్పర్

> దేవుడు మనలను ఆయన కుటుంబములో చేర్చుకొన్నాడను సత్యమును గూర్చి ఆలోచన చేయుటకంటే మించి ప్రోత్సాహకరమైనది మరొకటి లేదు. క్షమించబడడం గొప్ప విషయం, కానీ జే. ఐ. ప్యాకర్ ఆయన రచనయైన *నోయింగ్ గాడ్* లో,

> న్యాయము తీర్చబడుట కూడా గొప్ప విషయమే, కాని దేవుని కుటుంబములో చేర్చుకొనబడుట మరింత గొప్ప విషయం అని చెప్పాడు. దేవునిని మన తండ్రిగా కలిగియుండడం, నిజముగా, మన జీవితాల్లో దేవుడు చేసిన ఉన్నత కార్యం. మనము కేవలం న్యాయాధిపతి ద్వారా మాత్రమే క్షమించబడలేదుగాని, మనము దేవుని కుటుంబములో చేర్చబడ్డాము, ఆయన మన తండ్రి, మనము ఆయన పిల్లలము. కాబట్టి, మనము క్రీస్తుతో కూడా తోటి వారసులము. యేసు నొద్దకు వచ్చు ప్రతిదీ, మనది అవుతుంది. అది మన స్వాస్థ్యమవుతుంది. మనము దేవుని ఉగ్రతకు పాత్రులమైన పిల్లలము, దేవుని ఉగ్రత మన స్వాస్థ్యముగా కలిగిన ఒక సమయము ఉండినది. ఉగ్రతకు బదులుగా, ఇప్పుడు మనము క్రీస్తుతో కూడా తోటి వారసులము. దైవిక స్వభావములో పాలిభాగస్తులము మరియు వాస్తవానికి మనము క్రీస్తు సహోదరులముగా పిలువబడితిమి ఎందుకంటే మనము ఆయన కుమారులము. క్రీస్తు నీతి కొరకు దుర్మాగపు దుర్నీతిలో మనము ఉన్నాము. అయితే దానిలో మనము దేవుని పిల్లలమైతిమి, ఆయన కుటుంబములోకి ఆహ్వానించబడితిమి. మరియు ఇది మనము ఊహించలేనంత గొప్ప ఆశీర్వాదం.
>
> డా. కే. ఎరిక్ థోయెన్స్

మత్తయి 6:25-34లో, దేవుని పిల్లలను విషయమును గూర్చి భరోసా ఇచ్చు రెండు ఉదాహరణలను యేసు ఉపయోగించాడు. ఆయన “ఆకాశపక్షులను” గూర్చి మరియు “అడవి పువ్వులను” గూర్చి మాట్లాడి, ఆయన సృష్టిలో అతి చిన్నవాటి అవసరతలను కూడా దేవుడు ఏ విధముగా తీర్చుతున్నాడో సూచించాడు. దేవుడు ఈ చిన్నవాటి యెడల శ్రద్ధ కలిగియుంటే ఆయన ఖచ్చితంగా ఆయన ప్రజల యెడల మరింత శ్రద్ధ కలిగియుంటాడని ఆయన సూచిస్తున్నాడు. మన పరలోకపు తండ్రి ఉత్తమమైన ఆహారము, వస్త్రములు మరియు రక్షణ మనకు అనుగ్రహిస్తాడు.

పరిచర్యలోని కష్టాలను గూర్చి శిష్యులను హెచ్చరిస్తున్నప్పుడు తండ్రిగా దేవుని శ్రద్ధను గూర్చి యేసు నొక్కి చెప్పాడు. ఉదాహరణకు, 10:19-20లో, వారు పట్టబడతారని యేసు వారికి చెప్పాడు. తండ్రి ఆత్మ వారితో ఉంటుందని కూడా ఆయన వారికి చెప్పాడు. వారి పరిచర్య వలన వారి జీవితాలు ప్రమాదంలో ఉన్నప్పుడు, వారి తండ్రి వారిని రక్షిస్తాడని కూడా ఆయన వారికి జ్ఞాపకం చేశాడు.

మత్తయి 10:29-31లో యేసు యొక్క ప్రోత్సాహకరమైన మాటలు వినండి:

> రెండు పిచ్చుకలు కాసుకు అమ్మబడును గదా? అయినను మీ తండ్రి సెలవులేక వాటిలో ఒకటైనను నేలను పడదు... గనుక మీరు భయపడకుడి; మీరనేకమైన పిచ్చుకలకంటె శ్రేష్ఠులు (మత్తయి 10:29-31).

> అనేక విశ్వాసులకు, క్రైస్తవునిగా జీవించడం చాలా కష్టం. ప్రపంచములో చాలా భాగాలు హింసతో నిండాయి. వారి జీవితాల్లో గొప్ప ఆనందం ఏమిటంటే వారు శరీరంలో భాగంగా ఉన్నారు, మరియు దేవుని ప్రజలుగా వారు గుర్తించబడుతున్నారు. దేవుడు మన తండ్రియని లేఖనము చెప్తుంది. రోమా 8

మనకు చెప్పున్నట్లుగా, దేవునిని తండ్రి అని పిలచే బ్రహ్మాండమైన యోగ్యత మనకు ఉంది. దేవుడు మన పట్ల ఎల్లప్పుడు శ్రద్ధ కలిగియున్నాడను సత్యము కూడా మనకుంది. దేవుడు ఆయన కుటుంబ సభ్యులకు ప్రేమను ఇచ్చుచున్నాడని మనము చూస్తాము. కాబట్టి, విశ్వాసికి, దేవుడు ఇప్పుడు మన తండ్రి గనుక క్రీస్తు ద్వారా వచ్చు ఈ ప్రోత్సాహము ఆయన హృదయానికి కేంద్రముగా ఉంది.

డా. జెఫ్ లోమాన్

దేవుని ప్రజలు సంఘము మరియు దేవుని కుటుంబము అని గమించాము గనుక, దేవుని ప్రజల పిలుపును గమనించడానికి మనము సిద్ధముగా ఉన్నాము.

## పిలుపు

దేవుని ప్రజలు ఆయన యొక్క సంఘముగా మరియు ఆయన కుటుంబముగా ఉండుట వారికి గొప్ప భాగ్యము. ఆయన ప్రజలుగా మన పిలుపు కష్టాలను, ప్రమాదాలను మరియు శ్రమను కలిగియుంది. యేసు తానే మన శ్రమానుభవముగల మెస్సీయ రాజు. మనము ఆయనను అనుసరించుచుండగా, మనము కూడా శ్రమపొందుతాము.

ఉదాహరణకు, మత్తయి 10:34-36లో, మన పిలుపు కలహము ద్వారా వర్ణించబడినదని యేసు చెప్పాడు. అక్కడ ఆయన చెప్పినది వినండి:

నేను భూమిమీదికి సమాధానమును పంపవచ్చితినని తలంచకుడి. ఖడ్గమునే గాని సమాధానమును పంపుటకు నేను రాలేదు. "ఒక మనుష్యునికిని వాని తండ్రికిని, కుమార్తెకును ఆమె తల్లికిని, కోడలికిని ఆమె అత్తకును విరోధము పెట్టవచ్చితిని — ఒక మనుష్యుని యింటివారే అతనికి శత్రువులగుదురు" (మత్తయి 10:34-36).

మరియు మత్తయి 16:24-25లో, ఆయన ఇలా చెప్పాడు:

నన్ను వెంబడింప గోరువాడు తన్ను తాను ఉపేక్షించుకొని తన సిలువయెత్తి కొని నన్ను వెంబడింపవలెను. తన ప్రాణమును రక్షించుకొనగోరువాడు దాని పోగొట్టుకొనును; నా నిమిత్తము తన ప్రాణమును పోగొట్టుకొనువాడు దాని దక్కించుకొనును (మత్తయి 16:24-25) .

ఆయన తిరస్కరించబడిన రీతిగానే ఆయన ప్రజలు తిరస్కరించబడతారని యేసుకు తెలుసు. మన రాజుకు, శ్రమ అనేది మహిమకు మార్గముగా ఉన్నది. మన విషయంలో కూడా అది వాస్తవం.

సిలువలో ఆయన యుద్ధము ఓడిపోతున్నాడని ప్రజలు భావించారు, మరియు సమాధిలో కూడా లెక్కించబడ్డాడని భావించారు, కాని మూడవ దినము తెల్లవారుజామును గూర్చి వారు మరచిపోయారు. "ఈ దేవాలయమును

> పడగొట్టుడి, మూడు దినములలో దాని లేపుదునని" యేసు చెప్పాడు. అందువల్ల, ప్రతి మూలములోను సంఘము బహిష్కరించబడిన, విమర్శించబడిన, దూషించబడిన విధమును గూర్చి మనము ఆలోచన చేసినప్పుడు, యేసు చర్యతీసుకొన్న అదే సంఘము నేడు పనిచేస్తుంది అని మనం అర్థం చేసుకుంటాము. అది ఎంత దృఢముగా ఉందో మరియు ఎంత దాటి పోయిందో చూడండి, అయినను అది ఉనికిలో ఉంది. మరింత ముందుకు వెళ్లనీయండి. యేసుక్రీస్తు సువార్త, శరీరధారిగా వచ్చిన వాక్యము — అప్పుడు వారు ఆయనను చంపవచ్చు, ఇప్పుడు వారు చంపలేరు. కాబట్టి, మనము ఆయన సంఘము... భాగస్తులము, మరియు ఆయన పరిచర్యను ఆపుట ఎవరికి సాధ్యము కాదు, పాతాళలోక ద్వారములకు కూడా సాధ్యం కాదు. ఈ సంఘానికి ఒక పరిచర్య ఉంది, అదేమనగా సర్వలోకముకు వెళ్లి నశించినవారిని వెదకి వారిని శిష్యులనుగా చేయడం. మరియు అదెంత ఆనందమో, సంఘము దృఢముగా ఉంటుందని తెలుసుకొని, ఇప్పుడు కూడా నీవు మరియు నేను గొప్ప భద్రతను మరియు పునరుత్థాన బలమును కలిగియుంటాము.

డా. విల్లి వెల్స్

ప్రజల శ్రమలను అంతము చేయాలని, మన కష్టాల నుండి మనకు విశ్రాంతి కలుగజేయడానికి, మన కొరకు సమాధానము స్థాపించడానికి, మరియు మనల్ని అమితముగా ఆశీర్వదించాలని వాగ్దానం చేశాడు – కాని ఇప్పుడే కాదు. సమస్తమును నూతనముగా చేయుటకు ఆయన తిరిగివచ్చునంతవరకు, మన శ్రమానుభవముగల రాజు అడుగుజాడల్లో నడవడం మన పిలుపైయున్నది.

> మనకు జీవమును మరియు సమృద్ధి జీవమును ఇచ్చుటకు ఆయన వచ్చానని యేసు చెప్పాడు. కాని, ఈ జీవితములో, మనము ప్రభువైన యేసుక్రీస్తును తెలుసుకున్న తరువాత కూడా, మనము బాధలు, నొప్పి, అనారోగ్యం అనుభవిస్తూనే ఉంటాము; మనము చనిపోతాము అని మీకు తెలుసా. మనకు ఓటమి మరియు లక్ష్యాలు ఇంకా ఉంటాయి. మనము ఇంకను ఆగ్రహాలు అనుభవిస్తాము, తద్వారా దుఃఖములు అనుభవిస్తాము. మీకు తెలుసా, ఈ సమృద్ధి జీవము పొందుకొనుటకు అర్థము, ఈ విషయాల మధ్యలో కూడా క్రీస్తును కలిగియుండుటయే అనునది ఇక్కడ మనము గుర్తించవలసిన ఒక విషయం. మనము చిరాకును లేదా నిరాశను ఎన్నడును అనుభవించకపోతేగాని ఎదుర్కొనలేని విషయములను మనము మన క్రైస్తవ జీవితములో ఎదుర్కొంటాము. దుఃఖము, ఆనందము, ఉల్లాసము అనుభవించకుండా అవేమియు మనకు తెలియదు. ఇక్కడ నిజానికి ముఖ్యమైనది ఏదో ఉందని నా ఆలోచన. "జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితినని" యేసు చెప్పాడు. కాని, మీకు తెలుసా, మనము ఏదో



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> కోరుకుంటున్నాము. "క్రీస్తు"లో ఉంటున్నాము అనుటకు అర్థమేమనగా ఆయన తీసుకురానున్న సంపూర్ణత కోరుకొనుటయే. క్రీస్తు ఆయన సంఘము కొరకు వచ్చు ఒకానొక దినము వస్తుంది. క్రీస్తు సమస్తమును పాలించు దినము వస్తుంది అది అందరికీ కనిపిస్తుంది. ప్రతివాని మోకాలును యేసు నామమున వంగు, ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొను దినము రాబోతుంది. ప్రతి నేత్రము ఆరిపోయే మరియు ప్రతి కన్నీటి బొట్టు తుడువబడే దినము రాబోతుంది. మనము ఇప్పుడు క్రీస్తులో సమృద్ధి జీవము కలిగియున్నామనుటకు అర్థమేమిటంటే, రాబోవుతున్నదని మనకు తెలిసిన దానికొరకు వేచిచూస్తూ జీవితములో మరియు పడిపోయిన ఈ ప్రపంచములో ఎదురయ్యే ఆనందము మరియు వేదనను అనుభవిస్తూ క్రీస్తునందు విశ్రమించడం. సమృద్ధి జీవము అనగా క్రీస్తు వచ్చునంతవరకు ఆయనను నమ్మడం.
>
> డా. ఆర్. ఆల్బర్ట్ మొహ్లర్, జూ.

## ముగింపు

మత్తయి సువార్త యొక్క ఈ అధ్యయనములో, దాని యొక్క నేపథ్యమును రచయిత, వాస్తవిక శ్రోతలు మరియు సందర్భము ఆధారముగా పరిశీలన చేశాము; దాని ఆకృతి మరియు విషయసూచికను అవలోకనము చేశాము, మరియు దాని పాత నిబంధన వారసత్వ అధిక అంశాలను మరియు దేవుని ప్రజలపై దాని యొక్క అవధారణమును గమనించాము.

పరలోకరాజ్యమును గూర్చిన పాత నిబంధన వాగ్దానములు మెస్సీయ రాజైన యేసు వ్యక్తిత్వము మరియు కార్యములలో నెరవేరాయనిన సువర్తమానమును మత్తయి సువార్త ప్రకటిస్తుంది. మరియు యేసు మన కొరకు మరియు మన ద్వారా ఆయన రాజ్యమును స్థాపించి దానిని కొనసాగిస్తున్నాడనేదే సువర్తమానము. ఈ సువర్తమానము ఎల్లప్పుడు అంత సులభమైనది కాదు. మనము చూచినట్లుగా, శ్రమానుభవముగల మెస్సీయ రాజును వెంబడించు మన పిలుపును తీవ్రమైన పదాల్లో మత్తయి వివరించాడు. అయితే ఆయన పరలోకపు తండ్రి ఆశీర్వాదములను కూడా తీవ్రమైన పదాల్లో వివరించాడు — పరలోకరాజ్యము దాని సంపూర్ణ మహిమతో వచ్చునంతవరకు రాజును విశ్వాసంతో అనుసరించు సామర్థ్యము కలిగించు, మరియు మన శ్రమలో సహనము కలిగించు ఆశీర్వాదములు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.